తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM కర్నూలు : fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 235 పేజీలు: 10+4 వెల: 8.00





వరద బాధితులకు పరిహారం అందజేతపై శనివారం సిఎం చంద్రాబు సమీక్ష

# వరద బాధితులకు 25న పరిహారం

>>నష్టపరిహారం విషయంలో తమ పేరు నమోదు కాలేదు అనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని సిఎం అధికారులకు సూచించారు. 10 వేల వాహనాలకు గాను ఇప్పటి వరకు 6 వేల వాహనాలకు భీమా సెటిల్మెంట్ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వాహనాలకు కూడ భీమా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# కేసు కొట్టేయండి సార్లూ..

## ఎమ్మెల్యే ఆదిమూలంపై కేసులో హైకోర్టుకు బాధిత మహిళ వెల్లడి

**సత్యవేడు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో శనివారం అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే లైంగికంగా వేధించాడని కేసు పెట్టిన మహిళ స్వయంగా హైకోర్టు ముందు హాజరై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తాను చేసిన ఆరోపణలు, ఎఫ్ఆర్ పేర్కొన్న అంశాలు అన్ని అవాస్తవమేనని న్యాయస్థానానికి నివేదించారు. ఈ మేరకు న్యాయవాదితో నోటరీ చేసిన అఫిడవిట్ దాఖలు చేశామని ఆమె తరపున న్యాయవాది జితేందర్ కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. న్యాయస్థానం సైతం ఫిర్యాదు దారును పిలిచి మాట్లాడగా వాస్తవాలను వివరిస్తూ అఫిడవిట్ వేశానని, ఆదిమూలంపై నమోదు చేసిన తప్పుడు కేసును కొట్టి వేయాలని కోరారు. ఈ వివరాలు పరిగణంలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ వీఆర్కే కృపాసాగర్ ఈ నెల 25న తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. అప్పటి వరకు ఆదిమూలంపై తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తనపై పలు మార్లు లైంగిక దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డారంటూ సత్యవేడు నియోజకవర్గానికి చెందిన ఓ మహిళ ఈ నెల 5న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టి వేయాలని కోరుతూ టిడిపి నుంచి సస్పెండ్ అయిన సత్యవేడు ఎమ్మెల్యే హై కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం శనివారం విచారణకు రాగా ఫిర్యాదు దారు నేరుగా కోర్టుకు హాజరయ్యారు. ఆదిమూలం తరపున సీనియర్ న్యాయవాది సి.రఘు వాదనలు వినిపిస్తూ పిటిషనర్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనపై కేసు నమోదులో పోలీసులు చట్ట నిబంధనలు అనుసరించలేదు. మహిళా పోలీసు అధికారిణి కేసు నమోదు చేయాల్సి ఉండగా పురుష అధికారి కేసు పెట్టారు. ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన సెక్షన్లు పిటిషనర్కు వర్తించవు. జూలై, ఆగస్టు నెలలో ఘటన జరిగితే సెప్టెంబరు 5న ఫిర్యాదు చేశారు. మూడో వ్యక్తి చేసిన ఒత్తిడితోనే మహిళ కేసు పెట్టింది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని కేసును కొట్టి వేయాలని కోరారు. బాధిత మహిళ తరపున న్యాయవాది జితేందర్ వాదనలు వినిపిస్తూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు అన్ని అవాస్తవమేనని బాధితురాలు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. దానిని పరిగణలోకి తీసుకుని కేసు కొట్టి వేయాలని కోరారు.

# తిరుమలలో ఇక ప్రక్షాళన

>> చెప్పారు. అంత మహత్యం ఉన్న ప్రసాదం అది. గతంలో వైఎస్ ఏడు కొండలు కాదు, రెండు కొండలు అన్నాడు. అప్పుడు వ్యతిరేకించాం, పోరాడాం. అమరావతిలో రూ.250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదాం అనుకుంటే దాన్ని కుదించారు. వీళ్లు మళ్లీ ఇప్పుడు పెద్దపెద్ద మాటలు చెపుతున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యతా పరీక్షలు, అవసరమైన సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చేస్తున్నామని మానవీయ కోణంలో సాయం అందిస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏపీలో గత ఐదేళ్లపాటు దుర్మార్గమైన పాలన కొనసాగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు ఆఖరికిక దేవుడి ప్రసాదంలో వాడే నెయ్యిలో కూడా భక్తుల మనోభావాలను దెబ్బతీసేటట్లుగా జంతువుల కొవ్వు కలిపి రాక్షసత్వానికి పాల్పడ్డారన్నారు. మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు. తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు.

నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది, రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసిన ఎవర్నీ వదలను 24 గంటలూ నాకు ప్రజలే గుర్తుంటారు. ఏ2 మాట్లాడుతున్నాడు నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలీదంట, నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్ నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# ఢిల్లీ పీఠంపై అతిశీ

>> బాధ్యతలు స్వీకరించిన 17వ మహిళా ముఖ్యమంత్రిగా కూడా నమోదయ్యారు. అయితే స్వల్పకాలానికి మాత్రమే ఆమె ముఖ్యమంత్రిగా పనిచేస్తారు. వచ్చేఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈమధ్యకాలంలో మాత్రమే ఆమె సిఎంగా కొనసాగుతారు. మొదటి సారి ఎమ్మెల్యే అయిన అతిశీ పార్టీలో కీలకమైన నేతగా ఎదిగారు. రలవింద్ కేజ్రీవాల్ జైలుకువెళ్లిన సమయంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని నడిపించారు. కల్కాజి ఎమ్మెల్యే అయిన అతిశీ పేరును కేజ్రీవాల్ ప్రతిపాదిస్తే ఏకగ్రీవంగా ఆమోదించారు. ఢిల్లీమూడో ముఖ్య మంత్రిగా ఆమె మాజీ సిఎంలు సుష్మస్వరాజ్, కాంగ్రెస్కు చెందిన షీలాదీక్షిత్ అడుగుజాడల్లోనే వెళ్లారు. 43 ఏళ్ల అతిశీ ముగ్గురిలోను పిన్న వయసు వారే. దీక్షిత్కు 60 ఏళ్లు కాగా, సుష్మ స్వరాజ్కూడా 46వ ఏట ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోపాటు దేశంలో రెండోముఖ్య మంత్రిగా ఇపుడు అతిశీ మర్లేనా రికార్డులకెక్కారు. ప్రమాణస్వీకారానికి ముందు ఆప్ నేతలు మంత్రులు కాబోయేవారు మాజీ సిఎం కేజ్రీవాల్ను కలిసారు. సుల్తాన్పూర్ మజ్రానుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా వచ్చిన ముఖేష్ అహ్లావత్ అతిశీ కేబినెట్లోకి కొత్తగా వచ్చారు. ఇక ఇతరత్రా గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాష్ గెహ్లోత్, సౌరభ్ భరద్వాజ్లు మంత్రులుగా ప్రమాణం చేసారు. కాగా ముఖ్యమంత్రి అతిశీ 70 మంది సభ్యులున్న శాసనసభలో ఈనెల 26, 27 తేదీల్లో మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

# మోడీకి ఘనస్వాగతం

>> ప్రముఖులతో ముచ్చటించారు. మ్యూజిక్, డ్యాన్స్, భారతీయుల శుభాకాంక్షలతో మోడీకి ఘనస్వాగతం పలికారు. తదనంతరం ప్రధాని ట్వీట్చేస్తూ తన అమెరికా తొలిరోజు పర్యటనలో భారతీయసంతతి ప్రజానీకంతో మమేకం కావడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆదివారం జరిగే సదస్సుకు విధిగా హాజరవుతానని పోస్టుచేసారు. విభిన్నరంగాల్లో అమెరికాలోని భారతీయ సంతతికి చెందినవారు వెలుగొందుతున్నారన్నారు. అధ్యక్షుడు జోబైడెన్తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి సుస్థిరత స్థాపనకోసం నాలుగుదేశాలు నిర్వహించే క్వాడ్ సమా వేశంలో కూడా పాల్గొంటారు. డెలావేర్లోని విల్మింగ్టన్లో జరిగే క్వాడ్ సదస్సులో పాల్గొని ఆసియాపసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సవాళ్లపై చర్చిస్తారు.

అమెరికా టెక్ కంపెనీలకు సంబంధించిన సిఇఒలతోకూడా రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రత్యేకించికృత్రిమ మేథ అమలవుతున్న కంపెనీలసిఇఒలను కలుస్తారు. క్వాంటమ్ కంప్యూటర్స్, సెమికండక్టర్స్ కంపెనీల సిఇఒలను కలుసుకుంటారు. తదనంతరం న్యూ యార్క్లోని లాంగ్ ఐలాండ్లో భారత సంతతి కుటుంబాలను కలుస్తారు.



ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్లు

# ప్రకాశం బ్యారేజి 69వ గేటువద్ద మూడవబోటు తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్లు దగ్గర అడ్డుపడి మునిగిన మూడో పడవను అధికారులు ఎట్టకేలకు తొలిగించారు. ఇనుపగడ్డర్లతో రెండుపడవలను అనుసంధానించి, అడ్డుపడిన బోటును వెలికి తీసారు. చైన్ పుల్లర్లతోఎత్తి బ్యారేజీ ఎగువకు తరలించారు. 40 టన్నులబరువున్న ఈ పడవ బ్యారేజీ 69వ గేటు వద్ద ఢీకొని అడ్డుగా మారింది.దీన్ని ప్రస్తుతం ఇంజనీర్లు,అధికారులు ఇప్పటి వరకు ప్రకాశం బ్యారేజీవద్ద అడ్డుపడిన మూడుబోట్లును తొలిగించారు.దీంతో ఇక్కడ నీటి ప్రవహానికి అడ్డుగా ఉన్న మూడు బోట్లును తొలిగించారు

# నేటి నుంచి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యం ఇందుకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందేన్నారు.అందులో భాగంగా ఈ నెల 22న గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీదశావతార వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్షచేపడతానని ప్రకటించారు.11 రోజుల పాటు ఈ దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటే దేవా,దేవా నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటామన్నారు.

# అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించిన సిఎం

## టైఫాయిడ్ బాధిత బాలుడికోసం వైద్య బృందాన్ని ఇంటికే పంపిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు21.ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు.టైఫాయిడ్ బాధిత బాలుడి కోసం వైద్య బృందాన్ని ఇంటికే పంపారు.అనంతరం కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్సకు వెంటనే ఎల్ఒసి ఇప్పించారు. మూడేళ్ల బాలుడి ప్రాణాలు కాపాడేందుకు తన పేషీ అధికారుల్ని క్షేత్రస్థాయిలోనే నిమగ్నమయ్యేలా సిఎం చంద్రబాబునాయుడు చేసారు.పరిస్థితిని ఎప్పటికప్పుటికప్పుడు ఆసుపత్రి యాజమాన్యంతో వాకబు చేసిన సిఎంఆర్ఎఫ్ బృందం ముఖ్యమంత్రికి నివేదిస్తూ వచ్చింది. విజయవాడలోని పాత రాజేశ్వరిపేటలో మూడేళ్ల బాలుడు దేవాన్ష్ అనారోగ్యానికి గురయ్యాడు. టైఫాయిడ్కు పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా నయం కాలేదు. జ్వరం తీవ్రతతో 14శాతం ఉండాల్సిన హిమోగ్లోబిన్ 4 శాతానికి పడిపోవడంతో బాబుకి ఆరోగ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది.ఈ విషయం సిఎం చంద్రబాబు దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు.వైద్య బృందాన్ని నేరుగా బాధితుడి ఇంటికి పంపి పరీక్షలు చేయించిన ముఖ్యమంత్రి కార్యాలయం,మెరుగైన చికిత్సకు అనంతరం బాలుడు కోలుకున్నాడు.చికిత్స అందుతున్న 11 రోజులు సిఎంకు బాలుడి ఆరోగ్య పరిస్థితిని సీఎంవో నివేదించింది. పూర్తి ఆరోగ్యవంతుడైన దేవాన్ష్ తల్లిదండ్రులతో కలసి ఇంటికి చేరుకున్నారు.తమ బిడ్డకు పున్నర్జన్మ నిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చొరవ తీసుకుని ఫాలో అప్ చేసిన సిఎం పేషీ అధికారులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# డైరీ యాజమాన్యం

>> ఇచ్చింది. జూన్.జులై నెలల్లోనే టిటిడికి నెయ్యి సరఫరాచేశామన్న ఆ డైరీ, ఇప్పుడు టిటిడికి సరఫరా చేయడంలేదని తెలిపింది. ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదని స్పష్టం చేసింది. అయితే టిటిడికి ఆ డైరీ నుండి రెండు నెలలు మాత్రం నెయ్యిసరఫరా చేయాలని సిఫార్సు చేసింది ఎవరు, దీనివెనుక పెద్దమొత్తంలో ముడుపులు ఏమైనా చేతులు మారాయా? సహకరించిన పెద్దలు ఎవరనేది కూడా తేలాల్సి ఉంది. ఆ దిశగా దర్యాప్తు చేపట్టేందుకు కదులుతున్నారు. అయితే టిటిడి అధికారులు మాత్రం ఇప్పటికే ఆ డైరీ నెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వు, చేపనూనె, ఇతరత్రా శాఖాహార పదార్థాల నూనెను వాడారనేది ల్యాబ్ తనిఖీల్లో రిపోర్టులతో స్పష్టంచేసింది. మరీ కల్తీ వివాదంపై ఇప్పటికే ఇద్దరు కాంట్రాక్టర్లను బ్లాక్లిస్ట్లో పెట్టామని, వారిపై చర్యలు తీసుకుంటామని టిటిడి వాదన. మరోవైపు ఇంత భారీమొత్తంలో నెయ్యి కల్తీచేసి పంపినా కనీసం పట్టించుకోకపోవడం, దేవునిపవిత్రతను, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిన వారిపై చర్యలకు టిటిడి ఇఒ శ్యామలరావు శనివారం రిపోర్టును సిఎం చంద్రబాబునాయుడుకు అందజేశారు. ఆ రిపోర్టులో కల్తీ నెయ్యిసరఫరాలో ఎవరి ప్రమేయం ఉంది, ఎవరెవరు దీనికి సహకరించారు, వారిపై చర్యలు తీసుకునేందుకు సిఎం చేతిలో ఉంది. ఇదిలా ఉండగా తిరుమల శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి బాగోతంపై గత టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలపై, టిటిడి అధికారులపై సిబిఐతో విచారణ చేయాలని, ఇందుకు కారణమైన వారిని అరెస్టుచేయాలనే వాదనలు బలంగా దేశవ్యాప్తంగా స్వామీజీలు, రాజకీయనేతలు, ప్రజాసంఘాలు పట్టుబడుతున్నాయి. మరీ ఈఘటనకు బాధ్యులపై ఎంత వరకు చర్యలు తీసుకుంటారనేది ముందుముందు తేలిపోనుంది

# కదులుతున్న డొంక

>> మొత్తంలో దేవుని పవిత్రతను మంటగలిపేలా, అపవిత్రంగా జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి సరఫరాచేసిన కాంట్రాక్టర్లపై ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం ఎంతవరకు సమంజసమనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు. టిటిడిలో కొనుగోళ్ళ కమిటీలో కీలకంగా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఎఫ్ఎసిఎఒ, జిఎం ప్రోక్యూర్మెంట్ అధికారులును విచారణ చేస్తారా?అనేది ఇప్పుడు హాట్టాపిక్.

**క్షమించరాని పాపం!:**

జంతువుల కొవ్వు పందికొవ్వు, గొడ్డుకొవ్వు, చేప నూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తీసిన నూనె కలిపిన నెయ్యితో తిరుమల లడ్డూలు తయారుచేశారని గుజరాత్ ల్యాబ్ నివేదికలలో వెలుగుచూడటం వరకు ల్యాబ్లోని అధికారులు గానీ, పోటు కార్మికులు, మార్కెటింగ్ విభాగం ఎందుకు గుర్తించలేదనేది ఇప్పుడు అనుమానాలకు తావిస్తోంది. మరీ గత ఐదేళ్లలో కొంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినా తిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు, తిరుమల తిరుపతి దేవస్థానంలో తప్పిదాలు, పొరబాట్లు అక్రమాలు,అవినీతి గుర్తించి నివేదికలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగం ఉంది. ఈ విభాగంలో ఐపిఎస్ స్థాయిఅధికారి సివిఎస్ఒగా ఆయన ఆధ్వర్యంలో ముగ్గురు డిఎస్పీ హోదా అధికారులు విఎస్ఒలుగా, సిఐ హోదా అధికారులు ఏవిఎస్ఒలుగా, ఎస్ఐ స్థాయి అధికారులు విఐలుగా, సెక్యూరిటీ సిబ్బంది ఉంది. ఇంత పెద్ద విభాగంలో దేవుని నైవేద్యం లడ్డూల తయారీలో భారీగా కల్తీనెయ్యి వాడారంటే విజిలెన్స్ విభాగం నామమాత్రంగా మారిందనే విమర్శలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ఈ విభాగం పూర్తిగా ధర్మకర్తలమండలి ఛైర్మన్, సభ్యులు, చివరకు టిటిడి అధికారుల చేతుల్లో కీలు బొమ్మలుగా తయారయ్యారనేది ఇప్పుడు భక్తుల్లో వినిపిస్తున్న వ్యాఖ్యలు. అంతేగాక సామంతరాజుల్లా విజిలెన్స్ విభాగం పనితీరు ఉందనేది ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు కూడా అందిన సమాచారం. పైగా టిటిడి విజిలెన్స్లో పలువురు కీలక స్థాయి అధికారులు ఇక్కడే ప్రదక్షిణలు చేస్తూ ఇక్కడే వింగ్లు,సెక్టార్లు మారుతూ, తమ ఇష్టానుసారంగా తమ పనులు చక్కబెట్టుకుని వెళుతుండటం మరీ విశేషం. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు విజయవాడకు చేరుకుని కల్తీ నెయ్యి వివాదంపై నివేదికలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సమర్పించడం, తదుపరి ఎలాంటి చర్యలు,ఎవరిపై ఉంటాయనేది ఉత్కంఠ రేపుతోంది.

లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి దుమారంపై ఇప్పటికే అటు వైఎస్సార్సీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్, పూర్వ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్రెడ్డి ప్రతిస్పందించారు. రాజకీయకోణంలో హిందూ పుణ్యక్షేత్రం, కోట్లాదిమంది భక్తుల విశ్వాసాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, టిటిడి అధికారులు దెబ్బకొట్టారని బలంగానే తమ వాదన వినిపించారు. మరీ ఇంతకీ కల్తీనెయ్యి దుమారంపై టిటిడి వద్ద ఉన్న ఆధారాల నివేదికతో ఎవరిపై చర్యలు తీసుకుంటారనేది దేవదేవుడు వెంకన్నకే ఎరుక. పోటులో బూందీ, లడ్డూ తయారీలో ప్రస్తుతం కీలకంగా ఉన్న ఉద్యోగులపై వేటు వేస్తారా?లేక డిప్యూటీ ఇఒ, ఎఇఒ స్థాయి అధికారులపై చర్యలు ఉంటాయా అనేది కాలం నిర్ణయించనుంది.

# ఉపాధి

>> పేరు వచ్చిందన్నారు. త్వరలోనే ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు ద్వారా పరిశ్రమలను ఆహ్వానిస్తామన్నారు.తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీలో గత ప్రభుత్వం పాత్ర కీలకంగా ఉందన్నారు.ఈ విషయంలో తాము చేసిన సవాల్కు వైకాంగ్రెస్ పార్టీ స్పందించలేదన్నారు. 24గంటల పాటు తిరుపతిలో ఉన్నా,ఎవ్వరు ఎందుకు చర్చకు రాలేకపోయారో చెప్పాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పంచమి మ.3.44
కృత్తిక రా.11.02
వర్జ్యం : ఉ11.49-1.19
దు.సా.4.32-5.21
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. పనులు అనుకున్న రీతిలో పూర్తిచేస్తారు.

**వృషభం :** రాజకీయ, కళారంగాల లోని వారు సన్మాన, సత్కారాలు పొందుతారు. వాహన సౌఖ్యం.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం :** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలు ముందుకు సాగవు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**తుల :** పనులు నత్తనడకన సాగుతాయి. మిత్రుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** ప్రతి విషయంలోనూ ఆలోచించి ముందుకు సాగడం శ్రేయస్కరం. ధనలాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఊహించని బాధ్యతలు పెరుగుతాయి, వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మకరం:** ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా వుంటాయి. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు.

**మీనం :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 162996
2nd Prize Rs.7000/- 77004
3rd Prize Rs.3500/-
00596 04666 09779 42929 43944
56377 66715 75983 88479 89447
4th Prize Rs.200/-
1844 3621 3701 5015 5070
5603 6338 7764 7806 9782
5th Prize Rs.100/-
0517 0971 1287 2585 4560
4610 5437 7421 9685 9973
6th Prize Rs.50/-
0118 1166 2981 5080 7167 8379
0170 1184 3166 5178 7284 8569
0172 1215 3233 5242 7393 8813
0240 1462 3807 5367 7467 8839
0329 1605 3918 5427 7539 8893
0370 1633 3970 5443 7563 8994
0443 1656 4109 5629 7584 9081
0458 1716 4179 5977 7619 9103
0469 1792 4264 6064 7684 9359
0668 1860 4411 6075 7771 9416
0695 2132 4743 6186 7820 9426
0709 2141 4768 6301 7921 9538
0720 2146 4770 6330 8046 9539
0834 2711 4860 6504 8134 9612
0994 2732 4926 6574 8175 9845
1097 2776 4958 6670 8214
1138 2812 4972 6904 8286

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 059082
2nd Prize Rs.7000/- 35531
3rd Prize Rs.3500/-
26602 48018 49732 57651 60344
66850 67099 77982 96286 99673
4th Prize Rs.200/-
0409 1724 5099 5260 5938
5942 6529 7619 7685 9736
5th Prize Rs.100/-
2789 3219 4364 4398 5986
6568 7306 7482 8199 9918
6th Prize Rs.50/-
0052 1402 3599 5070 6892 8285
0067 1503 3906 5218 6905 8288
0068 1533 3948 5256 6977 8302
0223 1692 3954 5449 7088 8304
0232 1729 4230 5542 7090 8538
0351 1942 4265 5572 7133 8710
0467 2063 4277 5696 7174 8778
0734 2149 4524 5820 7267 8836
0797 2329 4543 6431 7309 8885
0826 2471 4598 6542 7460 9024
0917 2513 4621 6697 7472 9178
1062 2659 4690 6714 7560 9185
1128 2695 4795 6719 7673 9241
1141 2894 4966 6763 7860 9504
1272 2958 4977 6798 7886 9880
1319 3042 5037 6844 8067
1382 3268 5038 6876 8154

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 277199
2nd Prize Rs.7000/- 65484
3rd Prize Rs.3500/-
00242 10675 23540 25479 37698
45581 54902 63697 77253 98097
4th Prize Rs.200/-
1434 1453 2149 4173 5094
5870 6067 6636 7105 9128
5th Prize Rs.100/-
0562 1679 2068 3211 3423
6135 7911 8400 8724 9495
6th Prize Rs.50/-
0086 1200 3152 4754 6551 8686
0147 1260 3169 4887 6593 8923
0244 1273 3387 5052 6599 8969
0252 1315 3523 5257 6841 9098
0281 1365 3529 5361 6848 9219
0406 1388 3560 5564 7069 9319
0412 1532 3737 5567 7081 9366
0484 1613 3876 5568 7264 9385
0582 1735 3877 5579 7287 9480
0620 1785 3905 5723 7342 9483
0636 2139 4071 5734 7606 9541
0651 2395 4313 5849 7758 9600
0658 2587 4386 6011 7987 9624
0725 2835 4538 6141 8064 9625
0827 2916 4564 6290 8098 9722
0881 2956 4654 6420 8480
0999 2968 4687 6447 8556

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 198783
2nd Prize Rs.7000/- 55771
3rd Prize Rs.3500/-
09585 11414 21880 24078 32451
46313 78093 86680 94860 98741
4th Prize Rs.200/-
0164 0811 1719 2400 3295
5585 5615 6123 7135 7501
5th Prize Rs.100/-
0085 2159 3951 4433 4979
5650 6583 7831 7963 8384
6th Prize Rs.50/-
0070 1718 4257 5618 7332 8259
0187 2120 4428 5672 7362 8267
0318 2240 4436 5767 7642 8761
0379 2597 4463 5902 7660 8871
0443 2761 4571 6104 7689 8909
0451 2886 4686 6127 7690 8980
0461 3073 4728 6248 7711 8985
0469 3107 4853 6320 7845 9029
0480 3203 4879 6322 7864 9280
0690 3351 5024 6347 7961 9431
0740 3379 5110 6545 7966 9458
1010 3514 5145 6736 8022 9617
1147 3607 5158 6739 8046 9696
1175 3689 5205 6773 8058 9750
1294 3734 5227 6858 8065 9804
1473 3775 5319 7035 8096
1714 4035 5561 7195 8233

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 232140
2nd Prize Rs.7000/- 85800
3rd Prize Rs.3500/-
18978 22555 28772 29488 39517
47296 47682 74159 81429 90718
4th Prize Rs.200/-
0708 1995 2878 4409 5121
5184 5476 8731 9034 9856
5th Prize Rs.100/-
1223 2150 2197 2596 2846
3510 7228 8458 8484 9126
6th Prize Rs.50/-
0090 2676 3990 5260 6710 8522
0379 2723 3993 5281 6899 8531
0576 2756 4005 5320 7113 8539
0703 2757 4039 5330 7208 8543
0712 2880 4063 5334 7249 8590
0775 3150 4087 5380 7446 9004
0902 3155 4118 5516 7472 9102
1006 3228 4140 5518 7526 9122
1315 3392 4196 5901 8118 9240
1518 3433 4224 6098 8166 9407
1551 3467 4584 6235 8258 9457
1690 3495 4674 6241 8267 9486
2348 3565 4818 6493 8288 9921
2349 3648 4826 6564 8406 9982
2431 3846 4899 6566 8408 9983
2535 3955 5039 6591 8466
2639 3979 5207 6620 8501

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 232107
2nd Prize Rs.7000/- 13689
3rd Prize Rs.3500/-
01470 03247 11017 35829 54618
55262 75565 78142 91777 98578
4th Prize Rs.200/-
2053 2696 3431 4332 7563
7739 8012 8837 9721 9816
5th Prize Rs.100/-
2108 3161 3732 5292 5564
5760 5867 6580 8982 9782
6th Prize Rs.50/-
0059 1826 3402 4658 6448 8170
0060 1923 3515 4834 6521 8306
0087 2238 3598 4971 6736 8319
0244 2263 3678 5021 6985 8378
0541 2292 3716 5192 7089 8410
0671 2533 3787 5216 7091 8572
0735 2559 3802 5219 7101 8880
0753 2575 3941 5288 7169 8936
0941 2586 3991 5342 7275 8977
0966 2640 4058 5620 7379 9265
1126 2692 4070 6076 7440 9590
1310 3028 4089 6129 7467 9650
1367 3038 4199 6168 7493 9747
1383 3072 4210 6196 7506 9884
1509 3230 4452 6380 7581 9963
1633 3235 4645 6389 7923
1750 3339 4653 6410 8154

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 117838
2nd Prize Rs.7000/- 84227
3rd Prize Rs.3500/-
00279 02911 04588 16786 25596
51650 58424 59884 66101 66700
4th Prize Rs.200/-
0598 1603 1851 3002 3278
4181 4235 4321 6086 7985
5th Prize Rs.100/-
1189 1515 1674 1736 3157
4319 6306 6461 7887 8317
6th Prize Rs.50/-
0083 1369 2412 3825 5734 7695
0132 1394 2454 3952 5745 7726
0141 1395 2469 3992 5829 8082
0214 1510 2518 4026 5857 8146
0220 1574 2527 4204 5968 8280
0278 1743 2669 4335 6141 8290
0407 1749 2841 4458 6209 8308
0432 1806 2860 4831 6312 8644
0461 1869 2881 4858 6342 8801
0571 1899 3062 4874 6423 8969
0574 1928 3085 4897 6458 9289
0627 2045 3233 5304 6790 9632
0643 2096 3289 5326 6816 9652
0791 2280 3466 5468 6888 9703
0801 2323 3469 5531 7156 9824
0802 2344 3552 5563 7432
0839 2363 3673 5629 7457

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 793894
2nd Prize Rs.7000/- 38210
3rd Prize Rs.3500/-
20729 31171 39683 65047 69046
69566 77724 82282 83655 88528
4th Prize Rs.200/-
0725 1291 1831 2043 3567
3718 7232 7367 8926 8982
5th Prize Rs.100/-
0344 0877 1263 1314 2223
3563 5098 6975 7926 9958
6th Prize Rs.50/-
0077 1179 2873 4793 6490 7995
0084 1377 3030 4839 6663 8214
0090 1427 3074 4840 6788 8549
0111 1518 3119 4910 6794 8563
0121 1544 3170 4966 6973 8631
0254 1637 3422 5000 6982 8675
0347 1688 3433 5346 7186 8756
0525 1753 3786 5427 7243 9349
0527 2032 3791 5460 7250 9387
0643 2056 3797 5636 7251 9567
0712 2202 4042 5691 7260 9672
0741 2269 4117 5696 7450 9745
0744 2315 4184 5863 7566 9873
0777 2455 4288 6100 7675 9909
0815 2609 4402 6156 7680 9987
0920 2621 4490 6295 7723
1023 2670 4784 6460 7835

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 313225
2nd Prize Rs.7000/- 06235
3rd Prize Rs.3500/-
00514 09568 10655 16255 27745
41143 69011 87299 87981 97656
4th Prize Rs.200/-
0362 1419 1600 7073 7141
7458 7493 7971 8988 9421
5th Prize Rs.100/-
0423 1679 1735 2481 2622
4032 5950 6685 9221 9621
6th Prize Rs.50/-
0188 1569 3387 5379 6765 8189
0256 1651 3578 5412 6831 8227
0457 1755 3739 5573 6912 8272
0515 1835 3895 5862 6992 8472
0595 1873 4066 5980 7053 8673
0626 1928 4292 5989 7089 8716
0700 2073 4337 6039 7170 9135
0837 2105 4360 6055 7492 9183
0866 2164 4425 6065 7504 9253
0983 2316 4508 6072 7573 9332
1108 2320 4751 6175 7683 9537
1131 2386 4819 6419 7772 9590
1144 2951 4874 6422 7932 9594
1205 3029 4958 6466 7935 9664
1283 3033 5044 6506 7974 9996
1558 3052 5058 6570 8128
1559 3146 5369 6751 8139

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 774442
2nd Prize Rs.7000/- 21403
3rd Prize Rs.3500/-
04040 04654 05528 13766 30720
57954 70778 76611 96726 99229
4th Prize Rs.200/-
0869 1116 3029 4104 4594
4841 5543 5970 5985 9520
5th Prize Rs.100/-
0402 3685 3880 4277 4674
4772 4843 6743 6909 9814
6th Prize Rs.50/-
0079 2601 3902 5125 6689 8558
0190 2640 3955 5267 6690 8855
0250 2691 3975 5276 6729 9040
0262 2799 4103 5790 6773 9043
0393 2884 4121 5799 6801 9066
0819 3046 4345 5896 6875 9248
0908 3086 4404 5922 7007 9338
0958 3164 4413 5938 7076 9402
1007 3206 4503 5945 7198 9431
1246 3257 4544 6267 7238 9571
1984 3410 4575 6271 7329 9642
2125 3572 4611 6313 7520 9729
2158 3576 4655 6336 7584 9908
2430 3735 4670 6504 7818 9947
2488 3856 4749 6565 8104 9977
2510 3866 4865 6586 8321
2525 3893 5056 6606 8556

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 863729
2nd Prize Rs.7000/- 39978
3rd Prize Rs.3500/-
17724 28302 39241 39869 41665
52283 52901 74270 85458 96505
4th Prize Rs.200/-
0137 1306 1815 3338 3402
5461 6431 7243 7957 8021
5th Prize Rs.100/-
0236 0650 1259 2264 3318
4322 6372 6862 8740 9605
6th Prize Rs.50/-
0606 1613 3195 5182 6569 8337
0699 1723 3395 5263 6766 8550
0753 1821 3400 5465 6957 8569
0768 1891 3483 5545 7096 8655
0783 2153 3857 5599 7145 8722
0856 2340 4113 5760 7181 8794
0883 2408 4131 5766 7229 8882
0892 2506 4155 5782 7251 8996
1054 2554 4443 5830 7302 9042
1110 2631 4459 5899 7457 9064
1232 2683 4464 5983 7758 9282
1252 2694 4480 6150 7845 9473
1325 2835 4521 6220 7953 9580
1372 2951 4743 6223 8148 9726
1375 3003 5010 6297 8298 9877
1567 3168 5020 6385 8306
1578 3178 5151 6429 8318

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 527285
2nd Prize Rs.7000/- 49966
3rd Prize Rs.3500/-
16188 27766 38254 49305 51238
51987 73109 84140 84797 95859
4th Prize Rs.200/-
0751 1786 2062 2084 2591
3396 3557 5581 5979 7653
5th Prize Rs.100/-
0934 0942 2555 3579 4749
5004 5293 5638 9031 9232
6th Prize Rs.50/-
0042 1757 3736 5898 7244 8719
0102 2030 3746 5910 7366 8782
0192 2506 3758 5976 7390 9082
0204 2660 3801 6394 7399 9107
0367 2707 4045 6482 7400 9150
0413 2923 4344 6488 7417 9173
0434 3026 4384 6574 7593 9297
0552 3059 4388 6575 7602 9350
0585 3111 4679 6595 7700 9457
0593 3135 4706 6616 7750 9666
0994 3203 4916 6655 7892 9673
1025 3247 4924 6726 7983 9708
1255 3302 5005 6805 8329 9927
1356 3363 5144 6918 8350 9951
1657 3483 5166 7029 8511 9974
1698 3603 5696 7208 8567
1733 3731 5806 7234 8696

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 235 పేజీలు: 10+4 వెల: 8.00


తిరుమల లడ్డూలకు 'నందిని' నెయ్యి! 5లో

గ్రీన్ కార్డుల రెన్యువల్ గడువు మూడేళ్లు పెంపు 7లో



# శ్రీలంక పగ్గాలు మళ్లీ రణిల్ విక్రమ్ సింఘేకే?

**కొలంబో,సెప్టెంబరు 21:** పొరుగుదేశం శ్రీలంక కొత్త అధ్యక్షుడు ఎవరనేది మరికొన్ని గంటల్లో తేలిపోతున్నది. తదుపరి అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు శనివారం నిర్వహించిన పోలింగ్‌ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్‌ముగిసిన వెంటనే పోస్టల్‌ఓట్లలెక్కింపు తర్వాంతసాధారణ ఓట్లలెక్కింపు చేపట్టారు. ఆదివారానికి ఫలితం వెల్లడవుతుందని అంచనా. మొత్తం 22 ఎలక్టోరల్ జిల్లాల్లో ఉదయం ఏడు నుంచి నాలుగు గంటలవరకూ పోలింగ్ జరిగింది. అత్యంత ప్రశాంతవాతావరణంలో ఈ ఎన్నికలు జరిగాయని ఎన్నికల కమిషన్ ఛైర్మన్ ప్రకటించారు. పోలింగ్ వివరాలు అధికారికంగా వెల్లడి

## సాగుతున్న అధ్యక్ష ఎన్నికల ఓట్ల లెక్కింపు

అవుతాయి. రెండేళ్లక్రితం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎ దుర్కొన్న శ్రీలంకలో అధనయక్ష ఎన్నికల్లో ఈసారి త్రిముఖపోరు తప్పడంలేదు. ప్రస్తుత అధ్యక్షుడు విక్రమసింఘేతోపాటునేషనల్‌పీపుల్స్ పవర్ ఎన్‌పిపికి చెందిన అనురకుమార దిస్సనాయకే, సమగి జన బలవేగయ ఎస్జేబీ పార్టీనుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సజిత్‌ప్రేమదాసలు పోటీలో ఉన్నారు. వీరందరిలో దిస్సనాయకే పిన్నవయసువారని తేలింది. భారత్‌లోజరిగే ఎమ్మెల్సీ ఎన్నికలతరహాలోనే శ్రీలంక అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. ప్రాధాన్యతా ఓట్లలెక్కింపు ఆధారంగా అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. పోటీలో ఉన్నవారిలో ఎవరికైతే 50శాతంకంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే తదుపరి అధ్యక్షుడుగా ఎన్నికవుతారు. మొదటిప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే రెండోప్రాధాన్యతా ఓట్లు లెక్కింపుచేపడతారు. ఇప్పటివరకూ శ్రీలంకలోజరిగిన ఏ ఎన్నికల్లోనూ రెండో రౌండ్ వరకూ వెళ్లి దాఖలాలులేవు. మొదటి ప్రాధాన్య ఓట్లలెక్కింపుతోనే ఫలితం తేలిపోయింది.



శనివారం అమెరికా చేరుకున్న ప్రధాని మోడీకి ఫిలడెల్ఫియా అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

# అమెరికాలో మోడీకి ఘనస్వాగతం


నేడు క్వాడ్ సదస్సు

వివిధ కంపెనీల సిఇఒలతో భేటీ

**ఫిలడెల్ఫియా, సెప్టెంబరు 21:** క్వాడ్‌సమావేశం, ఐక్యరాజ్యసమితి సదస్సులో కీలకప్రసంగం చేసేందుకు గాను మూడురోజుల పర్యటనకోసం అమెరికా చేరుకున్న ప్రధాని మోడీకి డెలావేర్‌లోని ఫిలడెల్ఫియా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. భారత సంతతికి చెందిన వేలాదిమంది మోడీకి స్వాగతం పలికేందుకు అక్కడకు వచ్చారు. డెలావేర్‌లోని హోటల్ డూపాంట్‌లో భారతసంతతికి చెందిన ప్రజానీకం >>2

# తిరుమలలో ఇక ప్రక్షాళన

- సంప్రోక్షణపై జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతనధర్మ పండితులతో చర్చిస్తున్నా..
- లడ్డూ నెయ్యికి రివర్స్ టెండర్లేమిటి?
- ఆలయ పవిత్రతకు విఘాతం కలిగిస్తే ఎలా?
- తప్పులు, పాపాలు చేసి బుకాయిస్తున్నారు: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాల పవిత్రత సెంటిమెంట్‌ను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి మతానికి కొన్ని సంప్రదాయాలు కట్టుబాట్లు ఉంటాయని ప్రభుత్వం వాటి కాపాడాల్సిన అవసరం ఉంటుందని సిఎం అన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సందర్శకుల నుంచి వినతులు తీసుకునేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి అనంతరం అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిలో మాట్లాడారు తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై తీసుకునే చర్యలు వివరించారు. సిఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేదు. కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు, నాటి ప్రభుత్వం చెయ్యని తప్పు లేదు. నాడు ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకున్నారు. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదు. పోల వరం, అమరావతి నాశనం చేసి ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారు.

బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో నేడు ప్రకాశం బ్యారేజ్‌కు బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారు. వైఎస్సార్సీ నాయకులు నేరాలు చేసి ఎదురుదాడి, బుకాయింపు ఫేక్ ప్రచారం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నారు. తప్ప బాధ్యత అనేది లేదు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్‌తో పోల్చాను? అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్‌డిడిబి రిపోర్ట్ ఇస్తేదానిపై సమాధానం చెప్పకుండా బుకాయించేవాళ్లను ఏమనాలి? రూ.320కి కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుంది? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా? తప్పు చేసింది కాక ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా ఎలా చెపుతారు? ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలు బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి మళ్లీ నెయిన్య కొనుగోలు చేశారు. ఆయన ప్రక్షాళన చేశారు. కానీ ఇవన్నీ రోజు బయటకు వచ్చి చెప్పలేదు. పని చేసుకుంటూ పోయాడు. ఇప్పుడు ఆ ఏడుకొండలు వాడే నాతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించాడేమో! ఆ దేవుడు నా నోటినుంచి నిజాలు చెప్పించాడేమో మనం నిమిత్రమాత్రులం, దేవుడే అన్నీ చేయిస్తాడు. ఇదీ అంతే అనుకుంటున్నా అని ముఖ్యమంత్రి వివరించారు. టిటిడి విషయంలో తదుపరి ఏం చెయ్యాలి...ఎలా చెయ్యాలి అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం.

సుబ్బారెడ్డికివాళ్లు ఎలాసర్టిఫికేట్ ఇస్తారు. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారు? తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి. కేరళ గురువాయూర్ టెంపుల్‌లో దర్శనానికి చొక్కా విప్పి వెళ్లాలి అది సాంప్రదాయం అందరూ పాటించాలి. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి. వాటిని ప్రతి ఒక్కరు గౌరవించాలి. శ్రీవారి లడ్డు కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు. కానీ సాధ్యం కాలేదు. వందల ఏళ్లగా శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోంది. ఆయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారు. ఇక్కడ నుంచి కార్మికులను తీసుకువెళ్లారు. కానీ సాధ్యం కాలేదు. ఈ విషయం నాకు అక్కడి వారే >>2

# ఢిల్లీ పీఠంపై అతిశీ

కొత్త సిఎంగా ప్రమాణం

రాష్ట్రానికి ఆమె మూడో మహిళా సిఎం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఆప్ మహిళా మంత్రి అతిశి మర్లేనా ఢిల్లీ కేంద్రపాలిత రాష్ట్రానికి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. శనివారం ఆమెచేత రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ముఖ్యమంత్రిగా ప్రమాణంచేయించారు. అనంతరం మంత్రివర్గ సభ్యులుసైతం ప్రమాణాలుచేసారు. ఇప్పటివరకూ ఢిల్లీకి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అందరికంటే పిన్నవయస్కురాలు అతిశీ. స్వతంత్రభారతా వనిలో >>2



# 'కల్తీ' పాపంలో కదులుతున్న డొంక



నెయ్యి టాంకర్లను అనుమతించిందెవరు?

పోటులో కార్మికులు మౌనమెందుకో!

భజనపరులుగా మారిన 'విజిలెన్స్'!

ల్యాబ్ సిబ్బంది ఏంచేస్తున్నారు?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రంగా, భక్తితో స్వీకరించే లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన నెయ్యిలో జంతువుల కొవ్వు నూనెలతోబాటు ఇతరత్రా నూనెలు కలిపారనే వివాదం దేశవ్యాప్తంగా దుమారం కొనసాగుతోంది. గత మూడురోజులుగా కల్తీ నెయ్యి రగడ సామాన్య భక్తుల నుండి ముఖ్యమంత్రులు, రాష్ట్రమంత్రులు, కేంద్రమంత్రులు,సినీప్రముఖులు,ప్రజాసంఘాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. పలు రకాలు నూనెలు కలిసిన కల్తీనెయ్యి తిరుమలకు సరఫరా చేశారని ఇప్పుడు సంచలన వ్యాఖ్యలు చేసిన టిటిడి అధికారులు, స్పందించిన ప్రభుత్వం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంపై రాజకీయంగాగాక దేవునికి అపచారం చేశారనే కోణంలో డొంక కదిలిస్తున్నారు. ఈ ఘటనలో ఎవరిపై వేటు పడనుందనేది సర్వత్రా ఆసక్తికర పరిణామంగా మారింది.

కల్తీనెయ్యి వస్తున్నా మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, తిరుమలలో పోటు అధికారులు, సుమారు 70 మంది వరకు శాశ్వత, 400 మంది వరకు కాంట్రాక్టు కార్మికులుగానీ చివరకు తిరుమలేశుని నైవేద్యప్రసాదాల తయారీని ముందుగానే పరీక్షించే ల్యాబ్ అధికారులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు సందేహాలకు తావిస్తోంది. ల్యాబ్‌కు ఇన్‌ఛార్జిగా ఆరోగ్య అధికారి హోదాలో ఉన్న అధికారితోబాటు నమూనాలుపరీక్షించే ఉద్యోగి ఉంటారు. దేవుని నైవేద్యాల ప్రసాదాల తయారీలో "కల్తీ"పై తేల్చడంలో ప్రధానంగా ఉంటుంది. వీరు పరీక్షించి నివేదిక ఇస్తేనే దేవునికి నైవేద్యం సమర్పిస్తారనే విషయం కూడా ఆలయ ప్రధాన అర్చకులకు, అర్చకులకు చివరకు టిటిడి ఉన్నతాధికారులకు తెలిసిన వాస్తవం.

మరి అలాంటిది గతకొద్దికాలంగా కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీజరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనేది జవాబులేని ప్రశ్నలుగా మారాయి. అంతేగాక పోటులో పనిచేసే కార్మికులు కల్తీనెయ్యి వాసనను గుర్తించి ఉన్నతాధికారులకు ఎందుకు చేరవేయలేదనేది ఇప్పుడు అటు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో ఇటు టిటిడి ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు. ఇంత అపచారం, మహాపాపం జరిగినా, కొందరు ఒడిగట్టినా ఇప్పటివరకు టిటిడి అధికారులు పోలీసు కేసుల వరకు వెళ్లక పోవడం మరో విశేషం. ఇంత భారీ >>2

# తప్పిదం లేదు: డైరీ యాజమాన్యం

కల్తీ జరిగిందంటూ టిటిడి అధికారుల రిపోర్టు

సిబిఐ విచారణకు అందరూ మొగ్గు

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా....దేశంలో సంచలన చర్చనీయాంశంగా మారిన తిరుమలేశుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే దుమారంపై తాజాగా తమిళనాడులోని ఓ డైరీ యాజమాన్యం స్పందించింది. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఆ డైరీలో శనివారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మరోవైపు తమిళనాడు ప్రభుత్వం కూడా ఆ డైరీ నెయ్యినాణ్యతపై స్పందించింది. పళనిలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో పంచామృతం ప్రసాదంతయారీకి ఆడైరీ నెయ్యి వినియోగిస్తున్నారు. ఆ డైరీ యాజమాన్యం తిరుమల లడ్డూ తయారీలో నెయ్యి కల్తీఆరోపణలపై స్పందించింది. నాణ్యత నిర్ధారణ పరీక్షల తరువాతే టిటిడికి నెయ్యి సరఫరా చేశామని తెలిపింది. తాము సరఫరాచేసిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని, నాణ్యతలోపం లేదని వివరణ >>2

# వరద బాధితులకు 25న పరిహారం


**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి :** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు పరిహారం అందజేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఆయా శాఖల అధికారులతో ఎన్యుమరేషన్ ప్రక్రియ,పరిహారం చెల్లింపుపై రివ్యూ చేశారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. దీంతో ఈ నెల 25వ తేదీన బాధితులకు పరిహారం అందించాలని సిఎం నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద భాధితులకు అత్యుత్తమ పరిహారాన్ని ప్రకటించారు.

విజయవాడలో వరదకు మునిగిన ఇళ్లల్లో గ్రౌండ్ ఫ్లోర్ వారికి రూ.25వేలు,మొదటి,ఆపై అంతస్థు వారికి రూ.10వేల చొప్పున పరిహారాన్ని అందించనున్నారు. చనిపోయిన పశువులకు, నష్టపోయిన వ్యాపారులకు ఆర్థిక సాయం అందించనున్నారు.

ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పరిహారం అన్ని వర్గాల బాధితులకూ ఒకేసారి చెల్లించనున్నారు. ఇళ్లు మునిగిన వారితో పాటు వాహనాలు దెబ్బతిన్న వారికి,పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం డబ్బులుబుధవారం అకౌంట్లలో నేరుగా ప్రభుత్వం జమ చేయనుంది. >>2

# వైఎస్సార్సీ 'మాజీ'లు 26న జనసేనలోకి

డిప్యూటీ సిఎం పవన్ సమక్షంలో చేరికలు



డి.సిఎం పవన్‌తో భేటీ అయిన సామినేని

**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ చేరేందుకు వైఎస్సార్సీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు సన్నద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ వైఎస్సార్సీ నేత బాలినేని శ్రీనివాస రెడ్డి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను జనసేనలో చేరనున్నారు. ఈ నెల 26వ తేదీన మంగళగిరిలో నిర్వహించే కార్యక్రమంలో వీరు జనసేనలో చేరుతారు. ఇప్పటికే వీరు ముగ్గురు వేర్వేరుగా పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. పార్టీలో చేరికపై చర్చించారు. అదే రోజు విజయనగరం జిల్లాకు చెందిన వైఎస్సార్సీ నేతలు అవనపు విక్రమ్ డా.అవనపు భావన జనసేనలో చేరతారు.

వైఎస్సార్సీ యూత్ జోనల్ ఇంఛార్జ్‌గా అవనపు విక్రమ్ ఉన్నారు. డా. భావన విజయనగరం, పార్వతీపురం జిల్లాల డి.సి.ఎం.ఎస్,ఛైర్ పర్సన్‌గా ఉన్నారు. వైఎస్సార్సీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశం జిల్లాకు చెందిన డా.యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్.పి.టి.సి డా.యాదాల రత్నభారతి పార్టీలో చేరనున్నారు. విజయవాడ గుంటూరు తిరుపతి నగర పాలక సంస్థల నుంచి పలువురు కార్పొరేటర్లు జనసేన కండువా వేసుకొంటారు. శనివారం మధ్యాహ్నం మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్‌తో కిలారి రోశయ్య, కంది రవిశంకర్ సమావేశమయ్యారు. అనంతరం సామినేని ఉదయభాను భేటీ అయ్యారు.



శనివారం సిఐఐ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

# 20 లక్షల మందికి ఉపాధి

త్వరలోనే ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుద్వారా పరిశ్రమలను ఆహ్వానిస్తాం

సిఐఐ సమావేశానంతరం మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అయిదేళ్లలో రాష్ట్రంలో 20లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కలిపిస్తున్నట్లు రాష్ట్ర మావన వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. రాష్ట్రాభివృద్ధికి భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నామన్నారు. విజయవాడలో శనివారం సిఐఐ సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఇప్పుడు ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు.వేగంగా అనుమతులు, యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. నెలరోజుల్లో ఎనకమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు.పెట్టుబడుల కోసం మీ వద్దకే మేము వస్తామని తెలిపారు.నైపుణ్యం ఉన్న మానవవనరులుకూడా ఎపిలో సిద్ధమన్నారు. పరిశ్రమల ఏర్పాటకు శాశ్వతంగా ఒక ఎకో సిస్టం ఉండాలన్నారు.అప్పుడే పెట్టుబడులు సుస్థిరంగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు.హైదారాబాద్‌లోని జినోమ్ వ్యాలీ, ఐటి కారిడార్లు గతంలో ఏర్పాటు అయ్యాయన్నారు. వాటికి రాజకీయాలు, ప్రభుత్వాలతో సంబంధం ఉండదన్నారు. ఎపిలో ఏర్పాటైన కియా లాంటి పరిశ్రమలు అలాంటివేనన్నారు.

గత ప్రభుత్వ హయంలో సంప్రదాయేతర విద్యుత్తు పిపిఎలు రద్దు కావడంతో ఆ ప్రభావం ఎపికే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం చూపిందని విమర్శించారు. పెట్టుబడులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు తమ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తోందన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఎపిలో అగ్రి బయెటెక్ క్లస్టర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర యెల్లా సూచించారు.దీనిపై సానుకూలరీతిలో స్పందించిన మంత్రి నారా లోకేష్ అనంతపురంలో దీనిని ఏర్పాటు చేస్తామన్నారు.గత అయిదేళ్లుగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ఇబ్బందులను ఎదుర్కొందన్నారు. తమ ప్రభుత్వం పరిశ్రమలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు మధ్య సంప్రదింపులకు ఫోరం ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. వారం రోజుల్లోగా దీనిక సంబంధించి ఉత్తర్వులు విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వాలు మారిన పాలన అలాగే ఉండాలన్నారు,గత ప్రభుత్వం అలా వ్యవహరించలేదన్నారు. పిపిఎలు రద్దు చేయటం వల్ల రాష్ట్రంతో పాటు దేశం కూడా నష్టపోయిందన్నారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా దేశానికి చెడ్డ >>2

గత కొంత కాలంగా పెరిగిన ధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులుగా మారుతోంది. ఇంటి కిరాయి నుండి ప్రతీ ఇంటిలో అనారోగ్యం ఖర్చులు, ఇతర నిర్వహణ ఖర్చులు తడిసిమోపెడు అవుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకే తాము అధికారంలోకి వస్తే ఉచితంగా కరెంటుఇస్తామని, పెన్షన్లు పెంచుతామని, మహిళలు, రైతులకు అది చేస్తామని, ఇది చేస్తామని ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు ఎన్నో హామీలు, మరెన్నో తాయిలాలు ప్రకటిస్తున్నాయి. అయితే ప్రజలపై పడే భారాలను తగ్గిస్తామని, ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచబోమని, వేయబోమని ఏ పార్టీ కూడా మాట్లాడకపోవడం విశేషం. కేవలం జనాకర్షణ పథకాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాల ధ్యాసే తప్ప ప్రజలు ముఖ్యంగా సామాన్యునిపై పడుతున్న భారాలను తగ్గించే విషయమై ఎక్కడా మాట్లాడకపోవడం శోచనీయం. ధరల పెరుగుదల ప్రస్తుతం పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సామాన్యునికి నిత్యంఅవసరమయ్యే బియ్యం, పప్పులు మొదలు, కూరగాయలు, గ్యాస్, కరెంటు బిల్లులు, మున్సిపల్, పంచాయితీ పన్నులు, బస్ ఛార్జీలు, వాహనాల పన్నులు వంటి వాటి వరకూ ప్రతీ దానిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుకుంటూపోతున్నాయి. కరెంటు బిల్లులు మోతమోగిస్తున్నాయి. చిన్న పాటిగుడిసెకు సైతం రూ.300బిల్లువస్తోంది. అలాగే పాలధరలు పెరిగాయి. పప్పులరేట్లు అందకుండా పోయాయి. భారీగా పెరిగిన ఛార్జీలతో ప్రయాణీకులకు పెద్దభారంగా పరిణమించింది. పెట్రోలు, డీజిల్ ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. కష్టాలు, బాధలను మరచిపోయేందుకు సినిమా థియోటర్‌కు వెళదామనుకుంటే అక్కడ కూడా భారీగాపెంచిన టికెట్, స్నాక్స్, పార్కింగ్ ధరలు సగటు మనిషిని భయపెడుతున్నాయి. ఆస్తిపన్ను దగ్గర నుండి రవాణా వాహనాల పన్ను, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ల చార్జీలు ఇలా ఏదిటచ్ చేసినా సామాన్యుడు విలవిల్లాడాల్సిన పరిస్థితి.

# ప్రజల బతుకుపై ధరల దరువు

**సిహెచ్ వి వి రఘుబాబు**

సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుండి వైద్యం వరకూ దేశంలోని ప్రధాన రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ధరలు కొండెక్కి కూర్చున్నాయి. తాజాగా విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచిక ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో సగటు వ్యక్తి జీవనం రోజురోజుకూ మరింత భారంగా మారుతోంది. దేశంలోని ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే ఈ రెండు రాష్ట్రాల్లో నిత్యావసర సరుకులు, వైద్య ఖర్చులు తదితర ధరలు బాగా పెరిగాయి. వాస్తవానికి ధరల జాతీయ సగటు దాదాపు 100 శాతం పెరిగినట్లు కనిపిస్తున్నా ప్రాంతాల వారీగా విడివిడిగా చూస్తే కొన్ని చోట్ల దాదాపు 200 శాతం పెరిగినవి కూడా ఉన్నాయి. ఆహార ధరల సూచిక జాతీయ సగటు ఏడాది వ్యవధిలో 192.5 నుండి 203.4కు పెరిగింది. దేశంలోని అన్ని నిత్యావసరాలను పరిశీలిస్తే కూరగాయల ధరల సూచిక జాతీయ సగటు అత్యధికంగా 260.6కి చేరింది. గత ఏడాదితో పోలిస్తే కూరగాయల ధరల ద్రవ్యోల్బణం 10.71శాతం, పప్పులు, వాటి ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 13.60 శాతం పెరగడం గమనార్హం. అన్ని రకాల నిత్యావసరాల ద్రవ్యోల్బణం 3.65 శాతం ఉందంటే ఇవి ఏ స్థాయిలో పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ఏ వస్తువు కొందామన్నా ధరల పెరుగుదల కనిపిస్తోంది. పేద, మధ్య తరగతి వర్గాలను ఎవర్ని కదిలించినా పది మాటల్లో కనీసం రెండు మూడైనా పెరిగిన ధరల గురించే ఉంటున్నాయి. పెట్రోల్, వంట నూనెలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, కరెంట్ బిల్, పాలు, కూరగాయలు, పప్పులు, గ్యాస్, ఆర్టీసీ ఛార్జీలు, ఎరువులు, ఇలా వస్తువు ఏదైనా పెరుగుదల అనే పాయింట్ మాత్రం కామన్‌అయింది. కూరగాయల ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. దీంతో సామన్యుడు కూరగాయలు తినే పరిస్థితి లేకుండా పోయింది. తుఫాను ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కురిసిన వర్షాల వల్ల పంటలు దెబ్బతిని కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం పడింది. రూ.10 ఉన్న బెండకాయ ధర కిలోకు ఇప్పుడు రూ.80కు చేరింది. మిగిలిన కూరగాయల పరిస్థితికూడా భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. పది రోజుల క్రితం బెండకాయలు కిలోకు రూ.10 రూపాయలు ఉండేవి. అయితే దీనికే ఏకంగా రూ.70కు పెరగడంతో వినియోగదారుల కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. రూ.20 ఉండే వంకాయలు ఇప్పుడు రూ.40 పెరిగి కిలోకు రూ.60కు చేరింది. అలాగే దొండకాయలు కిలోకు రూ.60, పచ్చిమిర్చి రూ.80, కొత్తమీర రూ.400 పలుకుతోంది. అలాగే ఉల్లిపాయలు రూ.70, షాపింగ్ మాల్స్‌లో రూ.85, టమాటాలు




రూ.30, బీట్‌రూట్ రూ.50, ఆలు రూ.50, క్యాప్సికం రూ.70, కాకరకాయలు రూ.50, బీన్స్ రూ.60, క్యాబేజీ రూ.45, క్యారెట్ రూ.70, బీరకాయలు రూ.55కు ధర పెరిగింది. కాగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కూరగాయల తోటలు దెబ్బతిని, మార్కెట్లకు దిగుమతులు తగ్గడంతో వాటి రేట్లు పెరిగాయి. అలాగే వెల్లుల్లి ధర గత నెలలో 200 రూపాయలు ఉండగా ప్రస్తుతం కిలో 350 రూపాయలకు చేరుకుంది. ఇక పండుగల వేళ కేంద్రం సామాన్యులకు భారీ షాక్‌ఇచ్చింది. వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం వరకూ పెంచేసింది. దీంతో సన్‌ఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిపై ఇంపోర్ట్ టాక్స్ 12.5 శాతం నుండి 32.5 శాతానికి చేరింది. ఇంపోర్ట్ టాక్స్ పెంపుతో వంటనూనెల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. మొత్తంగా ముడినూనెలపై సుంకం 5.5శాతం నుండి 27.5 శాతానికి, రిఫైన్డ్ నూనెలపై సుంకం 13.75 శాతం నుండి 35.75 శాతానికి పెరిగింది. ఈ విధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని 20 శాతం పెంచడంతో అన్ని రకాల వంట నూనెల ధరలు లీటరుపై ఒక్కసారిగా రూ.15 నుండి రూ.25 వరకూ పెరిగాయి. హైదరాబాద్‌లో పామాయిల్ ధరకిలో రూ.100 ఉండగా, రూ.115 నుండి రూ.120 వరకూ విక్రయి స్తున్నారు. అలాగే సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.115 ఉండగా, ఇప్పుడది రూ.130 నుండి రూ.145 వరకూ, రూ.155 రూపాయలుండే వేరుశెనగ నూనె రూ.170 నుండి రూ.210 వరకూ అమ్ముతున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు వ్యాపారులు బ్లాక్ చేస్తున్నారు. స్టాక్ లేదంటూ బోర్డులు పెట్టి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. మరికొందరు పాతస్టాక్‌ను కూడా పెరిగిన ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. మరోపక్క ఈ ఏడాది జూలై లో రూ.51.01గా ఉన్న గ్రేడ్-1 కిలో బియ్యం ధర ఈనెల మొదటి వారానికి రూ. 63.64కు, రెండవ వారానికి రూ. 63.84కు చేరాయి. గత ఏడాది రూ.152గా ఉన్న కిలో కందిపప్పు ఇప్పటికి రూ. 173.81కు, గత ఏడాది జూలైలో రూ.117.17 ఉన్న మిన పప్పు ఇప్పుడు రూ.136.35కు, శెనగపప్పు రూ.73.21 ఉండగా, అది రూ.104.86కు పెరి గింది. కాగా పెట్రోలు అసలు ధర 57 రూపాయలు మాత్ర మే. కానీ కేంద్ర పన్నులు, రాష్ట్ర పన్నులు, డీలర్ కమిషన్ ఇలా ప్రజల వద్దకు చేరేటప్పటికి తడిసి మోపెడు అవుతోంది. క్రూడాయిల్ నుండి తీసిన పెట్రోల్, డీజిల్, ఇతర ఇంధనా లపై కేంద్రం పన్నులు విధిస్తుంది. ఈ విధంగా పెట్రోల్‌పై రూ.19.90, డీజిల్‌పై రూ.15.80 చొప్పున పన్నులు విధి స్తోంది. ఇక పెట్రోలు, డీజీల్ ధరలపై రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పన్నులు విధిస్తున్నాయి. ఒక్కో రాష్ట్రంలో ఒకోనపన్ను విధానం ఉంది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పన్నును వసూలు చేసి ఆదాయం పొందుతున్నాయి. తెలంగాణలో చూసు కుంటే లీటరు పెట్రోలు ధర రూ.109.66 నుండి రూ.110.88గా ఉంది. ఇందులో అసలు పెట్రోల్ ధర రూ.57.35 ఉంటే సెంట్రల్ టాక్స్, ఎక్సైజ్ డ్యూటీ కింద కేంద్రం రూ.19.90 భారం వేస్తుండగా, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం దానికి అదనంగా వ్యాట్ కింద రూ.28.44, ఇక డీలర్ కమిషన్ మరో రూ.3.97 వడ్డిస్తున్నాయి. ఇదే సమయంలో తెలంగాణలో విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారులపై రూ.1,200 కోట్ల మేర బాదుడుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు సిద్ధమయ్యాయి. హైటెన్షన్ (హెటీ) కేటగిరీ వినియోగదారులపై భారీగా వడ్డించడంతో పాటు, గృహో పయోగానికి వినియోగించే లోటెన్షన్ (ఎల్‌టి) విద్యుత్‌కు 300 యూనిట్లు దాటితే అటువంటి వారికి షాక్ ఇవ్వనున్నాయి. విద్యుత్ చార్జీలతో పాటు, ఫిక్స్‌డ్ చార్జీలను కూడా పెంచబోతున్నాయి. తద్వారా రూ.1,200 కోట్ల మేర అదనపు ఆదాయాన్ని సంపాదించాలని దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలం గాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. హెచ్‌టీ కేటగిరీ విద్యుత్ చార్జీల పెంపుద్వారా 700 కోట్లరూపాయల, ఫిక్స్‌డ్ చార్జీల రూపంలో 100 కోట్ల రూపాయలను కలిపి మొత్తం హైటెన్షన్ విద్యుత్ వినియోగదారులపై 800 కోట్ల రూపాయల భారం పడనుంది. అలాగే 300 యూనిట్లు దాటిన గృహ విద్యుత్ వినియోగదారుల నుండి పిక్సెడ్ చార్జీలను వసూలు చేయడం ద్వారా మరో 400 కోట్ల రూపాయల మేర భారాన్ని మోపుతున్నాయి. ఈ విధంగా అన్నింటా పెరిగిన ధరలతో సామాన్యుల కుటుంబ బడ్జెట్ భరించ లేని భారంతో తలకిందులుగా మారుతోంది. ●

# తేలని 'చికిత్స'!

**ఎ.వి.వి ప్రసాద్**

పశ్చిమ బెంగాల్

పట్టువిడుపులు లేని పంతాలకు పోతే, అది పశ్చిమబెంగాల్ వైద్యసంక్షోభంలా మారుతుందని చెప్పవచ్చు. వేడుక చూసేవారికి అది వినోదంగానే కనిపించవచ్చు కానీ వేదనతో విలవిల్లాడేవారి పరిస్థితి ఏమిటి? 40 రోజులు దాటిపోయాయి. బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు స్టెతస్కోపులు మడతపెట్టి దీక్షలు కొనసాగిస్తున్నారు. అటు మమత ప్రభుత్వం, ఇటు జూ.డాక్టర్లురెండు వర్గాలకు ఎవరి పట్టువారిదే. ఎవరూ సడలించుకోవడంలేదు. ఫలితం కొన్ని వేలమంది రోగులు నానాయాతనలు పడుతున్నారు. జూడాల సమస్యలను ఎవరూ కాదనరు. అందరి లాగే వారూ అనేకానేక సమస్యలతో సతమతమ వుతున్నారు. అయినా ఏదో విధంగా రోగులకు సేవలందిస్తున్నారు. వారిని ఎంతైనా ప్రశంసించవలసిందే. కానీ నెల రోజులుపైగా బెంగాల్‌లో కనిపిస్తున్న దృశ్యాన్ని చూస్తే ఎవరికైనా జాలి కలుగుతుందా! ఆర్‌జికర్ వైద్యకళాశాల అనుబంధ ఆసుపత్రిలో తమ సహచర వైద్యురాలు అతి కిరాతకంగా అత్యాచారం, హత్యకు గురైన కారణంగా వారిలో పెల్లుబికిన ఆందోళన, ఆగ్రహం పట్ల దేశవ్యాప్తంగా అంతా సానుభూతినే ప్రదర్శించారు. 'మెడికల్ మాఫియా' గుప్పెట్లో నలిగిపోతున్న వైద్య సిబ్బందిని బంధ విముక్తుల్ని చేయాలని వారు కంకణం కట్టుకున్న తీరుకు సమాజంలో అందరి నుండి ఎంతగానో మద్దతు లభించింది. అయితేవారు చేస్తున్న సమ్మెవల్ల రోగులు కొన్ని డజన్ల మంది పిట్టల్లా రాలిపోతుంటే దానిని ఎవరు సమర్థించగలరు? ఈ విషయం ప్రభుత్వానికి తెలుసు. అందుకే ఇంతగా సాగదీసిందేమో అనిపిస్తుంది. మరో కోణంనుంచి ఆలోచిస్తే, ఈ మొత్తం వ్యవహారంలో మమత ప్రభుత్వం చాలా ఉదాశీనంగా వ్యవహరించినట్లే కనిపిస్తుంది. ఇది ప్రజలతో ముడిపడి ఉన్న సమస్య కావడం వల్లవారినుంచి వ్యతిరేకత వస్తే డాక్టర్లు తోక ముడిచి విధులకు హాజరవుతారని భావించిఉండవచ్చు. అందుకేనేమో! చర్చలు ఏదోవిధంగా వాయిదా పడేట్లుగానే ప్రభుత్వం వ్యవహరించినట్లు కనిపిస్తుంది. నాలుగు పర్యాయాలు డాక్టర్లను చర్చలకు పిలిచారు కానీ అజెండా విషయంలో స్పష్టత రాకపోవడంతో మళ్లీ మొదటికి వచ్చింది. ఖాళీ కుర్చీల ముందు ముఖ్యమంత్రి మమత కూర్చున్నట్లుగా మీడియాలో వచ్చిన ఓ ఫొటోచూస్తే తప్పు తప్పక డాక్టర్లదే అనిపిస్తుంది. కానీ ముఖ్యమంత్రి రావడానికి పది నిముషాల ముందు కూడా అజెండా ఖరారు కాలేదనీ, డాక్టర్లు చర్చలకు రావడానికి సిద్ధంగానే ఉన్నా వారిని సరైన విధంగా అధికా రులు సమావేశం బల్ల వద్దకు తేలేకపోయారనీ తర్వాత తెలిసింది. ప్రభుత్వం ఇలాంటి వైఖరి అవలంభిస్తే సమస్య ఎలా పరిష్కారమవుతుంది! వైద్యురాలి హత్యాచారం నేపథ్యంలో డాక్టర్లకు పూర్తి స్థాయి భద్రత కల్పించాలనే డిమాండ్‌తో జూడాల ఆందోళనతొలుత మొదలైంది. తరువాత వారి డిమాండ్ల సంఖ్య రోజుకొకటిగా పెరుగుతూవచ్చింది. పనిగంటల భారం తగ్గించాలనీ, వైద్య విద్య డైరెక్టర్, ఆరోగ్యశాఖ కార్యదర్శి, నగర పోలీసు



డాక్టర్ల ఆందోళన

కమిషనర్ రాజీనామా చేయాలనీ, వైద్యరంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలనీఇంకా మరికొన్ని డిమాండ్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. సిఎం తమతోజరిపే చర్చలను ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లన్నీ వారే చేశారో, వారిచేత ఎవరైనా చేయించారో తెలియదుకాని అసలు సమస్య పక్కకుపోయి, అనవసర రాద్ధాంతం పెరిగిపోవడంతో ఇలా అయితే మేం 'ఎలా పరిష్కరిస్తాం' అంటూ ప్రభుత్వం కూడా మొండికేసింది. హత్యాచారం కేసుపై విచారణ సుప్రీం కోర్టులో సాగుతోంది. ఈ కేసుకు సంబంధించి సిబిఐ గత వారం కొత్త ఛార్జిషీటును కూడా దాఖలుచేసింది. ఈ నివేదిక ప్రకారం మరో కొత్త విషయంకూడా తెరపైకి వచ్చింది. కేసును సుమోటోగా విచారణకు తీసుకున్న సుప్రీంకోర్టు సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. అది కొంతవరకు కొనసాగింది కూడా. బాధితురాలికి పూర్తి న్యాయం జరగడానికి ఏచర్యలు తీసుకోవాలో వాటిపై చర్చలు జరగాలని కోరకుండా, అటువంటి చర్యలు పునరావృతం కాకుండా వైద్య సంస్థలలో ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది చర్చించకుండా ఇతరేతర అంశాలన్నీ తెరపైకి తెచ్చేసరికి 'మీరు అజెండా మార్చేస్తున్నారు, వాటికి ఇది సమయం కాదు' అంటూ ప్రభుత్వం రెండుసార్లు ముఖంచాటేసింది. ముఖ్యమంత్రి రాకుండానే ఒకసారి సమావేశం వాయిదాపడింది. సమస్య రానురాను ఇలా జటిలం కావడంతో ప్రభుత్వం సాగతీతకు మంచి కారణం దొరికినట్లయింది. ఈదశలో గత గురువారం (19, సెప్టెంబరు)రాత్రి హఠాత్తుగాడాక్టర్లు ఓప్రకటన చేస్తూ రాష్ట్రంలో భారీ వరదల రీత్యా సమ్మెను పాక్షికంగా విరమిస్తున్నట్లు చెప్పడంతో వారు కొంత మేరకు విధులకు హాజరైనా చర్చలలో ప్రతిష్టంభన మాత్రం అలాగే ఉంది. డాక్టర్లు కోరినట్లుగా ఎట్టకేలకు కోల్‌కతా పోలీసు కమిషనర్ వినీత్ గోయల్‌పై వేటుపడింది. అలాగే ఆరోగ్య సేవల డైరెక్టర్ దేవాశిష్ హల్దార్, వైద్య విద్య డైరెక్టర్ కౌస్తవ్‌నాయక్‌ను కూడా తొలగించింది. అయితే ఇవి కంటితుడుపు చర్యలు మాత్రమే అనుకోవాలి. వ్యవస్థలను ప్రక్షాళన చేయకుండా వ్యక్తులను మార్చినంత మాత్రాన ఫలితం ఏం ఉంటుంది! మహిళా డాక్టర్ల సేవలకు సంబంధించి, వారికి అందచేసే భద్రతగురించి అందరికి తెలిసేలా ప్రభుత్వం ఒకస్పష్టమైన విధానం రూపొందించాలి. డాక్టర్లు దాని కోసం డిమాండ్ చేస్తే ఫలితం ఉంటుందిగాని ఎవరో ఓ అధికారిని తొలగించి నంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఆర్జికల్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ ప్రధాన నిందితుడుసంజయ్ రాయ్ శిక్షనుంచి తప్పించుకోకుండా డాక్టర్లు చర్యలు తీసుకోగలిగితే బాధితురాలి కుటుంబానికి ఊరట కలుగుతుంది. సుప్రీంకోర్టు ఆదేశించినట్లు నైట్ షిఫ్ట్‌లు చేసే డాక్టర్లను ప్రత్యేక భద్రతను అన్ని ఆసుపత్రులు కల్పించగలగాలి. అందుకు ప్రభుత్వం పూనుకోవాలి. ఆ హామీ ప్రభుత్వం ఇస్తే అంతకంటె కావల్సిందేముంటుంది! డాక్టర్ల ఆందోళనలకు పరిష్కారం దొరుకుతుంది. ●

# లంకాధిపతికి గట్టిపోటీ!

**గన్ని మోహన్**

శ్రీలంక

ఆర్థిక సంక్షోభంతో అతలాకుతలమై చివరకు ప్రభుత్వం కుప్పకూలే స్థితికి చేరుకున్న శ్రీలంకలో ఇప్పుడు అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక సంక్షోభం, నిధులే లేని స్థితినుంచి కోలుకుంటున్న దశలో ఉన్న శ్రీలంక అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచదేశాలన్నీ ఆసక్తి చూపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఏర్పడిన ఆర్థిక సంక్షోభంతో దేశప్రజలు వీధుల్లోకి వచ్చి చివరకు ఆ దేశ చిరకాల అధ్యక్షుడిని కూడా తరిమికొట్టిన సంగతి తెలిసిందే. పదవీచ్యుతిపొంది దేశం వీడివెళ్లిన రాజపక్ష కుటుంబం తర్వాత రణిల్‌విక్రమ్ సింఘే పాలనా పగ్గాలు చేపట్టి దేశాన్ని గాడినపెట్టే కసరత్తులు చేసారు. మళ్లీ ఆయనే అధ్యక్ష ఎన్నికలబరిలో నిలిచారు. అలాంటి సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడు అవసరమని ఆర్థికవేత్తలు భావిస్తున్నా దేశ ఓటర్లు ఎటువైపు ఉన్నారనేది అంతుబట్టకుండా ఉంది. మూతపడిన పరిశ్రమలు తెరిపించడంలో కానీ, ఆర్థికవ్యవస్థలోకి నగదు చెలామణిని తీసుకురావడంలోకానీ దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకోవడంలోకాని విక్రమ్‌సింఘే అనితర సాధ్యమైన కృషిచేసిన సంగతి తెలిసిందే. నిత్యావసరాల ధరలు, పెట్రో డీజిల్‌ధరలు చుక్కలంటిన తరుణంలో కొన్ని నెలలపాటు శ్రీలంకలో దారుణపరిస్థితులు నెలకొన్నాయి. అందువల్లనే రాజపక్ష కుటుంబాన్ని మొత్తం దేశం నుంచే తరిమేశారు శ్రీలంక ప్రజలు. ఇప్పుడు జరిగే అధ్యక్ష ఎన్నికలు అభివృద్ధి కాముకుడికే పట్టం కట్టేవిధంగా ఉన్నా పోటీలో వీరుకాకుండా ఐదుగురు నాయకులు రంగంలో నిలిచారు. వామపక్ష రాజకీయవేత్తగా నిలిచిన అనుర కుమార దిస్సనాయకే ముందంజలో ఉన్నారు. అవినీతి వ్యతిరేక నినాదంతో ఆయన ఎన్నికల వాతావరణంలో దూసుకుపోతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. మూడు డజన్లకుపైగా అభ్యర్థులు బరిలో నిలిచినా కేవలం ఐదుగురిపేర్లను మాత్రమే ఇప్పుడు మనం పరిగణనలోనికి తీసుకోవాలి. శనివారమే పోలింగ్ జరిగిన ఈ ద్వీపకల్పదేశంలో తదుపరి అధ్యక్షుడు ఎవరన్నది తేలిపోతుంది. ప్రస్తుతం దేశపరిస్థితులను గమనంలోకి తీసుకుంటే విదేశీ కరెన్సీ నిల్వలు అడుగంటిపోయాయి. రుణాలు 83 బిలియన్ డాలర్లకు పెరిగిపోయాయి. ద్రవ్యోల్బణం 70శాతానికి నమోదైంది. ఆనాడు ఎదురైన పరిస్థితుల్లో రాజపక్ష కుటుంబం దేశం వీడి 50 రోజులపాటు విదేశంలో తలదాచుకుంది. తదనంతరం విక్రమ్‌సింఘే హయాంలో ద్రవ్యో ల్బణాన్ని కిందికి దించడంతోపాటు శ్రీలంక రూపాయి విలువలను పటిష్టం చేయడంతో ఆర్థిక వ్యవస్థకుకొన్ని పరిష్కారాలు లభించాయి. అయితే ఉపాధికల్పన పరంగా యువత గుర్రుగా ఉంది. ఈ అంశాలే ఎన్నికలను ప్రభావితం చేస్తాయనడంలో సందేహంలేదు. ఇప్పుడు పోటీ ప్రధానంగా అనుర దిస్సనాయకతో పాటు విక్రమ్‌సింఘే మధ్యనే ఉంటుంది. వీరిద్దరితో పాటు రాజపక్ష కుటుంబం నుంచి మహింద రాజపక్ష తనయుడు నమల్ రాజపక్ష, దివంగత మాజీనేత ప్రేమదాస



రణిల్ విక్రమ్‌సింఘే

కుమారుడు సాజిత్ ప్రేమదాసలు కూడారంగంలో నిలిచారు. 1.7కోట్లమంది ఉన్న ఓటర్లు ఇప్పుడు ఎవరిని ఎన్నుకుంటారన్నదే ఉత్కంఠగానిలిచింది. గత ప్రభుత్వంతో పూర్తి గుణపాఠం తెచ్చుకున్న శ్రీలంక వాసులు ఈసారి ఎన్నికల్లో ఆచితూచి వ్యవహరిస్తారు. మొత్తం 38మంది అభ్యర్థులున్నా బరిలో ఈ నలుగురి మధ్యనే పోటీ నెలకొంది. 1982 ఎన్నికల తర్వాత అధ్యక్ష ఎన్నికల్లో తొలిసారి త్రిముఖ పోటీ నెలకొంది. పదవీచ్యుతి పొందిన రాజపక్ష వారసుడు నమల్ రాజపక్షకు ఈ ఎన్నికల్లో మద్దతు లభిస్తుందని ఊహించలేం. మిగిలిన ముగ్గురిలో కూడా శ్రీలంకవాసులు అనుర దిస్సనాయకేకు మొగ్గుచూపించేందుకు కారణం కూడా లేకపోలేదు. అవినీతి వ్యతిరేక నినాదంతో ఆయన ఎన్నికల ప్రచారంలోకి రావడమే అందరినీ ఆకర్షించింది. ఇక అనుభవం రీత్యా, పాలనాపరంగాను, వయోరీత్యా కూడా పలుపర్యాయాలు ప్రధానిగా కూడా పనిచేసిన రణిల్ విక్రమ్‌సింఘేకు ఎక్కువ ఓట్లు పడతాయని అంచనా. పూర్తిగా పతనం అయిన దశలో ఉన్న శ్రీలంకకు దిశానిర్దేశం చేయడం, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల నుంచి బెయిలౌట్ ప్యాకేజీలు రప్పించుకోవడంలో విక్రమ్‌సింఘే చేసిన కృషి ఎవ్వరూ మరువలేనిది. దీనికితోడు పొరుగుననే ఉన్న భారత్‌లో ఆయన నెలకొల్పిన సత్సంబంధాలు కూడాకొంత ఆ దేశాన్ని మాంద్యం నుంచి బయటపడేసాయి. తానుచేపట్టిన కార్యాచరణ వల్లనే దేశం ఇప్పుడు కోలుకుందని ఆయన ఎన్నికల ప్రచారంలోకూడా చెప్పుకుంటూ వచ్చారు. ఇక ప్రైవేటు సర్వేల పరంగా చూస్తే అధ్యక్ష పోటీలో అనురకుమార దిస్సనాయకే ముందంజలో ఉన్నట్లుతెలుస్తోంది. యువత నుంచి ఆయనకు భారీమద్దతు లభిస్తోంది. గత పార్లమెంటు ఎన్నికల్లో ఆయనకు3శాతం ఓట్లు మాత్రమే రాగా విక్రమసింఘేకు రెండు శాతం, అత్యధికంగా ప్రేమదాసకు 25శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా తాను 20 లక్షల మెజార్టీతో విజయం సాధిస్తామని ప్రేమదాస వారసుడు చెపుతున్నారు. అయితే సర్వేల్లో మాత్రం ఆస్థాయి కనిపించడంలేదు. గత ఎన్నికల్లో ఈ ముగ్గురు నేతలకు భారీ షాక్‌లు తగిలాయి. ఇప్పుడు జరిగే ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నమైనవి. ఈసారి 1.7 కోట్లమందికిపైగా ఓటర్లున్నారు. 13,421 కేంద్రాల్లో జరిగే పోలింగ్ మరుసటిరోజే అధ్యక్ష అభ్యర్థిని నిర్ణయించనున్నది. ప్రాధాన్యతా క్రమంలో ముగ్గురు అభ్యర్థులకు ఓట్లువేస్తారు. మొదటి ప్రాధాన్యతా ఓట్లు అత్యధికంగా పొందిన నాయకుడికే శ్రీలంక ప్రజలు అధ్యక్షునిగా పట్టం కట్టినట్లు ఆ దేశ ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రణిల్ విక్రమ్‌సింఘేలాంటి అనుభవశాలి దేశానికి అవసరమని మెజార్టీ ప్రజలు భావిస్తున్నా, అవినీతి వ్యతిరేక నినాదంతో వస్తున్న అనురకుమార దిస్సనాయకేకు యువతలో మంచి పట్టు ఉన్నట్లు కనిపించడంతో ఇద్దరిలో ఎవరికి శ్రీలంక ప్రజలు మొగ్గుచూపుతారన్నది మరో 24 గంటల్లో తేలిపోతుంది. ●

# బిజెపి పాలనలో తగ్గిన ఉపాధి, పెరిగిన నిరుద్యోగం!

**బొల్లిముంత సాంబశివరావు**

భారతదేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి శరవేగంగా పరుగులు పెడుతూ ఉందని, ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ ఏర్పడనుందని, ఉపాధి పెరిగి నిరుద్యోగం, పేదరికం తగ్గిందని కేంద్ర ప్రభుత్వం ప్రచారం ఎంత బూటకమో దేశంలో పెరిగిన నిరుద్యోగం, తగ్గిన ఉపాధిని గమనిస్తే తెలుస్తుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) భారతదేశ ఉపాధి నివేదికను 2024ను విడుదల చేసింది. 2000 సంవత్సరం నుంచి 2024 వరకు నిర్వహించిన సర్వేల ద్వారా, భారత ప్రభుత్వ రిజర్వు బ్యాంకు లెక్కలను, జాతీయ నమూనా సర్వేను, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ సర్వేలను ఉపయోగించి ఈ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2022 సంవత్సరం ఉత్పత్తిలో శ్రామికుల వినియోగం 59.8 శాతంగా ఉంటే భారతదేశం 55.2 శాతంగా ఉంది. భారతదేశం పనిచేయగల వయసు (15నుంచి 59సం) జనాభా 2011 సంవత్సరంలో 59 శాతం ఉండగా 2022 సంవత్సరం నాటికి 63 శాతానికి పెరిగింది. శ్రామిక శక్తి పెరుగుదలకు అనుగుణంగా ఉపాధి లభించడం లేదు. కొద్ది మందికే పని దొరికిందని నివేదిక తెలిపింది. స్వయం ఉపాధి గణాంకాల విభాగం విడుదల చేసిన జులై 2022 సంవత్సరం నుంచి జులై 2023 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వంలో అత్యంత వినాశకర ఉపాధి తీరు వెల్లడైంది. దేశం మొత్తం ఉపాధిలో 58 శాతం స్వయం ఉపాధి పొందుతున్నారు. 2017 సంవత్సరం నుంచి 2018 సంవత్సరంలో వీరు 52 శాతం మాత్రమే ఉన్నారు. దీన్ని గమనిస్తే ప్రభుత్వం కల్పించే ఉపాధి లేక ప్రజలు స్వయం ఉపాధిని ఆశ్రయించడం ఎక్కువైంది. స్వయం ఉపాధి పొందుతున్న వారు చిన్న వ్యాపారులు, చేతి వృత్తిదారులే. ఆర్థికవేత్త సంతోష్ చెప్పిన దాని ప్రకారం స్వయం ఉపాధి కార్మికుల సంఖ్య 2017 సంవత్సరం నుంచి 2018 సంవత్సరంలో నాలుగు కోట్ల మంది ఉండగా 2022 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం నాటికి తొమ్మిది కోట్ల, 50 లక్షలకు పెరిగింది. 92 దేశాలు అనుసరిస్తున్న అంతర్జాతీయ కార్మిక సంస్థ సూచించిన పద్ధతి ప్రకారం జీతం చెల్లించని ఇలాంటి వారిని ఉపాధి పొందిన కార్మికులుగా పరిగణించడం లేదు. దీన్ని గమనిస్తే ఉపాధి కల్పనలో ఎంతగా మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందింది తెలుస్తుంది. భారత దేశంలో వ్యవసాయరంగం ద్వారానే ఇప్పటికీ ఎక్కువగా ఉపాధి దొరుకుతుంది. నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్‌యస్‌యస్) నివేదిక 38వ రౌండ్ (9183) నివేదిక ప్రకారం 77శాతం గ్రామీణ కుటుంబాలు తమ జీవనోపాధి కొనసాగించడానికి వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నాయి. 2018-19కి సంబంధించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్‌సర్వే తాజా నివేదిక ప్రకారం వ్యవసాయంపై గ్రామీణ కుటుంబాలు ఆధారపడడం 53 శాతానికి తగ్గింది. జాతీయ జిడిపిలో వ్యవసాయరంగం వాటా 43 శాతం నుంచి 16 శాతానికి తగ్గింది. అందుకు కారణం సేద్యపు ఖర్చులు పెరగడం, పంటలకు న్యాయమైన గిట్టుబాటు ధరలు లభించకపోవడం, వ్యవసాయం వల్ల వచ్చే ఆదాయం చాలకపోవడం, అప్పుల పాలుకావడం వల్ల రైతులు వేరే ఉపాధి చూసుకోవడం కారణంగా చెప్పవచ్చు. ఇదే క్రమంలో గమనించాల్సిన అంశం ఒకటుంది. అది మహిళల వ్యవసాయ ఉపాధి రేటు ఇప్పటికీ 82 నుండి 72 శాతానికి మాత్రమే తగ్గింది. వ్యవసాయ పనులైన నాట్లు, కోత, కలుపు తీయడం, విత్తనాలు వేయడం మొద లైన పనుల్లో మహిళల పాత్ర ఎక్కువగా



ఇప్పటికీ ఉంది. మహిళల ఉపాధి కూడా కొద్దిమేర తగ్గడానికి కొన్ని ప్రాంతాల్లో యంత్రాల వినియోగంతోపాటు ప్రకృతి సృష్టిస్తున్న కరవు, వరదలు కూడా వ్యవసాయరంగంలో ఉపాధి తగ్గడానికి కారణం. వీటిని గమనించినప్పుడు గ్రామీణ ఉపాధికి వ్యవ సాయమే ప్రధానంగా ఉండి అత్యధిక గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నది. మరో ముఖ్యమైన విషయం కూడా గమనించాల్సిన అవసరం ఉంది. 2000 సంవత్సరం నుంచి నుంచి 2012 సంవత్సరం వరకు వ్యవసాయంలో ఉపాధి పొందే వారి వాటా స్వల్పంగా తగ్గినా, మహమ్మారి కోవిడ్ కాలంలో వ్యవసాయరంగమే ఎక్కువ ఉపాధి కల్పిం చింది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధికోసం పట్టణాలకు, నగరాలకు వలసలు వెళ్లిన పేదలు కొవిడ్ వలన ఉపాధి కోల్పో యి తిరిగి గ్రామీణ ప్రాంతాలకు వచ్చిన ప్పుడు వారిని వ్యవ సాయరంగం ఆదు కున్న వాస్తవాన్ని గ్రహిస్తే వ్యవసాయ రంగం ప్రాముఖ్యత తెలుస్తుంది. ఇన్ స్టిట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ అంతర్జాతీయ కార్మికసంస్థ సంయుక్తంగా రూ పొందించిన ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్టు 2024 ప్రకారం భారతదేశ శ్రామిక జనాభా 2011 లో 61 శాతంగా ఉంటే 2024లో 64 శాతంగా ఉంది. యువత ఉపాధి 37శాతం క్షీణించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తాజా వివరాల ప్రకారం మే 2024లో నిరుద్యోగం ఏడు శాతం కాగా, జూన్ 2024లో 9.2 శాతంకి పెరిగింది. కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్ హోల్డ్ సర్వే ప్రకారం జూన్ 2024 లో మహిళా నిరుద్యోగం 18 శాతానికి చేరింది. ఇది జాతీయ సగటు కన్నా ఎక్కువ. 2023 సంవత్సరంలో మహిళా నిరుద్యోగం 15 శాతంగా ఉంది. కార్మికశక్తి వినియోగం 2024 మేలో 40.8 శాతం ఉంటే, జూన్‌లో 41.4 శాతానికి పెరిగింది. పట్టణ నిరుద్యోగం మే 2024 లో 6.3శాతం ఉంటే, జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. భారత దేశ ఉపాధి నివేదిక 2024 ప్రకారం నిరుద్యోగ శ్రామికశక్తిలో దాదాపు 83శాతం యువత ఉన్నది. మొత్తం నిరుద్యోగ యువతలో మాధ్యమిక లేక ఉన్నత విద్యపూర్తి చేసిన యువకులు వాటా 2000 సంవత్సరంలో 32.2 శాతం ఉంటే 2022 సంవత్సరంలో 65.7 శాతానికి పెరిగింది. కేంద్రప్రభుత్వం ఉద్యోగ కల్పన కల్పించకపోగా ఉన్న ఉద్యోగాల్లో కూడా తగ్గించింది. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతూ ఉంది. దేశం మొత్తంమీద ఉన్న 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022 సంవత్సరంలో ఈ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ఒక్క బిఎస్‌ఎన్‌ఎల్‌లోనే గత తొమ్మిది సంవత్సరాల్లో లక్షా 81 వేల మందిని ఇంటికి పంపింది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వ పాలనలో ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశీయ పారిశ్రామిక, వ్యవసాయ విధానాలను అమలు జరపకుండా సామ్రాజ్యవాదుల, దేశ విదేశీ బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూల విధానాలు అమలు జరుపుతూ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను సంక్షోభంలోకి నెట్టిన ఫలితమే నిరుద్యోగం పెరగడానికి కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, దేశాభివృద్ధికి తోడ్పడే పారిశ్రామిక, వ్యవసాయ విధానాలు అమలు జరిపి, గ్రామీణ పేదలకు భూ పంపిణీ చేసి పరిశ్రమల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించి, నిరుద్యోగ సమస్య పరిష్కారమయ్యేలా దేశ ప్రజలు ఉద్యమించాలి. ●



బీచ్‌లో చెత్తను ఏరివేయటానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ర్యాలీ

# సముద్ర తీరం పర్యాటకులను ఆకర్షించాలి:కలెక్టర్ నాగరాణి

## బీచ్‌ను చెత్తరహితంగా మార్చాలి

**నరసాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.** స్వచ్ఛతాహి సేవా కార్యాక్రమంలో భాగంగా మత్స్యకార సంక్షేమ సమితి,ఇన్సిస్ సంస్థ ఆధ్వర్యంలో మొగల్తూరు మండలం మొళ్ళపర్రు బీచ్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛసాగర్,సురక్షిత సాగర్ కార్యక్రమం శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరప్,యూఎస్ బీచ్‌లు కన్నా మన బీచ్‌లు చాలా బాగుంటాయని, కాకపోతే మన వద్ద పరిశుభ్రత కొరవడుతుందన్నారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, ... మన సంస్కారంలో ... పోవాలన్నారు.మనం ఎక్కడ ... డ చెత్త వేయడం వేరొకరు వచ్చి శుభ్రపరుస్తారు అనే ఆలోచనాధోరణిలో మార్పు వచ్చినప్పుడే స్పష్టమైన పరిశుభ్రత కనిపిస్తోందన్నారు.ఈ విషయాన్ని ముఖ్యంగా విద్యార్థులు, యువత గుర్తించుకోవాలన్నారు.మన నుండి మన పిల్లలు త్వరగా నేర్చుకుంటారని,పెద్దల నుండి స్వచ్ఛత మొదలవాలన్నారు.ప్రతిరోజు మన దినచర్యలో భాగంగా శుభ్రతను ఖచ్చితంగా పాటించాలన్నారు.పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా సముద్రంలో గల్లతవ్వకుండా తీర ప్రాంతంలో 20 బోట్‌లతో గస్తీ ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాద్నా హెచ్చరిస్తు శాశ్వతంగా సూచిక బోర్డులు పెట్టాలని తెలిపారు.సిమెంట్ కట్టడాలతో కూడిన డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మన ఇళ్ళు పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. పర్యవరణానికి ముప్పుకలిగితే నదుల సముద్రాలు పొంగుతాయని సునామీ వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు.మెరైన్ పోలీస్ స్టేషన్లు త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు.తీర ప్రాంతంలో బృందంగా వెళ్లి చెత్తను తొలిగించారు.

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్‌డీఓ ఎం.అచ్యుత అంబరీష్,పొత్తూరి రామరాజు,కొవ్వలి రామమోహన్‌నాయుడు,జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్.ప్రసాద్ స్థానిక అధికారులు నరసాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను సత్కరిస్తున్న సామినేని ఉదయభాను, సోదరుడు రవిచంద్, కుమారుడు వెంకటకృష్ణప్రసాద్.

# 26న జనసేనలో చేరనున్న మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఈనెల 26వ తేదీన జనసేన పార్టీలో చేరేందుకు నిర్ణయించారు. శనివారం మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలుసుకున్న ఉదయభాను గౌరవ సూచికంగా శాలువాతో సత్కరించారు. ఈనెల 22న పార్టీలో చేరనున్నట్లు ఇంతకు ముందు ప్రకటించిన ఉదయభాను ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం గం.3లకు పార్టీలో చేరనున్నట్లు మార్పుచేశారు. ఉదయభానుతోపాటు ఆయన సోదరుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్, కుమారుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ కూడా పవన్‌కళ్యాణ్‌ను కలుసుకున్నారు. కాగా శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఉదయభాను నివాసానికి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ కార్యకర్తలు తరలివచ్చి కలుసుకుని అభినందనలు తెలిపారు.

# తిరుమలేశుని లడ్డూల తయారీకి ఇక 'నందిని' నెయ్యి

## - కర్ణాటక ప్రభుత్వం నుండి అందిన సమాచారం



**తిరుమల,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన ఆవునెయ్యిద్వారానే లడ్డూల తయారీ నాణ్యత పెరుగుతుందని భావించిన టిటిడి, మరోవైపు కల్తీనెయ్యి దుమారం రేపిన సమయంలో తిరుమలేశుని లడ్డూల తయారీకి ఇకపై నందిని నెయ్యి వినియోగం తప్పనిసరి చేస్తూ కర్నాటక ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కల్తీనెయ్యి వినియోగం దుమారం రేపిన నేపథ్యంలో కర్నాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్నాటక ప్రభుత్వ ఆధీనంలోని అన్ని ఆలయాల్లోనూ ఈ నెయ్యినే వినియోగించాలని నిర్ణయించింది. ఇదిలా ఉండగా ఇప్పటికే టిటిడి నాణ్యత ఉన్న కర్నాటక నందిని డైరీ నుండి స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు చేయడం ప్రారంభించింది. కర్నాటక కోఆపరేటివ్ మిల్క్ ప్రొడెక్ట్(నందినినెయ్యి)ని ఆమోదించి,నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు గతంలో టిటిడి ఇఒ శ్యామలరావు వివరించారు. నాణ్యతతో ఉన్న నందిని నెయ్యికొనుగోలుతో భక్తులకు మరింత రుచికరమైన లడ్డూలు తయారీచేయడానికి వీలుకలుగుతుంది. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. నాణ్యతతోకూడిన ఆవునెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేసి, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తున్నారు.



# తిరుమలలో 15మంది వ్యక్తులు బైండోవర్

**తిరుపతి,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మొదలుకానున్న నేపథ్యంలో తిరుమలలో స్థానికులు,వ్యాపారులు నివాసముంటున్న బాలాజీనగర్‌లో శనివారం ఉదయం తిరుమల పోలీసులు నాకాబందీ నిర్వహించారు. తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసులు క్షుణ్ణంగా ఇంటింటికెళ్ళి పరిశీలిస్తున్నారు.

# వరదలో మునిగిన వాహనాలను త్వరగా రిపేర్లు చేసి అందచేస్తాం : రవాణా శాఖ

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 21,ప్రభాతవార్త** వరద ముంపుకు గురైన మోటారు వాహనాలను రిపేర్లు చేసి త్వరగా బ్బాధితులకు అందచేసే విధంగా రవాణాశాఖ చర్యలు తీసుకుంటుందని రవాణా శాఖ కమీషనర్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరద ముంపుకు గురైన వాతహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను త్వరగా పొందేందుకు రవాణా శాఖ పర్యవేక్షిస్తోందని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో సమావేశాలు నిర్వహించి,సుమారు 4836 పాలసీదారులకు 17.30.19 లతక్షలను అందచేయడం జరిగిందని పేర్కొన్నారు. 65 సర్వీసింగ్ సెంటర్లలో 2258 వాహనాలు,లోకల్ మెకానిక్‌ల సహాయంతో 4676 వాహనాలను రిపేరు చేయించబడ్డాయని తెలిపారు. వాహన రిపేర్లను త్వరగా పూర్తి చేసి యజమానులకు అందచేయడానికి రవాణా శాఖ కృషి చేస్తోందని ,ఇతర జిల్లాల నుండి 67 మంది మోటారు వాహన తనిఖీ అధికారులను విజయవాడకు రప్పించి,ప్రతి ఐదు సర్వీసింగ్ స్టేషన్లకు ఒక ఎంవి ఇనస్పెక్టరును కేటాయించి వాహనాల రిపేర్లను వేగవంతం చేయిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద ముంపులో చిక్కుఉన్న ప్రజలకు ఆహారం అందించడం,సురక్షిత ప్రాంతాలకు తరలించంలో రవాణాశాఖ కీలక పాత్ర పోషిందని తెలిపారు.

# శ్రీవారి లడ్డూప్రసాద వివాదం పై సరైన దర్యాప్తు జరపాలి

## మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్ససత్యనారాయణ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** శ్రీవారి లడ్డూ ప్రసాద వివాదం పై ఒక కమిటీవేసి సరైన ఎక్వారీ చేయించి తప్పు చేసిన వారిని శిక్షించాలని లేదంటే ఆరోపణలు చేసిన వారు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేసారు. శనివారం బీచ్‌రోడ్డులో గల వైసీపీ పార్టీ కార్యాయలంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి వందరోజులు అయిందని ఆ సందర్భంగా పెట్టిన రాజకీయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి లడ్డూ పై ప్రకట చేశారని ఆయన చెప్పారు.దీంతో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారిని అత్యంత భక్తి శ్రద్దలతో కొలిచే భక్తులు ఉన్నారని వారి మనోభావాలు దెబ్బతినేవిధంగా ఉండకూడదని ఆయన తెలిపారు. ఇటువంటి ప్రకనలు చేసే ముందు పూర్వపరాలు ఎక్వారీ చేయించి మరీ చెప్పాల్సి ఉంది.

ఇప్పటికైనా సరైన ఎక్వారీ వేసి నిజనిజాలు బయటకు తీసుకొని రావాలని అంత వరకూ అంతా సమన్వయంతో ఉండాలని కోరారు. కూటమి రాజకీయ సమావేశంలో ఇటువంటి ప్రకటనలు చేయకూడదని అక్కడ సూపర్‌సిక్స్ ఇవ్వలేకపోతున్నామని దాని కోసం, పిల్లలకు అమ్మఒడి ఇంకా ఇవ్వలేదని వాటికోసం సమీక్షించుకుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. అకాల వర్షాలు వచ్చాయని ఇప్పటి వరకూ ఎంత మంది మృతి చెందారో ప్రకటించలేదని డీఎస్‌పి ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, నగర మేయర్ హరివెంకట కుమారి పాల్గొన్నారు.

# వేద విద్య విద్యార్థులకు నిరుద్యోగ భృతి

**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేదవిద్యలో ఉత్తీర్ణత పొంది నిరుద్యోగులుగా ఉన్నవారికి నిరుద్యోగ భృతి క్రింద నెల ఒక్కింటికి రూ.3000 రూపాయిలు పొందేందుకు ఆసక్తి గల నిరుద్యోగ వేద పండితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె.సుపద్నాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వేద విద్య లో క్రమాంతం ఆపై కోర్సులు అభ్యసించి ఉత్తీర్ణత పొందిన నిరుద్యోగులు, నిరుద్యోగ భ్రుతిని పొందేందుకు దరఖాస్తు తో పాటు వేద విద్య సిర్టిఫికెట్లనలు, ఆధార్ నఖలు మరియు ఎటువంటి ఉద్యోగం చేయటం లేదని స్వీయ వాంగ్ముల దృవపత్రం దరఖాస్తుతో జతచేసి జిల్లా దేవాదాయ శాఖ అదికారి దేవాదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి కార్యాలయంము నందు ఈ నెల 26 వతేదీ సాయంత్రం 5:00 ల లోగా సమర్పించాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె. సుపద్నాదేవి ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 08662572004 ల్యాండ్ లైన్ నంబర్ ను సంప్రదించవచ్చునని తెలిపారు.



# శనీశ్వరునికి బంగారు తాపడం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని బంగారుమయం చేయటానికి భక్తులు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాదుకు చెందిన దాతలు శనీశ్వరాలయంను బంగారు మయం చేసారు. చూపరులను ఇట్టే ఆకట్టుకునే రీతిలో బంగారు తాపడంతో ఆలయాన్ని ముస్తాబు చేసారు. దక్షిణ భారత దేశంలో 'శనీశ్వరునికి విగ్రహం' ఉన్న ఒకే ఒక క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. ఇక్కడ ప్రతిశనివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తుంటారు. శనీశ్వరుని విగ్రహం ఉన్న క్షేత్రం కాబట్టి పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకలనుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు జరుపుకుంటుంటారు. శనివారం హైదరాబాదుకు చెందిన పారిశ్రామిక వేత్తలు మనోజ్,మహేష్‌రెడ్డిలు శనీశ్వరాలయాన్ని బంగారు తాపటం చేయించారు.ఈ ఉరువులను దాతలు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి ద్వారా ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్‌మూర్తికి అందించారు. గతంలో తెలుగుదేశం హాయాంలో వేమిరెడ్డి కుటుంబం,ఉత్సవ వాహనాలను బంగారు మయం చేసారు.డికె ఆదికేశవులు నాయుడు కుటుంబం ఆయన సతీమణి డికె సత్యప్రభ శాసనసభ్యురాలుగా ధ్వజస్థంభాన్ని బంగారు తాపటం చేయించారు. ఇలా తెలుగుదేశం హాయాంలో శ్రీకాళహస్తీశ్వరాలయం బంగారు మయం చేయటంలో అప్పటి చైర్మెన్ పోతు గుంట గురవయ్యానాయుడు విజయం సాధించారు.దాతలు శనీశ్వరునికి తోరణాలు, పీఠం,పూజా సామగ్రితో పాటు మండపాన్ని ఏర్పాటు చేసి దానిని బంగారు తాపటం చేయించారు.రూ.కోటికి పైగా అంచనాలు ఉంటాయని తెలిసింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని శనీశ్వరాలయంను బంగారు మయం చేసి శనివారం మొదటి పూజలను దాతలతో పాటు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిచే సంకల్పం చేసి జరిపారు.

# దేశవాళీ గోవుల పాలతో టిటిడి బ్రాండ్ 'నెయ్యి' ఏదీ?

## - నెయ్యితయారీ ప్లాంట్ పనులునత్తనడక

**తిరుపతి,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ వినియోగించారనే దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ ఇప్పుడు టిటిడి సొంతంగా స్వచ్ఛమైన నెయ్యితయారీ ప్లాంట్‌పై అందరి దృష్టి ఉంది. తిరుమలేశుని ఆలయంలో రోజువారీగా తయారుచేసే అన్నప్రసాదాలు, పలు రకాల పిండివంటలు, ముఖ్యంగా లడ్డూప్రసాదాలు,వడలు తయారీకి పూర్తిగా ఆవునెయ్యిని వినియోగిస్తున్నారు. ఈ ప్రసాదాలన్నిటినీ మూడుపూటలా దేవునికి నివేదిస్తారు. ఇందుకు కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి అవకాశాలు ఉన్నా నత్తనడకన సాగుతోంది. తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యితయారీ ప్లాంట్ పనులు మాత్రం ముందుకు కదలడంలేదు. దీంతో టిటిడి అధికారులు నాణ్యమైన లడ్డూల తయారీకి, నైవేద్యాలకోసం కర్నాటక బెంగుళూరుకు చెందిన కెఎంఎఫ్ నందిని నెయ్యిని వినియోగించాలని నిర్ణయించారు. ఆ దిశగా 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్నారు. తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యం 180.4మెట్రిక్ టన్నులు.నెయ్యినిల్వ 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు.కల్తీ దుమారం రేగింది. ఇప్పుడు తిరుమల,తిరుపతిలోని టిటిడి గోశాలల్లో పూర్తిగా దేశవాళి గోవులను తీసుకువచ్చి వాటిద్వారా రోజువారీగా సేకరించే 4వేల లీటర్లపాలు ద్వారా నెయ్యిని తయారుచేయాలనే ఆలోచన మొదటికొచ్చింది. మరీ ఇప్పటికైనా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి అధికారులు స్పందిస్తారనేది భక్తుల్లో అభిప్రాయం.

# తేనెటీగల దాడిలో ఇద్దరు మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 21ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని లంకపేట గ్రామానికి చెందిన కిల్లారి సూరికిష్టప్పుడు (65), కిల్లారి రమణమ్మ (55) పొలం పనులు ముగించుకొని వస్తుండగా వీరిపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో గాయపడిన వీరిని కుటుంబ సభ్యులు హుటాహుటీన శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారి జామున మృతి చెందారు.

# తిరుమల లడ్డూలపై సిఎం మాట్లాడకుండా ఉంటే మంచిది

## - ప్రయోజనాల కోసం ప్రాంతీయపార్టీలు దేవుని లడ్డూలను వాడుకుంటోంది :మాజీ ఎంపి చింతామోహన్



**తిరుపతి,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా హిందువులకు ఎంతో విశ్వాసమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి దుమారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడకుండా, ఇతరులు మాట్లాడి ఉంటే బావుండేదని మాజీ ఎంపి,మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రాంతీయపార్టీ తమ ఆర్థికప్రయోజనాలకోసం తిరుమల లడ్డూను వాడుకుందని, మరో ప్రాంతీయపార్టీ శ్రీవారి లడ్డూను రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ రాజకీయపార్టీలు ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకోసం తిరుమలపవిత్రత దెబ్బతీసే విధంగా వాడుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. శనివారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ నేతలతో కలసి చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీహయాంలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో బాపిరాజు టిటిడి ఛైర్మన్‌గా ఉన్న రోజుల్లో తిరుమల కొండ గురించి, లడ్డూల గురించి ఎలాంటి వివాదం రాలేదన్నారు. ఇప్పుడు ఏకంగా ప్రాంతీయ పార్టీలు తమతమ స్వలాభంకోసం దేవుడ్ని వదలపెట్టడం లేదన్నారు. ఈ రెండు పార్టీల వల్ల టిటిడి ఉద్యోగులు నలిగిపోతున్నారని, చాలా ఆవేదనతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఏ పాపం ఎరుగని టిటిడి ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిటిడి ఉద్యోగులు భక్తులకు చక్కగా సేవలందిస్తున్నారని, ఉద్యోగులపై ఈగవాలినా కాంగ్రెస్ పార్టీ ఊరుకోదన్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాసమావేశంలో చాలా భయపడుతూ మాట్లాడుతున్నారని,గుజరాత్‌లోనేకాదని, తమిళనాడు, కర్నాటక, త్రివేండ్రంలో కూడా ల్యాబ్‌లు ఉన్నాయని చింతా తెలిపారు.

# దసరా ఉత్సవాలపై విజయవాడ సిపి సూచనలు



నారా రోహిత్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 21, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు పరిశీలించి పలు సూచనలు చేశారు. శనివారం ఆయన ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శ్రీ అమ్మవారి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఘాట్‌రోడ్డు, ఓం టర్నింగ్ నుండి ఉచిత రు.100, రు.300, రు.500 క్యూలైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, విఐపి లైన్, దేవస్థానంలోని క్యూలైన్లు, కౌంటర్లు, పూజలనంతరం ఉభయదాతల క్యూలైన్లు, తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. కార్యక్రమంలో సిపితో పాటు డిసిపి గౌతమి శాలి, పోలీస్ అధికారులు, ఆలయ కార్యనిర్వహాక ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్‌సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి శనివారం రు.1,08,000 ల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా దాతకు, ఆయన కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. - దుర్గమ్మను దర్శించుకున్న నారా రోహిత్: దుర్గమ్మను శనివారం సినీనటుడు నారా రోహిత్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# ఎన్టీఆర్ దేవర సినిమాకు విడుదల రోజున ఆరుషోలుకు అనుమతి

## - తొలిరోజు టిక్కెట్లు పెంచుకుని అమ్ముకోవచ్చు

**విజయవాడ, సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి తారక రామారావు నటించిన "దేవర" ఈ నెల 27వ తేదిన పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతుంది.ఈ చిత్రాన్ని అత్యధిక నిర్మాణ వ్యయంతో నిర్మించారు.ఈ చిత్రానికి ఆరు రోజుల ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో ఆ రోజు టిక్కెట్లు రేట్లు పెంచుకోవడానికి ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. మల్టీప్లెక్స్‌లో రూ.135 వరకు,సింగిల్ స్క్రీన్ థియేటర్‌ల్లో అప్పర్ క్లాస్ ఒక్కో టిక్కెట్టుపై రూ.110,లోయర్ క్లాస్ ఒక్కో టిక్కెట్టుపపై రూ.60లు వరకు పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చింది.చిత్రం విడుదల రోజున 12 ఏఎమ్ నుంచి మొత్తం ఆరుషోలకు,28వ తేది నుంచి 9 రోజుల పాటు రోజుకు 5షోలకు ప్రదర్శనకు అనుమతి లభించింది.

# గత ప్రభుత్వ పాపాలు నేటి ప్రజలను పట్టి పీడిస్తున్నాయి : గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ, సెప్టెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం చేసిన పాపాలు నేటికీ ప్రజలను పట్టి పీడిస్తున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. నీళ్ళు,పాలు,నెయ్యి,మద్యం,ఇలా ఏదీ కల్తీకి కాదనర్హం అన్నట్లుగా వైకాపా పాలన సాగిందని విమర్శించారు. గత ప్రభుత్వమంతా కల్తీయేనని ఆరోపించారు. దోచుకున్న అంశం డైవర్ట్ చేయడానికి డైవర్షన్ పాలిటిక్స్ అంటూ ప్రచారం మొదలు పెట్టారని దుయ్యబట్టారు. రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరాన్ని దెబ్బతీశారని, పీపీఎలను రద్దు చేసి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారని ఆక్షేపించారు. చివరికి దేవుడి ప్రసాదానికి వాడే నెయ్యిని రివర్స్ టెండరింగ్ అంటూ కల్తీ చేయించారని మండిపడ్డారు. నిన్న మీడియా సమావేశంలో 70 నిముషాలకు పైగా మాట్లాడిన జగన్ ఎన్‌డీడీబీ నివేదికపై ఎందుకు సమాధానం చెప్పలేకపోయారని నిలదీశారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకే ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన తప్పుల నుండి మాటల ఎదరుదాడితో ఏ ఒక్కరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.


వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.

అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ



# దేవునితోనే రాజకీయం చేసే ఘనుడు చంద్రబాబు : మాజీ మంత్రి రోజా

**నగరి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** దేవునితోనే రాజకీయం చేసే ఘనుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి రోజా అన్నారు. శనివారం తిరుమల లడ్డూల వ్యవహారంపై ఆమె మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం ఇంతలా దిగజారిపోయి ఎంత దూరానికైనా అబద్ధాలు చెప్పగలడా అన్న ఆశ్చర్యం వేసిందన్నారు. చిత్తూరు జిల్లాలోనే ఆయన పుట్టాడు, నేను పుట్టానని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అంటే ప్రపంచం మొత్తం ఎంత నమ్మకం ఉందన్నారు. అలాంటిది వెంకటేశ్వరస్వామి గురించి మాట్లాడితే అది భక్తుల మనోభావాలను ఎంతలా దెబ్బతీస్తుందని ఆయనకు తెలియకపోవడం శోచనీయమన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇంత ఘోరంగా దిగజారుతారని అనుకోలేదన్నారు. ప్రతిదీ రాజకీయం చేసి డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో ఆయన దిట్టన్నారు. వంద రోజుల పాలనలోనే ఏ హామీ నెరవేర్చకపోవడంతో ప్రజల దృష్టి మళ్లించి తను బయటపడడానికి తిరుమల లడ్డూల అంశాన్ని రాజకీయంగా ముడివేసి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. కలియుగ దైవాన్ని కూడా తన రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు వాడుకుంటున్నారన్నారు. గతంలో వెయ్యికాళ్ళ మండపం విషయంలో వెంకటేశ్వర స్వామితో పెట్టుకుని బలంగా దెబ్బతిన్నారని, అయినా మార్పు రాక మళ్లీ ఆయన విషయంలోనే రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆయన సంగతి దేవుడే చూసుకుంటాడన్నారు.

# అపార్టుమెంట్లు పూర్తి చేయండి!రేషన్ కార్డులు ఇప్పించండి!

## ఆరునెలల్లో శ్రీకాళహస్తి రూపు రేఖలు మారిపోతాయి: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అపార్డుమెంట్లు నిర్మించి మాకు కేటాయించారు. టోకేన్లు చేతికిచ్చారు. ఇప్పటి వరకు మాకు ఇళ్ళు అప్పగించలేదు. ఎంతో కాలంగా రేషన్ కార్డుల కోసం పడిగాపులు పడుతున్నాము. పట్టించుకునే దిక్కులేదు మా సమస్యలు పరిష్కరించండి సారూ అంటూ శనివారం శ్రీకాళహస్తిలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' బహిరంగ సభలో ప్రజలు ఎంఎల్ఏను వేడుకున్నారు. ఆరునెలల్లో శ్రీకాళహస్తి రూపురేఖలు మారిపోతాయని నేడు ప్రజలు అభ్యర్థించిన సమస్యలు పరిష్కారమౌతాయని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని గాంధీవీధిలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.సభకు ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీకాళహస్తిలోని నిరుపేదల కోసం నాడు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన టిడ్కొ అపార్టుమెంట్లను మూడు నెలల్లో పూర్తి చేసి నాడు ఎవరికైతే టోకెన్లు అందించారో అందరికి ఇళ్ళు అందిస్తామని ప్రజల హర్షధ్వనాల మధ్య శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు. అంతేకాక టిడ్కో ఇళ్ళ వద్ద అలాగే రాజీవ్‌నగర్‌లో మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. తమ పాలనలో నిరుపేదలు కోరుకునే మంచినీటి సదుపాయం, పారిశుద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.తాను బాధ్యతలు స్వీకరించే నాటికి ఆలయం ఓ వ్యాపార కేంద్రంగా మారింది. దళారుల అడ్డాగా ఉండేది. మొదటి ప్రక్షాళన అక్కడ నుంచి ప్రారంభించామన్నారు. ఇక రాజీవ్‌నగర్‌లో రాబందుల్లా అప్పటి అధికార పార్టీ నాయకుడు వారి అనుచరులు పంచుకున్నారు. అక్కడ దృష్టి పెట్టి పేదల స్థలాల్లో భవనాలు నిర్మించుకున్నవి తొలగించామన్నారు. ప్రభుత్వం నుంచి రూ.59లక్షలు సాధించి పురాతన కాలం నాటి ఓటేరు కాల్వ ప్రధాన మురుగునీటి కాలువను శుభ్రం చేసామన్నారు. అలాగే రైతుల సంక్షేమానికి సంబంధించి రూ.4కోట్లు నిధులు సాధించామని అందులో ఇప్పటికే రూ.2కోట్లుతో వివిధ పనులకు టెండర్లు పిలిచామన్నారు. అయితే అధికారుల వ్యవస్థ ఇంకా సర్దు కోలేదు. కొత్త అధికారులు రావాల్సి ఉందన్నారు.



వందరోజుల పాలన బహిరంగ సభలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని వైకాపా నాయకుడు తన అడ్డాగా తన సామ్రాజ్యంగా మలచుకొని దొరికిన కాడికి దోచుకున్నా రన్నారు. దానాల పేరుతో అవినీతి అక్రమ సంపా దనలను పంచిపెట్టారన్నారు. ఆయనతో పాటు ఆయన సహచరులు అందినంత అందుకో దాచుకో అంటూ అరాచకాలను సాగించారన్నారు. నీతివంతమైన నిజాయితి పాలనను అందించుటకు తాము ప్రయత్నిస్తున్నామని ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో అద్భుత పని తీరును కనబరచిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో కేంద్రం అందిస్తున్న సహాయ సహకారాలేమిటో జనానికి తెలిసేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించిన గత ప్రభుత్వం దోచుకో దాచుకో అని కేంద్రం ఇచ్చిన నిధులను స్వాహాచేస్తే నేడు ప్రధాని నరేంద్రమోదీ అందించిన నిధులు ఎలా సద్వినియోగం అవుతున్నాయో వరద సహాయక కార్యక్రమాలను చూస్తే తెలుస్తుందని ఆనంద్ అన్నారు.

# శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం



**తిరుమల,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని నీతిఅయోగ్‌సభ్యుడు వికె సరస్వత్, ఐపిఎస్ అధికారిణి చారుసిన్హా సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఉదయం వీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కన్నుల పండువగా గణనాధుని పుష్పపల్లకిసేవ

**కాణిపాకం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం పుష్పపల్లకిసేవను వైభవోపేతంగా నిర్వహించారు. కాణిపాకం బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో ముఖ్యమైన సేవల్లో పుష్పపల్లకిసేవ ఒకటి. ఈకార్యక్రమానికి శ్రీమతి.కె. బాగ్యలక్ష్మమ్మ, చిగరపల్లె, ఎన్. దామోదర్‌నాయుడు మరియు కుటుంబసభ్యులు కాకర్లవారిపల్లె , కె.మోహన్‌నాయుడు అండ్ బ్రదర్స్, చిత్తూరు, కీ॥శే॥ఆర్. శేషాద్రినాయుడు అండ్ బ్రదర్స్, వి.టి.రాజన్ బ్రదర్స్, తిరువణంపల్లె, కీ.శే.వి.టి రాజన్ బ్రదర్స్, తిరువణంపల్లె, ఎం.రామనాథ నాయుడు, తిరువణంపల్లె, జి.కృష్ణమనాయుడు అండ్ సన్స్, అడపగుండ్లపల్లె, ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్,అగరంపల్లె, యం.రాజారెడ్డి అగరంపల్లె, యం.శ్రీరాములురెడ్డి అగరంపల్లె, యం. బాలకృష్ణారెడ్డి అండ్ కో చిత్తూరు, మొగిలీశ్వర ఏజన్సీస్ చిత్తూరు, జి.శేషయ్యనాయుడు అండ్ సన్స్ చిత్తూరు, రాధారాం బోర్‌వెల్స్ చిత్తూరు, బి. కుమరేం ద్ర చౌదరి,సి.ఎ.చిత్తూరు, యం.మనోహర్‌నాయుడు అండ్ బ్రదర్స్ అడపగుండ్లపల్లె, జి. ఆంజనేయులు నాయుడు అండ్ సన్స్ చింతగుంపలపల్లెలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వారు పగలు వరస ఉభయం తీసుకురాగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ఘనంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి చందనాలంకారం చేసి వివిధరకాల పుష్పాలతో అలంకరి ంచి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలోవుంచి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల దేశీయ, విదేశీజాతి పుష్పాలు, రంగురంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ప్రత్యేక పుష్పపల్లకిపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, పిల్లన గ్రోవులు తదితర సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం పురవీధుల గుండా అంగరంగ వైభవంగా ఊరేగించారు.

# విజిలెన్స్ విచారణపై హైకోర్టును ఆశ్రయించిన టిటిడి మాజీ చీఫ్ వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ నేతి కల్తీ వ్యవహారంతో సహా తాను తీసుకున్న నిర్ణయాలు,నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ప్రభుత్వం చేపట్టిన తనపై విజిలెన్స్,ఎన్‌పోర్టుమెంట్ విచారణ రద్దు చేయాలని టీటీడీ మాజీ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఏపీ హైకోర్టు ఈ నెల23న విచారణ చేపట్టనున్నది,. కేసును విచారణకు స్వీకరించింది.ఈ పిటిషన్‌లో ఎన్‌పోర్టుమెంట్ ఎస్పీ తన పై చేసిన ఆరోపణలు ఏమీటీ అని అడిగితే అందుకు సంబంధించిన దస్త్రాలు ఇవ్వాలంటే స్పందించలేదన్నారు.నా వివరణలు లేకుండానే విచారణ పూర్తి చేసారు.టీటీడీ స్వయం ప్రతిపత్తి ఉంది. అంతర్గత విషయాలు విచారించేందుకు టీటీడీకి ప్రత్యేక విచారణ విభాగం ఉంది.రాష్ట్ర విచారణను ప్రక్రియను ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టునను కోరారు,విచారణ సోమవారం జరుగుతుంది.

# రిక్కీ భుయ్ మెరుపులు

## - సెంచరీకి చేరువలో తెలుగు తేజం



**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీలో తెలుగు తేజం రిక్కీ భుయ్ దుకుడు కొనసాగిస్తున్నాడు. ఆర్డీటీ క్రికెట్ స్పోర్ట్స్ విలేజ్‌లో శనివారం ఇండియా బీ తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు ఆటగాడు రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మరో పది పరుగులు చేస్తే టోర్నీలో రెండో సెంచరీకి చేరేవకానున్నాడు. ఇండియా డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ అర్ధ సెంచరి చేశాడు.ఇండియా బీ జట్టులో అల్‌రౌండర్ వాషింగ్‌టన్ సుందర్ అర్ధ సెంచరీ చేశాడు. ఇండియా సీ తో జరిగిన మ్యాచ్‌లోఇండియా ఏ జట్టు క్రీడాకారులు రియాన్ పరాగ్,శాశ్వత్ రావత్‌లు అర్ధ సెంచరీతో రాణించారు.ఆదివారం చివరి రోజు ఆట జరగనుంది. రిక్కీ భుయ్ మెరుపు ఇన్నింగ్స్: ఇండియా డీ 244/5: ఇండియా డీ జట్టు క్రీడాకారుడు రిక్కీ భుయ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడారు.వన్‌డౌన్‌లో వచ్చిన ఆంధ్ర కుర్రాడు చూడచక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించాడు.కేవలం 87 బంతుల్లో 10 ఫోర్లు,3 సిక్సర్లతో 90 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నాడు.కిర్కీ భుయ్‌కి తోడుగా కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ 50(7 ఫోర్లు,సిక్సర్),సంజు సామ్‌సన్ 45(5 ఫోర్లు,2 సిక్సర్లు) రాణించారు.దేవదత్ పడిక్కల్ 3,భరత్ 2 పరుగులతో నిరాశపరిచారు.దీంతో ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది.ఇండియా బీ బౌలర్లు ముకేష్ కుమార్ 3,నవదీప్ శైనీ 2 వికెట్లు తీసుకున్నారు.ఓవర్‌నైట్ స్కోర్ 210/6తో ప్రారంభించిన ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 282 పరుగులకు ఆలౌట్ అయి ్యంది.జట్టులో వాషింగ్‌టన్ సుదర్ 82 (7 ఫోర్లు,ఒక సిక్స్) పరుగులు చేశాడు.ఇండియా డీ జట్టు బౌలర్లు సౌరబ్ కుమార్ 5,ఆర్షదీప సింగ్ 3,ఆదిత్య తాఖరె 2 వికెట్లు తీసుకున్నారు.ప్రస్తుతం ఇండియా డీ జట్టు 311 పరుగుల ఆధిక్యంలో ఉంది.

ఆకట్టుకున్న పరాగ్,శాశ్వత్ రావత్: ఇండియా ఏ 270/6: ఇండియా ఏ క్రీడాకారులు రియాన్ పరాగ్,శాశ్వత్ రావత్ అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నారు.రియాన్ పరాగ్ 101 బంతుల్లో 5 ఫోర్లు,ఒక సిక్స్ సహాయంతో 53 పరుగులు చేశాడు.కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 34,కుమార్ కుషగ్ర 40 పరుగులు చేశారు.ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది.ఇండియా సీ జట్టు బౌలర్లు అన్షుల్ కాంబోజ్,గౌరవ్ కుమార్,మనవ్ సుతార్ చేరో రెండు వికెట్లు తీసుకున్నారు.ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఓవర్‌నైట్ స్కోర్ 216/7తో ప్రారంభించి 71 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ అయ్యింది.అభిషేక్ పోరెల్ 82 పరుగులు చేశాడు.ఇండియా ఏ బౌలర్లు అవేష్ ఖాన్,ఆకీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు.ప్రస్తుతం ఇండియా ఏ జట్టు 333 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# అన్నిరంగాల్లో రాణిస్తోన్న మహిళలు

## జాతీయ మహిళా అధ్యాపకుల సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగా ల్లో రాణిస్తున్నారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. అఖిల భారతీయ రాష్ట్రియ శైక్షిక మహాసంఘ్(ఏబీఆర్ఎస్ఎం) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వ ర్యంలో జాతీయ మహిళా అధ్యాపకుల సదస్సు ఉస్మానియూ యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. వారిని ప్రతి ఒక్కరు గౌరవించాలని పేర్కొన్నారు. క్రియేటివ్‌గా ఆలోచించాలని సవాళ్లను ఎదుర్కొనే సత్తా ఉండాలని రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి పేర్కొన్నారు. ఈ సదస్సుకు రావడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు పురుషులతో పోలిస్తే స్మార్ట్ అన్నారు. ప్రకృతి మనకు చాలా నేర్పుతుందన్నారు. మహిళలు దేనికైనా అడ్జెస్ట్ అవ్వగలరన్నారు. ఒక్కొక్క బంధంలో అడ్జెస్ట్ అవ్వగలరని, అవసరమైతే కంట్రోల్ చేయ గలదన్నారు. దేశంలో అనేకమంది ఉపాధ్యాయురాళ్లు ఉన్నారని తెలిపారు. జీవితంలో అనేక సమస్యలు చూశానని సవాళ్లను ఎదుర్కొనే సత్తా ఉండాలన్నారు. స్థితప్రజ్ఞత ఉండాలని విద్యకు లింగభేదం లేదన్నారు. విద్యా అందరి హక్కు అన్నారు. అందరు క్రియేటివ్‌గా ఆలోచించాలన్నారు. కష్టాలు, సుఖాలు వస్తాయని కానీ ఏది శాశ్వతం కాదన్నారు.ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషియల్ సైన్సెస్ రీసర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్)తో కలిసి ఏర్పాటు చేసిన ఈ సదస్సు ఎన్విజనింగ్ న్యూభారత్ అనే థీమ్ ఆధారంగా సాగుతుందని, మహిళా అధ్యా పకుల అధికరణ లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠినచర్యలు:సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** విధినిర్వాహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై ఎవరైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. పోలీసు శాఖ సహకారంతో నిందితులపై రౌడీషీట్స్ తెరుస్తామని హెచ్చరించారు. దాడికి గురై తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కుషాయిగూడ డిపో డ్రైవర్ ధరవాత్ గణేష్‌ను ఎండీ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. దాడి జరిగిన తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ దాఢికి గురైన ఉద్యోగులకు ఆర్టీసీ అండగా ఉంటుందన్నారు. గాయాలకు గురైన గణేష్‌కు మెరుగైన చికిత్స చేయించాలని వైద్యులకు సూచించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్లుతున్న రూట్ నెం. 231బై 1 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులోవిధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్‌ను అకారణంగా దాడి చేశారని చెప్పారు.

ఈ ఘటనలో డ్రైవర్‌ది ఎలాంటి తప్పులేదన్నారు. బైకులపై వచ్చి ఉద్దేశపూర్వకంగా దుండగులు దాడికి పాల్పడ్డారని తెలిపారు. వారిపై పలు సెక్షన్లకింద కేసులు నమోదు అయ్యాయన్నారు. ఐదుమంది దుండగులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే,

మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను ఏ మాత్రం సహించబోమన్నారు. నిందితులపై చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

డ్రైవర్‌ను పరామర్శించిన వారిలో ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శైలజా మూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డా. శ్రీనివాస్, ఓఎస్డీ సైదిరెడ్డి, ఆర్ఎం ఖుస్రోషాఖాన్ తధితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం విరాళాలు

## ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందిస్తున్న భారత్ బయోటెక్ ఎండీ ఎల్లా సుచిత్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి ప్రసాద్



సిఎం చంద్రబాబుకు విరాళం చెక్కును అందిస్తున్న భారత్ బయోటెక్ ఎండి ఎల్లా సుచిత్ర



సిఎంకు విరాళం చెక్కు అందిస్తున్న నందమూరి మోహన కృష్ణ, కుమార్తె మోహన రూప

**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయనిధికి భారత్ బయోటెక్ ఎండీ ఎల్లా సుచిత్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి ప్రసాద్ రూ.1 కోటి నందమూరి మోహన కృష్ణ ఆయన కుమార్తె మోహన రూప రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి చెక్కులు అందించారు. వీరికి సీఎం కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ

### అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజినీర్స్ రూ.6729398

### రాజానగరం ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ దంపతులు రూ.25లక్షలు



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు విరాళం అందిస్తున్న జబర్దస్తు ఆది

**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదలతో అతలాకుతలమైన ప్రాంతాల పునరుద్దరణ నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి సహాచ నిధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా చెక్కులు అందించారు. శుక్రవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజినీర్స్ తరపున రూ.6729398 చెక్కును పవన్ కల్యాణ్ కి అందించారు. అసోసియేష్ అధ్యక్షులు బి.యువ షణ్ముక అసోసియేట్ ప్రెసెడింట్ షేక్ ఫరూక్ జాన్, ప్రధాన కార్యదర్శి బి. శంకరరావు దొర తదితరులు పాల్గొన్నారు. గ్రామ సచివాయం , వార్డు సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఒక రోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగం అధ్యక్షులు చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వడ్రాణమ్ మార్కండేయ బాబు పాల్గొన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆయన సతీమణి లక్ష్మి రూ.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గం నుంచి అందిన రూ.4.82 లక్షల విరాళం సహాయ నిధికి ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కులను పవన్ కల్యాణ్ కి అందజేశారు. గ్రామ పంచాయతీలకు నటుడు ఆది రూ.3 లక్షలు విరాళం యువ నటుడు ఆది గ్రామ పంచాయతీలకు రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కులను పవన్ కల్యాణ్ కి అందించారు. వరదల పీడిత గ్రామమైన ఎ.కె.మల్లవరం పంచాయతీకి రూ.లక్ష ఇవ్వాలని నిర్ణయించారు. మరో రూ.2 లక్షలు తన స్వగ్రామం పల్లామల్లి గ్రామ పంచాయతీకి ఇచ్చారు. ఆది మాట్లాడుతూ వరదలతో అతలాకుతలమైన పరిస్థితుల్లో రూ.6 కోట్లు విరాళం ఇచ్చి పవన్ కల్యాణ్ ప్రతి తొక్కరిలో స్ఫూర్తి నింపారు. నేరుగా పంచాయతీలకు విరాళం ఇవ్వవచ్చని తెలిసి నా వంతుగా రూ.3 లక్షలు అందించాను అన్నారు.

## అమ్మ దయతో ప్రాణ రక్షణ - రూ.8లక్షల విరాళమందించిన దాత



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 21, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ దయతోనే తాను ప్రాణాలతో వున్నానని సికింద్రాబాద్‌కు చెందిన బొర్రా నిరంజన్ అన్నారు. శుక్రవారం ఆయన దుర్గమ్మ ఆలయానికి చేరుకుని రు.8లక్షల చెక్కును ఈఓ కెఎస్ రామారావుకు అందించారు. ఇటీవల జరిగిన ట్రైన్ యాక్సిడెంట్‌కు గురై ప్రాణాపాయస్థితి నుండి మామూలు స్థితికి చేరుకున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన అందించిన చెక్కు శ్రీ అమ్మవారి ఆలయ స్వర్ణతాపడం పనులకు వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా దాతకు, ఆయన కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# లేదాళ్ల రాజేశ్వర రావుకు విమలాశాంతి కవితా పురస్కారం



లేదాళ్ల రాజేశ్వర రావు

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** రెండు తెలుగు రాష్ట్రాల సాహిత్య లోకంలో ప్రతిష్టాత్మకమైన విమలా శాంతి కవితా పురస్కారం-2024ను న్యాయ నిర్ణేతల నిర్ణయం మేరకు ఈ సంవత్సరం అమ్మకు ఓ జత చెప్పులు కొనాలి అనే కవితా సంపుటి రచయిత, మంచిర్యాల జిల్లా లక్షటిపల్లి గ్రామ వాస్తవ్యుడు లేదాళ్ల రాజేశ్వరరావును ప్రకటిస్తున్నాం అని అనంతపురానికి చెందిన విమల శాంతి సాహిత్య సేవా సమితి అధ్యక్ష కార్యదర్శిలు శాంతి నారాయణ, ఉప్పరపాటి వెంకటేశులు ఒక ప్రకటనలో తెలియజేశారు. విమలా శాంతి సాహిత్య పురస్కార వ్యవస్థాపకురాలు విమల వర్ధంతి రోజు అయిన ఈ ఏడాది అక్టోబర్ 20వ తేది అనంతపురంలో జరిగే సాహిత్య సభలో ఇందుకు సంబంధించి పురస్కారంతోపాటు రూ.10వేలు నగదును అందజేసి, పురస్కార గ్రహీతను ఘనంగా సత్కరిస్తామని వారు తెలియజేశ్వారు. న్యాయ నిర్ణేతలైన ఆచార్య చల్లాపల్లి స్వరూపరాణి(కోస్తా), బెల్లంకొండ ప్రసేన్( తెలంగాణ), తూముచెర్లరాజారాం(రాయలసీమ) వారు ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ తల తీసుకురావాలనడం గర్హనీయం

## బిజెపి వారు హిందూ తాలిబన్‌గా వ్యవహరిస్తున్నారు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. దేశంలోని మత పరిస్థితులపై వ్యాఖ్యలు చేసినందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తల తీసుకురావాలని బీజేపీ నాయకులు పిలుపునివ్వడం గర్హనీయమన్నారు. తలలు తీసుకువచ్చే సంస్కృతి ఎవరిదో బీజేపీ సమాధానం చెప్పాలని కూనంనేని డిమాండ్ చేశారు. హిందూమతం పేరుతో అరాచకాలు సృష్టిస్తున్న బీజేపీ వారు నిజంగా హిందూ తాలిబన్లని విమర్శించారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూం భవన్‌లో పార్టీ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్ బాలమల్లేష్, కలవేణ శంకర్, ఎం బాలనరసింహలతో కలిసి కూనంనేని సాంబశివరావు శనివారం మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ తప్పు చేసి ఉంటే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి తప్ప .. అలా చేయకుండా సాక్షాత్తు కేంద్ర మంత్రే రాహుల్ గాంధీ టెర్రరిస్టు అని ముద్ర వేస్తున్నారని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు.

### తెలుగు విశ్వవిద్యాయానికి సురవరం పేరు హర్షణీయం గోల్కొండ సాహితీ సమితి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రముఖ రచయిత, సాహితీవేత్త సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు నామకరణ చేయాలని కేబినేట్ నిర్ణయించడం పట్ల గోల్కొండ సాహితీ సమితి హర్షం వ్యక్తం చేసింది. సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర క్యాభినేట్ మంత్రు లకు సమితి ధన్యవాదాలు తెలిపింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురవరం ప్రతాప్‌రెడ్డి కుమారుడు సురవరం కృష్ణవర్ధన్, ప్రతినిధులు, సాహితీ వేత్తలు ఘంటా మనోహర్‌రెడ్డి, రామకృష్ణచంద్రమౌళి, మేక రవీందర్, బడె సాహెబ్, రఘుశ్రీ, సంపంగి నర్సింగ్ తదితరులు మాట్లాడారు.

# రాహుల్‌పై వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన

## చర్యలు తీసుకోవడంలో ప్రధాని మోడీ విఫలం: ఖర్గే



**జమ్ము, సెప్టెంబరు 21:** తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి ఎదురవుతున్న హెచ్చరికలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన చేపడుతున్నట్లు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వెల్లడించారు. తమ నాయకుడిపై అవమానకర వ్యాఖ్యలుచేసిన బిజెపి నాయకులపై చర్యలు తీసుకోవడంలో కూడా ప్రధాని మోడీ విఫలం అయ్యారని బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపిలు, మొత్తం మా నేతల నాలుకలు కోసేస్తామని చెపుతున్నారని నిజాలు మాట్లాడినందుకుగాను రాహుల్ దాడులకు లోనవుతున్నారని రాహుల్‌పై ఒక విద్వేషపూరిత వాతావరణం ఏర్పాటు చేసారని, ఇదే గతంలో ఆయన నాయనమ్మ ఇందిరాగాంధీపైనా చేసారని ఖర్గే అన్నారు. జమ్ములో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఇలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నా ప్రధాని మోడీ మౌనంగా వీక్షిస్తున్నారని, ఎందుకంటే వారంటే ఆయనకు భయమని ఖర్గే ఎద్దేవా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకుగాను జమ్ముకు చేరుకున్న ఖర్గే రాహుల్‌గాంధీని ఉగ్రవాది అని జాతి వ్యతిరేకి అని ముద్రలు వేస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ కూడా ఇలాంటి ప్రకటనలను ప్రోత్సహిస్తున్నారన్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎవరు కాంగ్రెస్ పార్టీని, నాయకులను భయపెట్టాలని చూసినా మేం బెదిరిపోమని మమ్మల్ని భయపెట్టేవారంతా కూడా ఇళ్లలో కూర్చుని ప్రకటనలు చేసేవారేనని, స్వాతంత్ర్యపోరాటంలో ఇళ్లకే పరిమితం అయినవారేనని అన్నారు. గాంధీ కుటుంబానికి త్యాగాల చరిత్ర ఉందని దేశ ప్రజలకు ఇపుడు మీరేం చేసారో చెప్పండని ఖర్గే నిప్పులు చెరిగారు. మహాత్మాగాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలు తమ ప్రాణాలనే దేశం కోసం అర్పించారని, ఇపుడు ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు మా నాయకుల నాలుకలు కోస్తామని చెపుతున్నారని, రాహుల్‌ను ఉగ్రవాది అని దేశ వ్యతిరేకి అని భీరాలు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇలాంటి వాతావరణాన్ని ఎంత మాత్రం ఉపేక్షించబోమని దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ బిజెపిల విషపూరిత దృక్పథాన్ని స్పష్టం చేస్తామన్నారు. జమ్ముకాశ్మీర్ ను పరిరక్షించేందుకు తక్షణమే వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అదే మన ప్రథమ కర్తవ్యమన్నారు. విద్వేషంతోపాటు అబద్దాలు ప్రచారం చేయడంలో ఆపార్టీ ఆరితేరిపోయిందని అన్నారు. అన్ని హామీలు జుమ్లా అని తేలిపోయిందని, అయితే మేం మాత్రం అధికారిలోకి వచ్చినప్పటినుంచి హామీలు అమలుచేస్తూనే ఉన్నామన్నారు. జమ్ముకాశ్మీర్‌లో అధికారంలోకి రాగానే ఈప్రాంతానికి రాష్ట్రహోదా ఇస్తామని హెల్త్‌కేర్ సౌకర్యాలు, ఒబిసిలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని, మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజి అమలు చేసి కాశ్మీరీ పండిట్‌లను తిరిగి రప్పిస్తామని అన్నారు. తన పదేళ్ల కాలంలో బిజెపి ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలం అయిందని, ఇపుడు మళ్లీ జమ్ముకాశ్మీర్ యువతను మోసం చేస్తోందని మోసపూరిత హామీలిస్తోందని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో నిరుద్యోగితి రేటు 35శాతంగా ఉందన్నారు. గత పదేళ్లలో ఎంతో కాలం ఇచ్చారని, లెఫ్టినెంట్ గవర్నర్‌కు విశేషాధికారాలు ఇచ్చారని అయినా కూడా ఉద్యోగాల భర్తీలో ఎప్పుడూ నిరాశనే మిగిల్చారని అన్నారు. ఎన్‌సీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చినవెంటనే లక్ష ఉద్యోగాల భర్తీకిచర్యలు చేపడతామన్నారు. తమ హయాంలో శాంతి, సామరస్యం, అభివృద్ధి నెలకొన్నదని చెప్పడం అతిపెద్ద అవాస్తవాలని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే రైల్వే, హైవే ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయన్నారు. జమ్ముకాశ్మీర్‌లో వారు కొత్తగా చేసిందేమిటో చెప్పాలన్నారు. కల్లబొల్లి హామీలను ప్రచారంచేస్తూ ప్రధానిమోడీ, అమిత్‌షాలు ఓట్లు పొందాలని భావిస్తున్నారన్నారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని ఖర్గే స్పష్టం చేసారు.

# అమెరికాలో మోడీ ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** అమెరికాలోని న్యూయార్క్‌లో సెప్టెంబర్ 22న మోడీ, యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ వెంట్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఇండో, అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఎ పేర్కొంది. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలిజియం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి దాదాపు 14 వేల మంది హాజరవనుండగా, పెద్ద సంఖ్యలో సెలబ్రిటీలు రానున్నారని సమాచారం. 500 మంది కళాకారులు, 350మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిథ్యంవహించనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు. ఈ ఈవెంట్‌లో 'ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్' నిర్వహించున్నామని ఈవెంట్ కీలక నిర్వాహకుడు సుహాగ్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమం కోసం రెండు వేదికలు ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్,స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. మరో వేదికపై 117 మంది కళాకారుల విశిష్ట ప్రదర్శనలతో కొలీజియంలోకి ప్రవేశించిన వారిని అలరిస్తారని తెలిపారు. 30కి పైగా శాస్త్రీయ, జానపద, ఆధునిక ఫ్యూజన్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 2014లో మోడీ న్యూయార్క్‌లో జరిగిన భారీ కమ్యూనిటీ సమావేశానికి హాజరయ్యారు.

ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2019 లో టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో ఎన్ఆర్‌జి స్టేడియంలో జరిగిన మెగా కమ్యూనిటీ ఈవెంట్‌లో పాల్గొని ప్రసంగించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిలిటెంట్ల బంద్‌తో ఇంఫాల్ లోయలో జనజీవనం అస్తవ్యస్తం

**ఇంపాల్, సెప్టెంబరు 21:** మణిపూర్‌లోని ఇంపాల్ లోయ జిల్లాల్లో 18 గంటల బంద్‌కు పిలుపు ఇవ్వడంతో సాధారణ జనజీవనానికి అంతరాయం కలిగింది. మార్కెట్లు, రద్దీరోడ్లలోని వాణిజ్యసంస్థలు, బ్యాంకులు ఈ ఐదు జిల్లాల్లోను మూసివేసారు. ఆర్టీసీ వాహనాలు కూడా నిఇచిపోయాయి. కుకీ మిలిటెంట్లు బంద్‌కు పిలుపు ఇవ్వడం ఇందుకు కారణం నేషనల్ రివల్యూషనరీ ఫ్రంట్ ఆఫ్ మణిపూర్ శనివారంనుంచి బంద్‌కు పిలుపునిచ్చింది. కొన్ని ప్రైవేటు వాహనాలు మాత్రమే రోడ్లపై కనిపించాయి. అత్యవసర సర్వీసులను బంద్‌నుంచి మినహాయించారు. కొండ ప్రాంత జిల్లాల్లో సాధారణ జీవితానికి పూర్తిగా అంతరాయం కలిగింది. ఎన్ఆర్ఎఫ్ఎం ఈరోజున విలీనానికి జరిగిన ఒప్పందంపైసంతకాలుచేసిన రోజు కావడంతో బంద్ పిలుపునిచ్చింది. 1949లో మణిపూర్ రాజు మహారాజా బోధ్‌చంద్ర,భారత ప్రభుత్వాల మధ్య విలీన ఒప్పందం జరిగింది. అప్పటివరకూ రాజులపాలనలో ఉన్న మణిపూర్ భారత ప్రభుత్వంలో అంతర్భాగం అయింది. 1949 అక్టోబరు 15నుంచి అధికారికంగా భారత ప్రభుత్వ అంతర్భాగంగాను భారత్‌లో ఒక రాష్ట్రంగాను ఆవిర్భవించింది.

# అత్యవసర విధులకు హాజరైన జూనియర్ డాక్టర్లు




**కోల్‌కత్తా, సెప్టెంబరు 21:** నగరంలో గత 42 రోజులుగా నిరవధిక ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు శనివారం అత్యవసర విధుల్లోకి చేరారు. వివిధ ప్రభుత్వరంగ ఆసుపత్రుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విధులకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనలో న్యాయంజరగాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మెను నిర్వహించిన సంగతి తెలిసిందే. కేవలం ఔట్‌పేషెంట్ డిపార్టుమెంట్ మినహా ఇతర అత్యవసర సర్వీసులన్నింటిలోనూ జూనియర్ డాక్టర్లు విధులకు హాజరయ్యారు. మేం విధులకు శనివారంనుంచి హాజరవుతునానమని, మా సహచరులు వారివారివిభాగాలకు కూడా వస్తున్నారని అయితే కేవలం అత్యవసర సర్వీసులకు మాత్రమేనని, ఒపిడిలకు కాదని అన్నారు. ఇది కేవలం పాక్షికంగా విధులను పునరుద్ధరించడం మాత్రమేనని అంకిత్ మెహతో అనే వైద్యుడు తెలిపారు. మా ఇతర సహచరులు ఇప్పటికే వరదపీడిత జిల్లాలకు వెళ్లారని, రాష్ట్రంలో వారు వరదపీడిత ప్రాంతాల్లో అభయ క్లినిక్‌లను ప్రారంభించారని, ప్రజారోగ్యంపై వారికున్న శ్రద్ధ అవగతం అవుతుందని నిరసనలు కొనసాగినా కూడా తమ డాక్టర్లు అభయా క్లినిక్‌ల్లో పాల్గొన్నారని గుర్తుచేసారు. మరో వారం రోజులపాటు ఇక వేచి ఉండలేమని తమ డిమాండ్లను భర్తీచేయనిపక్షంలో మలివిడత విధులకు హాజరుకాకుండా నిరసన తెలుపు తామని అన్నారు. ఆరోగ్యశాఖ కార్యదర్శిని వెంటనే తొలగించాలని కోరారు. వైద్యులు ఆగస్టు 9వ తేదీనుంచి నిరవధిక ఆందోళనకు దిగిన అంశం తెలిసిందే. మృతి చెందిన వైద్యురాలికి న్యాయం జరగాలంటే కీలకమైన అధికారులను వారి పోస్టులనుంచి తొలగించాలని డిమాండ్ చేసారు. ఈకేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ ఇప్పటికే పలువురిని అరెస్టుచేసింది. వారిలో మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ కూడా ఉన్నారు. అంతే కాకుండా ఆయనపై ఆసుపత్రి అవకతవకలపైనా దర్యాప్తులు చేపట్టారు.

# దౌత్యకార్యాలయం అధికారి అనుమానాస్పద మృతి



**వాషింగ్టన్‌డిసి,సెప్టెంబరు 21:** భారత దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్న అధికారి ఒకరు అనుమానాస్పది స్థితిలో కార్యాలయ ఆవరణ లోనే మృతిచెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈనెల 18వ తేదీ ఈ సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి అనుమానాస్పద మృతి చెందిందని దౌత్యకార్యాలయం కూడా ధృవీకరిస్తూ ప్రకటన జారీచేసింది. స్థానిక పోలీసులు, సీక్రెట్ సర్వీసులు ఇందుకు సంబంధించి దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటించారు. దౌత్యకార్యాలయంలో ఒక అధికారి అనుమానాస్పదంగా మృతిచెందడం విచారకరమని ఈనెల 18వ తేదీ జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు ప్రకటనలో వివరించింది. అలాగే మృతిచెందిన అధికారి భౌతికకాయాన్ని వెను వెంటనే భారత్‌కు పంపించే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు వెల్లడించింది. కాగా దౌత్య అధికారి మృతికి సంబంధించి వివిధ కోణాల్లో దర్యాప్తు జరుగుతున్నదని ఎంబసీ ప్రకటించింది. దర్యాప్తు సంస్థలకు అన్నివిధాల సహకరిస్తున్నట్లు కూడా ఎంబసీ ప్రకటించింది. కుటుంబ గౌరవాన్ని పరిగణనలోనికి తీసుకుని అదనపు వివరాలు ఇవ్వలేకపోతున్నామని దర్యాప్తు పూర్తి అయిన తర్వాత తెలుస్తాయని అన్నారు. దౌత్య అధికారి మరణానికి దారితీసిన పరిస్థితులపై ముందు దర్యాప్తు కొనసాగుతున్నదని చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో దౌత్య అధికారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని కూడా ఎంబసీ ప్రకటనలో వివరించింది.

## అమెరికాలో శాశ్వత నివాసితులకు శుభవార్త

# గ్రీన్‌కార్డుల రెన్యువల్ గడువు మూడేళ్లకు పెంపు




**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** అమెరికాలో శాశ్వత నివాసం పొందుతున్న గ్రీన్‌కార్డుదారులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పర్మనెంట్ రెసిడెంట్ కార్డుల (గ్రీన్‌కార్డు) చెల్లుబాటు కాలాన్ని మరింత పొడిగించింది. గతంలో గ్రీన్‌కార్డు గడువు తీరనప్పటికీ మరో 24 నెలలపాటు దాని వ్యాలిడిటీ పొడిగించేవారు. ఇప్పుడు దీన్ని 36 నెలలకు పెంచినట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ (యుఎస్‌సిఐఎస్) వెల్లడించింది. దీంతో గ్రీన్‌కార్డు రెన్యువల్ కోసం ప్రయత్నిస్తున్న వారికి ఊరట లభించినట్లయింది. సాధారణంగా అమెరికాలో గ్రీన్‌కార్డులు పొందినవారు ప్రతీ పదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలి. ఇందుకోసం కార్డు గడువు తీరిపోయే కాలానికి ఆరు నెలల ముందే ఐ-90 ఫామ్‌ను సమర్పించాలి. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి వ్యాలిడిటీని 24 నెలలు పొడిగిస్తూ రిసీట్ నోటీసు ఇస్తారు. దీంతో గ్రీన్‌కార్డు గడువు తీరిపోయినా ఈ నోటీసుతో వారికి చట్టబద్ధమైన నివాస హోదా కొనసాగుతుంది. కొత్త కార్డు జారీ అయ్యే వరకు ఉద్యోగాలు, ప్రయాణాల సమయంలో వారు దాన్ని లీగల్ స్టేటస్ ప్రూఫ్‌గా వినియోగించుకోవచ్చు. తాజాగా ఈ గ్రీన్‌కార్డు అదనపు వ్యాలిడిటీని 36 నెలలకు పెంచుతూ అమెరికా నిర్ణయతం తీసుకుంది. దీంతో కొత్త కార్డుల కోసం వేచిచూసే వారు మరింతకాలం చట్టబద్ధంగా శాశ్వత నివాస హోదాను కొనసాగించేందుకు వీలు లభించినట్లవుతుంది. అయితే, కండిషనల్ రెసిడెన్సీ తీసుకునేవారి గ్రీన్‌కార్డుల గడువు రెండేళ్లపాటే ఉంటుంది. వీరికి తాజా పొడిగింపు వర్తించదు. వీరు ముందు నివాస హోదాపై ఉన్న కండీషన్స్ తొలగించుకునేందుకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. కార్డు గడువు వీరే 90 రోజుల్లోపు దీన్ని చేసుకోవాలి. దరఖాస్తు అనుమతి పొందితే వారికి 10 యేళ్ల కాలానికి గ్రీన్‌కార్డు లభిస్తుంది.

# లెబనాన్‌లో ఇజ్రాయెల్ వరుస దాడులు.. హెజ్బుల్లా మరో కీలక కమాండర్ మృతి



**బీరూట్, సెప్టెంబరు 21:** హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ వరుస దాడులతో విరుచుకుపడుతోంది. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో కనీసం 31 మంది మృతి చెందారు. వారిలో మరో సీనియర్ కమాండర్ ఉన్నాడని తాజాగా హెజ్‌బొల్లా వెల్లడించింది. గత అక్టోబరు నుంచి ఈ యేడాది ప్రారంభం వరకు హెజ్‌బొల్లా ప్రత్యేక దళం రద్వాన్‌కు సంబంధించిన మిలిటరీ కార్యకలాపాలను పర్యవేక్షించిన అహ్మద్ మహ్మద్ వాహ్బి.. ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినట్లు హెజ్‌బొల్లా తెలిపింది. మంగళ, బుధ వారాల్లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్లలో హెజ్‌బొల్లా శ్రేణుల్లో వణుకు పుట్టించిన ఇజ్రాయెల్ శుక్రవారం క్షిపణులతో విరుచుకుపడింది. మృతుల్లో హెజ్‌బొల్లా నం.2 నేత ఇబ్రహీం అకిల్ ఉన్నాడని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం చెప్పింది. అకీల్‌పై అమెరికా 80ల్లోనే ఆంక్షలు విధించింది. 1983లో బీరూట్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై జరిగిన బాంబు దాడిలో ఈ సైనిక కమాండర్ కీలక పాత్ర పోషించారు. అకీల్ ఆచూకీ తెలిపితే 7 మిలియన్ డాలర్లిస్తామని కూడా అగ్రరాజ్యం ప్రకటించింది. ఇప్పుడు అకీల్ హతమైన దహియా ప్రాంతంలోనే హెజ్‌బొల్లా సీనియర్ ఝుక్రను జూలైలో ఇజ్రాయెల్ మట్టుబెట్టడం గమనార్హం. అకీల్ మృతిని హెజ్‌బొల్లా ధ్రువీకరించలేదు.

# చివరి నిమిషంలో ప్రశ్నపత్రం ఎందుకు మార్చారు?



## ఎన్‌బిఇ, కేంద్రాన్ని సంజాయిషీ కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** జాతీయ స్థాయిలో పరీక్షలునిర్వహించే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామ్స్ చివరినిమిషంలో పరీక్షల ప్యాటరన్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. నీట్ పరీక్షలకు సంబంధించి జరుగుతున్న చివరినిమిషం మార్పులు అంత అవసరమా ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని కోరింది. ఈ చర్యలు ఎంతో అసహజమని చీఫ్‌జస్టిస్ చంద్ర చూడ్‌తో కూడిన సుప్రీంబెంచ్ అసహనం వ్యక్తంచేసింది. బెంచ్‌పై ఇతర న్యాయమూర్తులు జెబిపార్డీవాలా, మనోజ్ మిశ్రాలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. నీట్ 2021 పిజి పరీక్షల్లో పారదర్శకత లోపించిందని, స్కోర్‌బోర్డులు ట్యాలీలో జరిగిన లోపాలపై విచారణపిటిషన్ ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది.కాగా గత ఆగస్టునెల 11వ తేదీ నిర్వహించిన నీట్‌పిజి పత్రం నమూనాకు చివరినిమిషంలో మార్పులు ఎందుకు చేసారని ధనుమాడింది. ఇందుపై మీ వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, జాతీయ పరీక్షల మండలిని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది. పరీక్ష తేదీకి కేవలం మూడు రోజుల ముందు ప్రశ్నపత్రాన్ని రెండు విభాగాలుగా చేసారని పిటిషనర్ల న్యాయవాది అన్నారు. ప్రశ్నాపత్రాన్ని రూపొందించడంపై సరైన మార్గదర్శకాలు లేవని ఆరోపించారు.

# ఆ కుటుంబాలే జమ్ముకశ్మీర్‌లో హింసను రెచ్చగొట్టాయి

## కేంద్ర మంత్రి అమిత్ షా ఆగ్రహం



**శ్రీనగర్, సెప్టెంబర్ 21:** జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జమ్మూలో మూడు కుటుంబాలు హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నో ఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. 1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతి యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు అని అమిత్ షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌ట్యాప్‌లు పట్టుకునే చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోడీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయి అని షా అన్నారు.



## ఔషధాల కొనుగోళ్లలో లోపాలు..

# వెలుగులోకి సందీప్ ఘోష్ మరిన్ని మోసాలు

**కోల్‌కతా, సెప్టెంబర్ 21:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలు హత్యాచారానికి గురైన ఆర్జీకర్ మెడికల్ కళాశాల అవినీతి పుట్టగా మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కళాశాల ఆర్థిక అవకతవకలపై సిబిఐ చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ అవినీతి అంతా ఇంతా కాదని తెలుస్తోంది. ఆయన హయాంలో ఆర్జీకర్ ఆసుపత్రి ఔషధాల కొనుగోళ్లలో అనేక లోపాలను గుర్తించింది. రోగులకు ఇచ్చే మందుల కొనుగోలు ఇష్టారాజ్యంగా చేశారని సిబిఐ ఆరోపించింది. బయటి ఏజెన్సీల నుంచి ఔషధాల కొనుగోలు జరిగినట్లు వెల్లడించింది. బిడ్డర్లను సాంకేతిక మూల్యాంకనం చేయడం వంటి కీలకమైన ప్రక్రియను విస్మరించినట్లు ఆరోపించింది.

# జపాన్‌లో భారీ వర్షబీభత్సం..

## వరద ముప్పపై అత్యవసర హెచ్చరిక



**టోక్యో, సెప్టెంబరు 21:** ఈ యేడాది ఆరంభంలో సంభవించిన భారీ భూకంపం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జపాన్‌పై మరోసారి ప్రకృతి ప్రకోపం చూపిస్తోంది. గత కొన్ని రోజులుగా అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడటంతోపాటు నదులు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. మధ్య జపాన్‌లోని నాలుగు నగరాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తున్నాయి. ఇషికావా ప్రాంతంలో కనీసం 12 నదులు నీటిమట్టాన్ని దాటి ప్రమదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల కారణంగా కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడి ప్రమాదాలు సంభవించాయి. వేలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రానున్న 24 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ చేసింది. అధికారుల ఆదేశాలతో వాజిమా నగరంలో 18వేల మంది, సుజులో 12వేల మంది, నిగాటాలో 16 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఈ యేడాది నూతన సంవత్సరం రోజునే జపాన్‌లో 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం విదితమే. దాని కారణంగా 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ భూకంపానికి నోటో ద్వీపకల్పంలోని వాజిమా, సుజు నగరాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ ప్రాంతాల్లో వందలాది భవనాలు నేలకూలాయి.

# పని విధానాలపై పోరాడుతా.. యర్నెస్ట్ ఉద్యోగి మరణంపై రాహుల్ ఆందోళన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** పని ఒత్తిడి కారణంగా యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియాలో పనిచేస్తున్న 26 ఏళ్ల చార్టర్డ్ అకౌంటెంట్ అన్నా సెబాస్టియన్ మృతిచెందిన ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ శనివారం బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. పని విధానాలను మెరుగుపర్చే అంశంపై తాను పోరాడుతానని వారికి హామీ ఇచ్చారు. కేరళలోని కోచిలో గల అన్నా సెబాస్టియన్ నివాసానికి నేడు ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ వెళ్లారు. అక్కడి నుంచి ఆయన రాహుల్‌గాంధీకి వీడియోకాల్ చేయగా బాధి తురాలి తల్లి దండ్రులను కాంగ్రెస్ నేత పరామర్శించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు ఆఫీసుల్లో పని పరిస్థితులు మెరుగు పడాలని గళమెత్తడాన్ని అభినందించారు. కోట్లాది మంది వృత్తి నిపుణుల ప్రయోజనాల కోసం వారు ధైర్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఈ అంశంపై తాను కూడా శాయశక్తులా పోరాడుతానని హామీ ఇచ్చారు. అంతేగాక అన్నా జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా వృత్తి నిపుణుల కోసం ఓ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎఐపిసి చైర్మన్‌కు రాహుల్ సూచించారు. ఆయన సూచన మేరకు పనిఒత్తిడి, వర్క్ కల్చర్‌కు సంబంధించిన సమస్యలను తెలుసు కోవడం కోసం త్వరలోనే ఓ హెల్ప్‌లైన్ నం బరును ఏర్పాటు చేయనున్నట్లు ఎఐపిసి ఓ ప్రకట నలో వెల్లడించింది. ఇదిలా ఉండగా అన్నా సెబాస్టియన్ తండ్రితో కాంగ్రెస్ ఎంపి శశథరూర్ కూడా మాట్లాడిన సంగతి తెలిసిందే. పని ప్రదేశాల్లో మానవ హక్కులను అడ్డుకోకూడదని ఆయన అన్నారు. వారానికి 40 గంటలకు మించి పని ఉండకూడదని, ఇందుకోసం పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కోచికి చెందిన అన్నా సెబాస్టియన్ ఈ యేడాది జులై 20న మరణించారు. పుణె లోని సంస్థ కార్యాలయంలో విధుల్లో ఉండగా అస్వస్థతకు గురవడంతో తోటి ఉద్యోగులు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారు. పని ఒత్తిడే ఆమె మరణానికి కారణమంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు అన్నా సెబాస్టియన్ తల్లి అనితా ఇటీవల ఈవై ఇండియా హెడ్‌కు రాసిన లేఖతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో ఇది కాస్త చర్చనీయాంశమైంది. దీనిపై స్పందిం చిన కేంద్రం విచారణ జరుపుతామని హామీ ఇచ్చింది.

# మణిపూర్ మంత్రి పిఎ కిడ్నాప్, విడుదల

**ఇంపాల్, సెప్టెంబరు 21:** మణిపూర్‌మంత్రి లీషాంగ్‌థెమ్ సుసీంద్రోవద్ద వ్యక్తిగత సహాయకుడుగా పనిచేస్తున్న సోమరేంద్రోను కిడ్నాప్ చేసిన దుండగులు హింసించి చివరకు వదిలిపెట్టారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఇంపాల్ వెస్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలో వదిలిపెట్టి వెళ్లిపోయారు.



విడుదలకు ముందు కిడ్నాపర్లు మంత్రి పిఎను తీవ్రంగా హింసిచారని తేలింది. ప్రాథమికంగా ఇంఫాల్‌లో చికిత్సలుచేసిన తర్వాత మరింత అధునాతన చికిత్సలు అందించేందుకుగాను ఢిల్లీకి తరలించారు. ముందురోజే సోమరేంద్రోను కొందరు ఆగంతకులు కిడ్నాప్ చేసారు.

# ఎయిర్ చీఫ్ మార్షల్‌గా అమర్‌ప్రీత్ సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** త్రివిధ దళాల్లో కీలకమైన వాయుసేనకు కొత్త అధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్ నియమితుల య్యారు. ప్రస్తుతం ఆయన వైస్ ఛీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. ఎయిర్‌చీఫ్ మార్షల్ వివేక్‌రామ్‌చౌదరి ఈనెల 30వ తేదీ పదవినుంచి దిగిపోతుండటంతో కొత్త ఎయిర్‌మార్షల్, చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్‌గా అమర్‌ప్రీత్‌సింగ్ వ్యవహరిస్తారు. 1964 అక్టోబరు 27వ తేదీ జన్మించిన అమర్‌ప్రీత్‌సింగ్ 1984నుంచి వాయుసేనలో చేరారు. యుద్ధవిమాన పైలట్‌గా ఆయన కెరీర్‌ప్రారంభించారు. 40 ఏళ్లపాటుకొనసాగిన ఆయన వాయుసేన సర్వీసులో భిన్న విభాగాలను ఆయన పర్యవేక్షించారు. నేషనల్ డిఫెన్స్ అకాడమి పూర్వ విద్యార్థి అయిన అమర్‌ప్రీత్ అర్హతపొందిన సుశిక్షితుడయిన ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా పనిచేసారు. ప్రయోగాలు, పరీక్షలకు పైలట్‌గా వ్యవహరించి సుమారు ఐదువేల గంటల ఫ్లయింగ్ అనుభవం సాధించారు. ఫిక్సెడ్, రోటరీవింగ్ విమానాలు నడిపిన అనుభవం కూడా అమర్‌ప్రీత్ సొంతం. మిగ్29 అప్‌గ్రేడ్‌ప్రాజెక్టుటీమ్‌ను మాస్కోలో పర్యవేక్షించారు. ఫ్లైట్ టెస్ట్ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్‌గా నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌లో పనిచేసారు. తేలికపాటి యుద్ధవిమానం తేజాలను ఫ్లయింగ్‌టెస్ట్ కూడాచేసారు. ఎయిర్ డిఫెన్స్ కమాండర్‌గా వాయవ్య కమాండ్‌లో పనిచేసారు. తూర్పు ఎయిర్‌కమాండ్‌లోసీనియర్ ఎయిర్‌స్టాఫ్ అధికారిగాను, వైస్‌చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్‌కు వచ్చే ముందు సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌ఛీఫ్‌గా కూడా వ్యవహరించారు.

# ఎఎన్‌ఆర్ 100 ఫిల్మ్ ఫెస్టివల్



నట సామ్రాట్, పద్మవిభూషణ్ శ్రీ అక్కినేని నాగేశ్వరావు శత జయంతి సందర్భంగా, ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ ఎన్ఎఫ్‌డిసి - నేషనల్ ఫిల్మ్ అర్కైవ్ ఆఫ్ ఇండియాతోకలిసి ఎఎన్‌ఆర్ -100కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' ఫిల్మ్ ఫెస్టివల్‌ని నిర్వహిస్తోంది. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా ఈ 10మాస్టర్ పీస్ మూవీ ప్రింట్‌లను 4కెలో పునరుద్ధరించడానికి చొరవ తీసుకున్నాయి. అద్భుతమైన క్యాసిక్స్‌ని ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలని అక్కినేని కుటుంబం ఘనంగా నిర్వహించింది. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని అక్కినేని విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఇరు రాష్ట్రాలలోని అక్కినేని అభిమానులు అన్నపూర్ణ స్టూడియోస్‌కి తరలివచ్చి అక్కినేని అంజలి ఘటించారు. అక్కినేని కుటుంబ సభ్యులు అభిమానులతో కలిసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా 600 వందల మంది అభిమానులకు బట్టలు బహుకరించారు. ప్రెస్‌మీట్‌లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాన్నగారు నవ్వుతూ మాకు జీవితాన్ని నేర్పించారు. అందుకే ఆయన పేరు తలచుకుంటే నవ్వుతూనే వుంటాం. శివేంద్రకి థాంక్. వాళ్లు చేసిన బ్లాక్ అండ్ వైట్ ప్రింట్స్ అద్భుతంగా వున్నాయి. గోవా ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నాన్నగారి పేరు మీద ఒక చాప్టర్ చేస్తున్నారు. ఈ విషయంలో చాలా హ్యాపీ గా వుంది. పోస్ట్‌మాస్టర్ జనరల్ బీఎస్‌రెడ్డికి థాంక్‌యూ. ఈ వేడుకకి వచ్చిన వచ్చి అందరికీ పేరు పేరున థాంక్‌యూ సోమచ్. శత జయంతి పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లోని అభిమానులు రక్తదానం, అన్నదానం లాంటి మంచి కార్యక్రమాలు చేశారు. వారిందరికీ థాంక్‌యూ వెరీమచ్. ప్రతి రెండేళ్లకు ఎఎన్‌ఆర్ అవార్డ్ ఇస్తున్నాం ఈ ఏడాది చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ విషయం చెప్పగానే చాలా ఎమోషన్ హాగ్ చేసుకొని ఎఎన్‌ఆర్ శత జయంతి ఏడాదిలో ఇవ్వడం చాలా ఆనందంగా వుందని చెప్పారు. దీనికంటే పెద్ద అవార్డ్ లేదని అన్నారు. అమితాబ్‌బచ్చన్ ఈ అవార్డ్‌ను ప్రధానం చేస్తారు అక్టోబరు 28న ఈ ఫంక్షన్ చేస్తున్నాం అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మురళీమోహన్ మాట్లాడుతూ, అక్కినేని శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన అక్కినేని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను చిన్నప్పటి నుంచి అక్కినేని అభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం నా అదృష్టం. నాగేశ్వరావు గొప్ప అంకితభావం కలిగి నటీనటులు వారి బ్యానర్‌లో నిర్మించిన తొలిసినిమాలో నేను నటించడం గొప్ప అదృష్టం. హైదరాబాద్‌ని తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కింది. ఆయన మనతో వుంటారు అందరికీ ధన్యవాదాలని అన్నారు. వెంకట్ అక్కినేని మాట్లాడుతూ, నాన్న శత జయంతి రోజు పోస్టర్ స్టాప్ రిలీజ్ చేసింది. బాపు ఆఫొటో గీశారు. దాంటో నాన్నగారి లక్షణాలు అన్నీ కలిపి వుంటాయి. ఆ స్టాప్ రిలీజ్ చేసినందుకు ధన్యవాదాలు. క్యాబినెట్ మినిస్టర్ జ్యోతిరాదిత్య సింధియా, చంద్రశేఖర్ ఈ రోజు రిలీజ్‌చేయాలని ప్లాన్ చేశారు వారికి ధన్యవాదాలు తెలిపారు. శివేంద్ర సింగ్ దుంగార్పూర్ మాట్లాడుతూ. ఈ గొప్ప అవకాశం ఇచ్చిన నాగార్జున ఆయన కుటుంబానికి ధన్యవాదాలు. ఈ ఫెస్టివల్ ఈదేశంలోని 31 సిటీలో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. ఇదొక హిస్టారికల్ డే.

## 'ప్రొడక్షన్ నం.27' పూజా కార్యక్రమాలు..

ఒకవైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజాగా మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించింది. ప్రతిభావంతుడైన యువ నటుడు అశోక్ గల్లా కథానాయకుడిగా ప్రొడక్షన్ నం.27 చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. సినీ ప్రముఖుల సమక్షంలో చిత్ర ప్రారంభోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. నమ్రత ఘట్టమనేని ఫస్ట్ క్లాప్ ఇవ్వగా, పద్మ గల్లా, మంజుల స్వరూప్ తమ చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందచేశారు. చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ చిత్ర బృందానికి అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అశోక్ గల్లాతో పాటు మ్యాడ్ ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ, కోట బొమ్మాళి పి.ఎస్ ఫేమ్ రాహుల్ విజయ్, శివాత్మిక ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అమెరికా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి యువ దర్శకుడు ఉద్భవ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ నెలాకరు నుంచి చిత్ర బృందం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రంలో కడుపుబ్బా నవ్వించే హాస్యంతో పాటు, హృదయాన్ని హత్తుకునే డ్రామా ఉంటుందని, ఈ చిత్రం ప్రేక్షకులను ఎంత



గానో ఆకట్టుకుంటుందని నిర్మాతలు తెలిపారు. ప్రతిభ గల ఛాయాగ్రాహకుడు భరద్వాజ్ ఆర్ కెమెరా బాధ్యతలు నిర్వహించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

## ఇంట్రెస్టింగ్ టైటిల్ 'ఫ్లాష్‌బ్యాక్'




యజ్ఞం, పిల్లా నువ్వు లేని జీవితం లాంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌ని అందించిన సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవి కుమార్ చౌదరి తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌గా ఓ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు. ఎఎస్ రిగ్వేద చౌదరి సమర్పణలో ఆద్య ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కార్తీక్ రెడ్డి రాకాసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఫ్లాష్ బ్యాక్' అనే క్యాప్షన్ క్యురియాసిటీని క్రియేట్ చేసింది. న్యూ ఏజ్ స్టోరీతో రాబోతున్న ఈ మూవీకి ప్రముఖ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రభాకర్ రెడ్డి డివోపిగా వర్క్ చేస్తుండగా, జెబీ మ్యూజిక్ అందిస్తున్నారు. సుద్దాల అశోక్ తేజ, వరంగల్ శ్రీను లిరిక్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి రైటర్ డైమండ్ రత్నం బాబు, ఫైట్ మాస్టర్‌గా వెంకట్ వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర వివరాలని మేకర్స్ త్వరలో తెలియ చేస్తారు.

## 'జనక అయితే గనక' నుంచి లిరికల్ సాంగ్



వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక.' శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా 'జనక అయితే గనక' అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటివరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు,పాటలు, టీజర్‌లు అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా చిత్రం నుంచి ఓ మంచి వినోదాన్ని ఇచ్చేపాటను రిలీజ్ చేశారు. మిడిల్ క్లాస్ ఉద్యోగి, మేనుజర్‌తో పడే తంటాలు, చాలీచాలని జీతాలతో ఉండే ఉద్యోగి కష్టాల్ని ఫన్నీగా చూపించారు. 'ఏం పాపం చేశామో' అంటూ సాగే ఈ పాటను కృష్ణకాంత్ రచించగా.. రితేష్ జి.రావు ఆలపించారు. విజయ్ బుల్గానిన్ బాణీ ఫన్నీగా వుంది. ఇక ఇందులోని ర్యాప్‌ను రితేష్ జి. రావు రాశారు.రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సినిమా నుంచి మరింత ప్రమోషన్ కంటెంట్‌ను వదిలేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## ఎస్‌డిటి 18 ఇంటెన్స్ యాక్షన్ - ప్యాక్డ్ షెడ్యూల్ కంప్లీట్



మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ స్ట్రాంగ్ కంటెంట్ సబ్జెక్ట్‌లను ఎంచుకుంటూ వరస సూపర్ హిట్స్‌తో దూసుకుపోతున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, రోహిత్ కెపి దర్శకుడిగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత, నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తు న్నారు. ఎస్‌డిటి 18 టీం ప్రముఖ ఫైట్ మాస్టర్స్ కొరియోగ్రాఫ్ చేసిన 15 రోజుల యాక్షన్ - ప్యాక్డ్ షెడ్యూల్ పూర్తి చేసింది. మును పెన్నడూ చూడని యాక్షన్ సీక్వెన్స్‌లలో సాయి దుర్గా తేజ్ పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో కనిపిస్తారు, హై- ఆక్టేన్ స్టంట్స్, డైనమిక్ ఫైట్ సీన్స్ ప్రేక్షకులను థ్రిల్ చేయనున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమాని తెరకెక్కుతోంది. నెక్స్ట్ షెడ్యూల్ కోసం 12 ఏకరాల్లో మ్యాసీవ్ సెట్ సిద్ధమవుతోంది. హై స్కేల్, ఇంటెన్సిటీతో ఎస్‌డిటి గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఈ చిత్రంలో సాయి దుర్గతేజ్ సరసన ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా విడుదల కానుంది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారా గణం: సాయిదుర్గతేజ్, ఐశ్వర్యలక్ష్మి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రోహిత్ కెపి, నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి, బ్యానర్: ప్రైమ్ షో ఎంటర్‌టైన్ మెంట్, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.

## మృణాల్ ఠాకూర్ నయా లుక్



## అక్టోబర్ 4న 'దక్షిణ'

మంత్ర, మంగళ సినిమాలతో తెలుగు చలనచిత్ర రంగంలో లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌కి ఒక ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్ మళ్లీ 'దక్షిణ' మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కల్ట్ కాన్సెప్ట్స్ బ్యానర్ నిర్మాణంలో అశోక్‌షిండే నిర్మాతగా కబాలి ఫేమ్ సాయి ధన్షిక కథనాయకిగా మహాభారత్ మర్డర్స్ ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్యపాత్రలో నటించారు. ఇటీవల



విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్, ట్రైలర్‌కు విశేష స్పందన లభించింది. ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు బుచ్చిబాబు విడుదల చేసారు. అక్టోబర్ 4న దక్షిణ చిత్రాన్ని గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు. థ్రిల్లింగ్ సినిమాలకు సరికొత్త డిఫనేషన్ ఈ సినిమా ఇవ్వబోతోందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. మళ్లీ తులసిరామ్ టాలీవుడ్‌కి మరో ట్రెండ్ స్టెర్ సైకో థ్రిల్లర్‌ని దక్షిణ సినిమా ఇవ్వబోతున్నారు. నెక్స్ట్ ఏం జరుగుతుంది అనే సస్పెన్స్ ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేపుతోందని అక్టోబర్ 4న విడుదల కాబోతున్న దక్షణ ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది, నైజాంలో దక్షిణ సినిమాను మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూషన్ చేస్తుందని నిర్మాత అశోక్ షిండే తెలిపారు. సాయిధన్సిక, రిషబ్ బసు, స్నేహసింగ్, కరుణ, ఆర్నా, ములెర్, మేఘనచౌదరి, నవీన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: రామకృష్ణ (ఆర్.కె) సంగీతం: బాలాజీ, నిర్మాణ సంస్థ: కల్ట్ కాన్సెప్ట్స్, నిర్మాత: అశోక్‌షిండే, రచన - దర్శకత్వం: ఓషో తులసీరామ్.

## 'ఫియర్' టీజర్ రిలీజ్ ఈవెంట్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 60కిపైగా అవార్డ్స్‌లను గెలుచుకుని కొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఫియర్ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఫియర్ టీజర్ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. రిలీజ్ ముందే ఎన్నో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్‌లో అవార్డ్స్ వచ్చాయి. రిలీజ్ అయ్యాక మరిన్ని అవార్డ్స్ వస్తాయి అన్నారు. నటుడు మేక రామకృష్ణ మాట్లాడుతూ, ఫియర్ సినిమాలో ఒక మంచి రోల్ చేసే అవకాశం డైరెక్టర్ హరిత ఇచ్చారు. నెక్ట్ అభి డైరెక్షన్ చేసే మూవీలో కూడా నటిస్తున్నాను. వీళ్లు మరిన్ని సినిమాలు చేయాలని వాటిలో మాకు అవకాశాలు ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. నటి సాహితీ మాట్లాడుతూ, సైకలాజికల్ థ్రిల్లర్ మూవీని హరిత అద్భుతంగా తెరకెక్కించారు. టీజర్ మమ్మల్ని కొంచెం భయపెట్టిందేమో ట్రైలర్ మరింత ఫియర్ ఫుల్‌గా ఉంటుంది. మీకు మూవీ తప్పకుండా నచ్చుతుంది అన్నారు. నటుడు అనీష్ కురువిల్లా మాట్లాడుతూ, మా డైరెక్టర్ హరిత స్పెషల్ డే. ఒక కొత్త డైరక్టర్ తన మొదటి సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్తున్నప్పుడు ఆ ఫీలింగ్ ఎలా ఉంటుందో నాకు తెలుసు అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, ఫస్ట్ టైమ్ డైరెక్టర్‌గా మూవీ హరితకి, ఫస్ట్ టైమ్ ప్రొడ్యూసర్‌గా వర్క్ చేస్తున్న అభికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ, నాకు కమర్షియల్ సినిమాలు అంటే ఇష్టం. కానీ మా ఆవిడ హరిత సస్పెన్స్ థ్రిల్లర్ కథ చెప్పింది. కథ నాకు బాగా నచ్చింది. ఇంట్లో నన్న భయపెట్టే ఆవిడ ఫియర్ సినిమాతో ప్రేక్షకుల్ని కూడా ఈజీగా భయపెడుతుందని నమ్మాను అన్నారు. డైరెక్టర్ డా.హరిత గోగినేని మాట్లాడుతూ, ఫియర్ సినిమాలో హీరోయిన్



కోసం ఐదు చెక్ పాయింట్స్ పెట్టుకున్నారు. ఆ ఐదింటికి సరిపోయిన హీరోయిన్ వేదిక. వేదిక పర్‌ఫార్మెన్స్ మీ అందరికీ నచ్చుతుంది. అయితే అనూప్‌కి మ్యూజిక్ డైరెక్టర్‌గా నన్ను, నటిగా వేదికని డామినేట్ చేస్తారని చెప్పగలను అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ, ఫియర్ సినిమా నాకు ఒక గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమాలో నటనకు నాకు రోల్ ఫిలిం ఫెస్టివల్‌లో బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ అవార్డ్ దక్కింది. ఈ చిత్రంలో వేదికతో స్క్రీన్ షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో నటి ఇనయా సుల్తానా మాట్లాడుతూ, ఫియర్ సినిమా టీజర్ చూస్తుంటేనే భయంగా ఉంది. నాకు చాలా నచ్చింది. ఈ సినిమాకు

## విడుదలకు ముస్తాబవుతున్న 'షణ్ముఖ'

తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంది. తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్నిభాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ పొందుతున్న మరో పాన్ ఇండియా డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పనిబ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఓపోస్టర్‌ను విడుదల చేశారు. మేకర్స్ ఈ పోస్టర్ అందరి లోనూ ఉత్కంఠను ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తు విషయం తెలిసిందే. పోస్టర్ చూసిన అందరి లోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్నిభాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఈ దీపావళి సీజన్‌లో ఫ్యామిలీ చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలు కానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.



# నీటి వరదస్థితిలో జాగ్రత్తలు



వర్షాకాలం ప్రకృతి పునర్జీవనాకి ఒక వరం. అయితే వాతావరణంలో మార్పులవల్ల ఒక్కోసారి కుండపోత వర్షాలు కురవడం శాపంగా మారుతోంది. ఇలా వరుసగా కొన్నిరోజుల పాటు పడే వానలు.. ప్రమాదాలకూ దారి తీస్తుంటాయి. ఇలాంటప్పుడు ముందస్తు సన్నద్ధత ఎంతైనా అవసరం. తుపాన్లూ, భారీ వర్షాలూ ఉన్నప్పుడు తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. పత్రికలూ, టివిలూ, యాప్స్ వాతావరణ సమాచారాన్ని ముందే చెబుతాయి. వీటి ఆధారంగా బయటకు వెళ్లాలా లేదా అని నిర్ణయించుకోండి.

★ వరదలు ఊహించిన ప్రమాదాలను తెస్తాయి. బురదలా, సాధారణ నీటి ప్రవాహంలా అనిపించినా లోతు, ప్రవాహ తీవ్రత మన అంచనాల్ని తప్పేలా చేస్తాయి. ఆరు అంగుళాల లోతుండి. వేగంగా ప్రవహించే నీటికి పెద్దవాళ్ల సైతం కొట్టుకుపోయే శక్తి ఉంటుంది. రెండు అడుగుల ప్రవాహంలో వాహనాలూ కొట్టుకుపోతాయి.

★ వరదనీటిలో కొట్టుకొచ్చే విద్యుత్ తీగలు, వ్యర్థ పదార్థాలతోనూ ప్రమాదాలు తలెత్తవచ్చు.

★ ఈ కాలంలో కొన్ని అత్యవసర కిట్లు అవసరం. నిల్వకు వీలైన ఆహార పదార్థాలు, శుభ్రమైన తాగునీరు. ప్రథమ చికిత్స సామగ్రి, కొన్ని మందులు.. ఉంచుకోవాలి. మీరు ఇంటినుంచి వెళ్లలేని, మీ దగ్గరకు ఎవ్వరూ రాలేని పరిస్థితుల్లో ఇవి మీ ప్రాణాల్ని కాపాడతాయి. అదనపు బ్యాటరీలతో టార్చిలైట్లు వంటివీ పెట్టుకోవడం ఉత్తమం.

★ ఇంటి పైకప్పు, కిటికీలు, తలుపుల్లో లీకేజీ సమస్యలు ఉంటే పరిష్కరించుకోండి. చెమ్మ ఉంటే జారిపోయే ప్రమాదం ఉంటుంది. పిల్లలూ, పెద్దవాళ్లను అటుగా వెళ్లకుండా చూసుకోండి. మీ చుట్టుపక్కల వరద నీరు నిల్వ ఉండకుండా చూసుకోండి.

★ తుపానులూ, వరదల సమయంలో ఎలక్ట్రికల్ వస్తువులను ఉపయోగించకుండా ఉండటం మేలు. కంచెలూ, స్తంబాలు వంటి లోహ వస్తువులూ పిడుగుపాటు నుంచి విద్యుత్‌ను గ్రహిస్తాయి. వీటికి దూరంగా ఉండాలి. మెరుపు తర్వాత ఉరుము పడటానికి 30 సెకన్లకన్నా తక్కువ సమయం ఉంటుంది. ఆ సమయంలోపు సురక్షిత ప్రాంతానికి చేరుకోండి.

★ బయటకు వెళ్తే బ్యాగులో గొడుగు, వాటర్‌ప్రూఫ్ జాకెట్లు ప్యాంట్లు, బూట్లు ఉండటం మేలు.

★ ప్రయాణాల్లో మీ కారు వేగాన్ని తగ్గించండి. సురక్షిత దూరాన్ని పాటించడంవల్ల మీ ముందున్న వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేసినా ప్రమాదం ఉండదు. రాత్రి ప్రయాణాల్ని నివారించండి.

★ వరద ప్రమాదం పొంచి ఉంటే ఇంట్లో ఒంటరిగా ఉన్న పెద్దలకు ఆ సమాచారాన్ని తెలియజేసి అప్రమత్తం చేయాలి. అత్యవసర ఫోన్ నంబర్లను సిద్ధంగా ఉంచుకోవాలి.

★ వానల్ని చూద్దామనో, తుపాను ప్రభావం తెలుసుకుందామనో.. బయటకు వచ్చే ప్రయత్నం చేయొద్దు. ఆపదల్ని కొని తెచ్చుకున్నట్లవుతుంది. ఇంట్లో ఉండే కావాల్సిన సమాచారం తెలుసుకోండి.

## ఆపదలో ఆదుకుంటుంది..

రోడ్డు మీద ఎవరో ఏడిపిస్తుంటారు..ఎటువెళ్లినా నీడలా వెంబడిస్తుంటారు. అప్పుడు ఆదుకోవడానికి ఒకరు ఉంటే బాగుండు అనిపిస్తుంది కదా? అన్నీ అమర్చినా ప్రేమగా చూసుకున్నా కట్నం చాల్లేదని వేధింపులు. అకారణంగా చేయిచేసుకోవడాలు.. ఇలాటప్పుడు అండగా నిల్చొనే వారికోసం మనసు వెతుకుతుంది. ఎవరో వచ్చి అన్నిసార్లూ కాపాడటానికి జీవితమేమీ సినిమా కాదు. మనమే నోరువిప్పాలి. సాయాన్ని కోరాలి. ఈసారి ఆపద ఏదైనా '181'కి కాల్ చేయండి. ఏడాదిలో అన్ని రోజులూ, 24 గంటలూ ఈ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉండేలా తెలంగాణ ప్రభుత్వం దీన్ని తీసుకొచ్చింది. ఫోన్ చేసి వివరాలందిస్తే మీ దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌కి లేదా అవసరమైన విభాగాలకు సమాచారమిస్తారు. తద్వారా కౌన్సెలింగ్ భద్రత, తాత్కాలిక బస రూపంలో సాయం అందుతుంది ఎపి వాళ్లు 100, 112 నంబర్లను సంప్రదించవచ్చు. □



# సెకండ్ హ్యాండ్ వస్తువులు వాడుకలోకి..

పెళ్లి రోజునో, పిల్లల పుట్టినరోజునో వేలకు మేలు పోసి డిజైనర్, పట్టు దుస్తులు కొనుక్కుంటాం. కానీ, నాలుగైదుసార్లు వేసుకున్నాక తిరిగి వేసుకోవాలంటే మళ్లీ ఇదేనా అన్న భావన కలుగుతుంటుంది. అంత ఖరీదు పెట్టి కొన్నవి తీసేయలేం కదా మరి. పైగా వేగంగా మారుతోన్న ప్రస్తుత ఫ్యాషన్ ధోరణితో పర్యావరణానికీ హాని. దీనికి పరిష్కారం చూపిస్తున్నారు సహజ మాధురి. క్లోజెట్ పునర్వి ద్వారా సెకండ్ హ్యాండ్ దుస్తులను వాడుకలోకి తెస్తున్నారు. ఆ విశేషాలు తెలుసుకుందాం.




నేను పుట్టి, పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నాన్న సివిల్ కాంట్రాక్టర్. అమ్మ గృహిణి. మావారు గణేష్, నేను అమెరికాలో 17 ఏళ్ల ఉద్యోగం చేశా. మాకు ఇద్దరమ్మాయిలు ఇషిత, శ్రీనిక, వాళ్లకు మరిపెంగా పట్టులంగాలూ, గౌన్లు వేసి బుట్ట బొమ్మల్లా తయారుచేసేదాన్ని. మామూలుగా పెద్ద పాప ఇషితా దుస్తులన్నీ శ్రీనికకి వాడేదాన్ని.అయితే, ఆ తర్వాతే వాటిని ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. అలాంటి సమయంలోనే యూఎస్‌లో నా స్నేహితురాలు కన్‌సైన్‌మెంట్ స్టోర్ల గురించి చెప్పింది. అందులో సెకండ్ హ్యాండ్ దుస్తులూ, బొమ్మలూ, పుస్తకాలవంటివి అమ్మేవారు. సంవత్సరానికి ఒకసారో, రెండుసార్లో పెట్టే ఈ స్టోర్లు అక్కడ చాలా ప్రసిద్ధి. అలా ప్రీలవ్డ్ దుస్తుల్ని మళ్లీ వాడొచ్చు అనే ఆలోచన నాకు వచ్చింది.

**కస్టమర్లు పెరగడంతో...** అటువంటి దుస్తులు అందరికీ అందుబాటులో ఉండాలని ఇన్‌స్టాగ్రామ్‌లో 'క్లోజెట్ పునర్వి'ని మొదలుపెట్టా. సాధారణంగా సెకండ్ హ్యాండ్ దుస్తులు ఎవరు కొంటారని అనుకోవచ్చు. కానీ, మావారు సపోర్ట్ చేశారు. దాంతో ముందడుగు వేశా. అందులో భారతీయ సంప్రదాయ దుస్తులు, పుస్తకాలు జ్యుయెలరీ వంటివి అందుబాటులో ఉంచా. పదిరోజులకే 10వేల మంది ఫాలోయర్లు వచ్చారు. మొదట మాన్యువల్‌గానే పనిచేశాం కానీ, ఆ తరవాత వినియోగదారులు పెరగడంతో, ఆటోమేషన్ చేయాలని భావించాం. క్లోజెట్ పునర్వి పేరుతో వెబ్‌సైట్‌ని మొదలు పెట్టి యూఎస్, భారత్‌ల్లో వేరువేరుగా నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం దాన్లో 34 వేలమందికి పైగా రిజిస్టర్ అయ్యారు. ఇప్పటికే 10వేలకు పైగా దుస్తులు అమ్మగలిగా. దానివెనక నాతో కలిసి పనిచేసే మహిళల కృషీ ఎంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో పాప్ అప్ షోలు చేయడం మొదలు పెట్టా. దానిద్వారా కస్టమర్లు నేరుగా అక్కడికి వచ్చి,కావాల్సి వస్తువు కొనుక్కోవచ్చు. భవిష్యత్తులో అనేక ప్రాంతాల్లో పాప్ అప్ షోలు చేయాలనుకుంటున్నా. వెబ్‌సైట్‌నూ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. గతేడాది పునర్వికి 'షి ఇండియా' మ్యాగజీన్ నుంచి 'సస్టైనబుల్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు వచ్చింది.

**ఇలా అమ్మాలి..** వస్తువులను అమ్మాలనుకునేవారు ముందుగా మా వెబ్‌సైట్ 'ఇన్. అవర్‌పునర్వి. కామ్'లోకి వెళ్లి ప్రొడక్ట్ సెక్షన్'లో రిజిస్టర్ చేసుకోవాలి. 'యాడ్ ఏ న్యూ ప్రొడక్ట్' ఆప్షన్ క్లిక్‌చేసి హై రిజల్యూషన్ ఉన్న దుస్తుల ఫొటోలను కనీసం మూడు అప్‌లోడ్ చేయాలి. అందులో




ఫ్యాబ్రిక్ పేరు, సైజు, ఎన్నిసార్లు వేసుకున్నారు. లాంటి వివరాలు ఇవ్వాలి. కొనుక్కునే వాళ్లు రిజిస్టర్ చేసుకోవల్సిన అవసరం లేదు. దాన్ని మా బృందం అప్రూవ్ చేసి ధర నిర్ణయిస్తుంది. ఉత్పత్తి అమ్ముడయ్యాక, అమ్మిన వాళ్లు దాన్ని మూడు రోజుల్లోగా షిప్పింగ్ మొదలు పెట్టాలి. దాని తాలూకా ట్రాకింగ్ ఐడీ వెస్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఉత్పత్తి.. కొన్నవారికి చేరిన వెంటనే అమ్మినవారికి ట్రాకింగ్ ఐడి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఉత్పత్తి.. కొన్నవారికి చేరిన వెంటనే అమ్మినవారికి నగదు చెల్లిస్తాం. ఈ మొత్తం ప్రక్రియ కోసం మేము 12-13 శాతం ఛార్జ్ చేస్తాం. షిప్పింగ్ ఛార్జీలు ఏమీ ఉండవు. అయితే, దుస్తుల ఫొటోలను అప్‌లోడ్ చేసేటప్పుడు ట్రెండింగ్‌లో ఉండి మంచి కండిషన్‌లో ఉన్నవాటిని అప్‌లోడ్ చేస్తే సరి. అన్నట్లూ రిటర్న్ పెట్టే సౌలభ్యం కూడా ఉంది.చివరగా నా ఆశయం ఒక్కటే సెకండ్‌హ్యాండ్ దుస్తులపై ఉన్న అభిప్రాయాన్ని మనం మార్చుకోవాలి. రానున్న రోజుల్లో మరింతమంది యువత ప్రీలవ్డ్ దుస్తుల్ని వాడడానికి ముందుకురావాలి. తద్వారా పర్యావరణాన్ని రక్షించే బాధ్యత తీసుకోవాలి. □

**చెలి చిట్కా**

అరటి కాయను ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు

# నల్లటి వలయాలకు ప్యాకులు



ఒత్తిడి, నిద్రలేమి, హార్మోన్ల అసమతుల్యత కారణంగా కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. ప్రారంభంలోనే వీటిని గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకుంటే మేలు. అందుకు ఉపకరించే ఇంటి చిట్కాలివి.

**బంగాళాదుంపలు:** వీటిలో చర్మానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కళ్ల చుట్టూ ఉన్న నలుపును తగ్గిస్తాయి. ఈ దుంపల్ని సన్నని చక్రాల్లా తరిగి కళ్లపై పది నిమిషాలు ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడిగేయండి. ఇలా రోజూ చేస్తే ఫలితం ఉంటుంది.

**పుదీనా:** ఈ ఆకుల్లో మిథనాల్ ఉంటుంది. దీనికి చర్మాన్ని తాజాగా ఉంచే గుణం ఉంది. అలాగే కళ్లకింద నల్లని వలయాలకూ, ముడతలకూ ఇది చక్కని మందు. గుప్పెడు పుదీనా ఆకులను చూర్ణం చేసి కళ్లకింద పలుచగా రాయాలి. ఐదు నిమిషాలుంచి ఆపై చన్నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి.

**పసుపు:** దీనిలో కర్క్యుమిన్ అనే ప్రత్యేక రసాయనం ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మెరిసేలా చేస్తుంది. అలానే హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను పరిష్కరించి నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అరచెంచా పసుపులో సరిపడా బాదం నూనె వేసి పేస్ట్‌లా చేసిరాసుకోవాలి. పావుగంట తర్వాత కడిగేయాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తూ ఉంటే నల్లటి వలయాలకు చెక్ పెట్టొచ్చు.

**పాలు మేలు:** పాలల్లోని లాక్టిక్ యాసిడ్ చర్మానికి మేలు చేస్తుంది. కంటికింద వలయా లను, ముడతలను మాయం చేస్తుంది. పాలల్లో ముంచిన దూదితో కంటికింద మృదువుగా రుద్దాలి. 15 నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే సరి.

**ఐప్యాక్:** నల్లటి వలయానలు తగ్గించటంలో ఈ ప్యాక్ బాగా ఉపయోగపడుతుంది. నాలుగు చుక్కల నిమ్మరసం, అరచెంచా కొబ్బరినూనె, చెంచా దోసగుజ్జును తీసుకోండి. వీటిని కలిపి కంటి కింద రాసి.. పది నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే చాలు. వారానికోసారి చేసినా ఫలితం కనిపిస్తుంది. □

# పోషకాల చిక్కీచక్కలు

బయట దొరికే ప్యాకెట్ ఫుడ్‌కి ప్రత్యామ్నాయంగా పిల్లలకో చిరుతిండి కావాలి. ఆఫీసులో సాయంత్రం తినడానికి పోషకాలు నిండిన ఓ స్నాక్ కావాలి. వ్యాధి నిరోధక శక్తిని పెంచే సూపర్‌ఫుడ్ కావాలి. వీటన్నింటికీ ఒకటే సమాధానం.. చిక్కీ! చిరుధాన్యాలు, డ్రైనట్స్.. వేసి చేసిన వీటిని మీరూ ప్రయత్నించండి..!

## చిరు ధాన్యాలతో..

**కావాల్సినవి:** బెల్లం తురుము-కప్పు, ఊదలు-పావు కప్పు, కొర్రలు-పావు కప్పు, అవిసె గింజలు - చెంచా, బాదం పప్పులు, చెంచా, తెల్ల నువ్వులు-చెంచా, గుమ్మడి గింజలు-చెంచా నెయ్యి-రెండు చెంచాలు, యాలకుల పొడి పావుచెంచా.





**తయారీ:** ఒకపాన్‌లో ఊదలు, కొర్రలని విడివిడిగా డ్రైరోస్ట్ చేసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అవిసెగింజలు, బాదంపప్పులు, నువ్వులను కూడా వేర్వేరుగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో బెల్లం తురుము వేసి అందులో చెంచా నెయ్యి.. రెండు మూడు చెంచాల నీళ్లు వేసి ఐదారునిమిషాలు బెల్లాన్నినన కరిగించుకోవాలి. బెల్లం చిక్కీ చేయడానికి వీలుగా మారిన తర్వాత అందులో వేయించి పెట్టుకున్న చిరుధాన్యాలు, పప్పులని కూడా వేసి బాగా కలపాలి. వెంటనే నెయ్యిరాసిన పళ్లెంలోకి తీసుకుని ముక్కలుగా కోసుకోవాలి. పోషకభరతమైన చిరుధాన్యాల చిక్కీ సిద్ధం.

## స్ట్రాబెర్రీలతో...

**కావాల్సినవి:** జీడిపప్పులు, బాదం పప్పులు కలిపి-అరకప్పు, బెల్లం-200 గ్రా, నెయ్యి-రెండు చెంచాలు, స్ట్రాబెర్రీ గుజ్జు - పావుకప్పు, ఎరుపురంగుఫుడ్ కలర్- నాలుగు చుక్కలు.



**తయారీ:** జీడిపప్పులు, బాదంపప్పులని చిన్నపలుకులుగా తరిగి పెట్టుకోవాలి. పాన్‌లో చెంచా నెయ్యివేసి వేడిచేసుకుని అందులో బెల్లం వేసి అది పాన్‌కి అంటకుండా గరిటతో తిప్పుకుంటూ ఉండాలి. ఇందులోనే ఫుడ్ కలర్ కూడా వేసుకుని అది పూర్తిగా కలిసి బెల్లం మొత్తం కరిగిన తర్వాత గ్యాస్ కట్టేయాలి. ఇప్పుడు స్ట్రాబెర్రీ గుజ్జు, తరిగిన డ్రైనట్స్ ముక్కలు వేసి బాగా కలుపుకోవాలి. ఒక పళ్లెం తీసుకుని దానికి నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోసి సమంగా కావాలనుకున్న మందంలో చపాతీల కర్రతో ఒత్తుకోవాలి. వేడిగా ఉండగానే ముక్కలుగా కోసుకుని డబ్బాలో దాచుకోవచ్చు. పోషకాలు అందించే చక్కని స్నాక్ ఇది.

## కొర్రల చిక్కీలు...



**కావల్సినవి:** కొర్రలు-కప్పు, తాటిబెల్లం-కప్పు, యాలకులపొడి-చిటికెడు, నెయ్యి-చెంచా, వేయించిన పల్లీలు చెంచాన్నర.

**తయారీ:** ఒక పాత్రలో కొర్రలని దోరగా డ్రైరోస్ట్ చేసి పక్కన పెట్టుకోవాలి. మరొక మందపాటి పాత్రలో తాటిబెల్లాన్ని వేసి కరిగించుకోవాలి. అది పూర్తి కరిగిన తర్వాత అందులో కొర్రలు, పల్లీలు వేసి పూర్తిగా కలిపిన తర్వాత గ్యాస్ కట్టేయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యిరాసిన వెడల్పాటి పాత్రలోకి తీసుకుని అందులో సమంగా పరుచుకోవాలి. నెయ్యిరాసిన చాకుతో సమానంగా కోసుకుంటే కొర్రల చిక్కీ సిద్ధం.

## మరమరాలతో..

**కావాల్సినవి:** మరమరాలు-కప్పు, బెల్లం-కప్పులో మూడోవంతు, నువ్వులు-పావుకప్పు, యాలకులపొడి- చిటికెడు, నెయ్యి-తగినంత.



**తయారీ:** వెడల్పాటి పళ్లానికి నెయ్యిరాసి సిద్ధంగా ఉంచుకోవాలి. అడుగు మందంగా ఉండే కడాయిలో నువ్వులని దోరగా వేయించి పక్కన పెట్టుకవోఆలి. మరమరాలు మెత్తబడితే మరోసారి వేయించి సిద్ధంగా ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి పాత్రలో బెల్లాన్ని కరిగించుకోవాలి. ఈ పాకాన్ని నీటిలో వేస్తే కరిగిపోకూడదు. ఉండలా అయితే అది చిక్కీకి వీలుగా ఉన్నట్టు లెక్క ఇందులో మరమరాలు, నువ్వులు, యాలకుల పొడి వేసుకుని కలుపుకోవాలి. ఒక్కసారి మరమరాలు వేసిన తర్వాత ఆ మిశ్రమం వేగంగా గట్టిపడుతుంది. అందుకే దీన్ని చకచకా నెయ్యి రాసి సిద్ధంగా ఉంచుకున్న పళ్లెంలోకి తీసుకుని ముక్కలుగా చేసిచల్లారిన తర్వాత దాచిపెట్టుకోవాలి.

## డ్రైనట్ చిక్కీ...

**కావాల్సినవి:** బాదం-ముప్పావు కప్పు, జీడిపప్పు-ముప్పావు కప్పు, పిస్తా పప్పులు-రెండు చెంచాలు, గుమ్మడి గింజలు-రెండు చెంచాలు, నెయ్యి-చెంచా, బెల్లం-కప్పు, నీళ్లు-పావుకప్పు, యాలకుపొడి-చిటికెడు.



**తయారీ:** పాన్‌లో బాదం, పిస్తా, జీడిపప్పులు, గుమ్మడి గింజలు వీటన్నింటినీ పదినిమిషాలు దోరగా కరకరలాడేలా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో చెంచా నెయ్యి వేసి వేడి చేసుకుని అందులో బెల్లం, పావుకప్పు నీళ్లు పోసి అది కరిగే వరకూ బాగా కలుపుకోవాలి. ఐదారునిమిషాలకల్లా బెల్లం మీకు కావాల్సిన విధంగా తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని నీళ్ల గ్లాసులో వేస్తే కరిగిపోకుండా ఉండలా మారితే అది సరైన పాకం కింద లెక్క ఇందులో వేయించిన డ్రైనట్స్, కొద్దిగా యాలకుల పొడి వేసి చకనకగా కలుపుకోవాలి. వేడిగా ఉండగానే ఒక పళ్లానికి నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని వేయాలి. పైన నెయ్యి రాసిన బటర్‌పేపర్‌ని ఉంచి చపాతీల కర్రతో ఒత్తితే చిక్కీలు సమానంగా వస్తాయి. □

# ఫలించే తీగలుగా ఉందాం

**అంతర్వాణి**

'నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును. ఫలించు ప్రతి తీగ మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును' (యోహాను 15:1,2). దేవుడిలో ఎవరైతే పయనిస్తున్నారో వారి జీవితంలో దేవుడు కొన్ని కష్టాలను అనుమతిస్తాడు. కారణం మనం క్రీస్తులో మరింతగా ఫలించాలని, మనలో భక్తి, పరిశుద్ధత, ఓర్పు, సహనాన్ని, ప్రేమను మరింతగా వృద్ధి చేసేందుకు దేవుడు ఇరుకులు, ఇబ్బందులను కల్పిస్తాడు. దేవుడిని విశ్వసించిన ఆరంభ రోజుల్లో దేవుడు మనం చేసే ప్రతి ప్రార్థనకు జవాబు ఇస్తాడు. ఇలా ప్రార్థిస్తుంటే, అలా దాని జవాబులు చూస్తుంటాం. అయితే సంవత్సరాలు గడిచేకొద్దీ మనం ఆధ్యాత్మికంగా దేవుడిలో లోతుగా పాతుకునిపోవాలనే ఉద్దేశంతో మనకు కష్టాలు ఇస్తాడు. సంవత్సరాలకు తరబడి ప్రార్థన చేస్తున్నా కూడా దేవుడి నుంచి ఎలాంటి జవాబు రాదు. కొన్నిసార్లు మన ప్రార్థనకు వ్యతిరేకంగా పరిస్థితులు వస్తుంటాయి. ప్రార్థన దేవుడు వినడం లేదని నిరాశ చెందవచ్చు. చాలామంది ఈ కష్టాలను భరించలేక, విశ్వాసంలో ముందుకు సాగిపోయేందుకు వెనుకాడతారు. ప్రార్థించడం మానేస్తారు. చర్చికి రావడం కూడా మానేస్తారు. అయితే కొంతమంది మాత్రం జీవితంలో ఏది జరిగినా ప్రభువుకోసమే బతుకుతాను అనుకునేవారు దేవుడిలో స్థిరంగా నిలిచిపోతారు. మనకంటే ముందు అనేకులు ఎన్నో శ్రమలు, కష్టాలు అనుభవించారు. చిత్రహింసలకు కూడా గురయ్యారు. అనేకులు హతసాక్షులు అయ్యారు.




వారందరి శ్రమలతో పోల్చుకుంటే మన బాధలు అసలు ఎన్నదగినవి కూడా కావు. కొద్దిగా ఇబ్బందులు వస్తే చాలు, ఎందుకొచ్చిన దేవుడని నిరాశచెందేవారు ఎంతోమంది ఉన్నారు. కానీ దేవుడు మాత్రం మనం ఆయనలో మరింతగా ఫలించాలనే ఉద్దేశంతో కష్టాలు, బాధల్ని ఇస్తాడు. కాబట్టి ప్రియవిశ్వాసులారా! క్రీస్తులో మరింతగా ఫలించాలనే గొప్ప ప్రణాళికతోనే ప్రభువు దేవుడు కష్టాలు ఇస్తున్నాడే తప్ప మరొక ఉద్దేశం లేదు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు అన్ని విషయాల్లో వృద్ధి చెందాలని తపిస్తారు. అందుకోసం పగలురాత్రీ కష్టపడతారు. తండ్రి అయిన యేసుక్రీస్తు కూడా మనం ఆధ్యాత్మికంగా ఫలించాలని మనలో పనికిరాని తీగల్ని పెరికివేస్తుంటాడు. ఆ సమయంలో చెట్టు బాధపడవచ్చు. తీగల్ని వ్యవసాయదారుడు కత్తిరిస్తున్నప్పుడు చెట్టు నొప్పితో ఏడవవచ్చు. కానీ ఆ చెట్టుకు తెలుసు, నేను మరింతగా ఫలించాలి అంటే ఈ నొప్పిగుండా పయనించాల్సిందేనని. క్రీస్తు స్వరూపం మనలో ఏర్పడాలంటే దేవుడు మనలో పనికిరాని వాటినన్నింటినీ పెరికివేస్తాడు. కాబట్టి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నవారంతా ఆయనలో మరింతగా ఫలించాలని ఆశించి, విశ్వాసంలో, భక్తిలో ముందుకు సాగిపోదాం. దేవుడు అట్టి కృపను అనుగ్రహించునుగాక..

-పి.వాణిపుష్ప

# చప్పట్లతో ఫోన్ కనిట్టొచ్చు !

హాలు, పడకగది, వంటిల్లు అంటూ పనిలో పడి ఇల్లంతా తిరుగుతుంటాం. అంతలో ఎవరి నుంచో ఫోన్ వస్తుంది. పని చేస్తూనే ఫోన్ మాట్లాడతాం. ఆ తర్వాత హడావుడిలో ఎక్కడో పెట్టి మర్చిపోతాం. వెతికే పనిలో కాల్ చేసి కనుక్కుంటాం. అలాకాకుండా ఫోన్ మ్యూట్‌లో ఉందంటే మాత్రం ఇల్లంతా గాలించాల్సిందే. సమయం కూడా వృథా అవుతుంది. ఇదిగో.. ఇలాంటప్పుడే ఈ యాప్ మన ఫోన్‌ను కనిపెట్టేయొచ్చు.



అదెలాంగంటే.. ప్లే స్టోర్ నుండి 'ఫైండ్ మై ఫోన్ క్లాప్, విజిల్ యాప్'ను డౌన్‌లోడ్ చేసి ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాక్టివేట్ చేసి క్లిక్ చేస్తే చాలు. ఆప్షన్స్‌లో రింగింగ్, ఫ్లాషింగ్ లేదా వైబ్రేటింగ్ ఎంపిక చేస్తే చాలు. యాప్ పనిచేస్తుంది. ఎప్పుడైనా ఫోన్‌ను హడావుడిలో ఎక్కడైనా ఉంచి మర్చిపోయినప్పుడు ఈల లేదా చప్పట్లు కొట్టాలి. యాప్‌వల్ల ఈ ధ్వనిని గుర్తించి వైబ్రేషన్, ఫ్లాష్ లేదా రింగ్‌టోన్‌తో ఫోన్ ప్రతిస్పందిస్తుంది. ఫ్లాష్‌లైట్ వెలగడంతో చీకట్లో ఉన్న ఫోన్ కూడా మన కంటపడాల్సిందే. అలాగే ఫోన్ మ్యూట్‌లో ఉన్నా కూడా రింగ్‌టోన్ వినిపిస్తుంది. దీనికి ఇంటర్‌నెట్ అవసరం లేదు. ఐఓఎస్, ఆండ్రాయిడ్ ఫోన్లలో పనిచేసే ఈ యాప్ సౌకర్యం భలేగుంది కదూ. □

# బంగ్లాపై పట్టు బిగిస్తున్న భారత్

## మూడో రోజు టెస్ట్‌కు 356 రన్స్ ఆధిక్యం




**న్యూఢిల్లీ:** బాంగ్లాదేశ్ జట్టుపై స్వంత గడ్డ మీద టీమిండియా పట్టు బిగుస్తోంది. భారత్-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసింది. చెన్నై వేదిక జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్ మూడో రోజు శనివారం ఆట ముగిసే సరికి టీమిండియా ఇంకా 356 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. 515 పరుగుల భారీ లక్ష్యంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు శనివారం ఆట ముగిసేటప్పటికి 4 వికెట్ల నష్టంతో 158 పరుగులుతో నిలిచింది. నజ్ముల్ షాంటో 51 పరుగులతోను, షకిబ్ అల్ హసన్ 5 పరుగులతో క్రీజులో ఉన్నాయి. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లా ఇన్నింగ్స్‌ను ధీటుగా ఆరంభించింది. ఓపెనర్లు జకీర్ హసన్ 33 పరుగులు, షాద్‌మన్ ఇస్లామ్ 35 పరుగులతో 16 ఓవర్లలోనే స్కోరును 60 దాటించారు. ఈ దశలో ఫేస్ స్టార్ బుమ్రా టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. 16.2 ఓవర్ వద్ద జకీర్‌ను ఔట్ చేశాడు. డిఫెన్స్ ఆడోతే స్లిప్‌లోకి వెళ్లిన బంతి జైస్వాల్ అద్భుతంగా క్యాచ్ పట్టుకున్నాడు. ఇక మరో ఓపెనర్ ఇస్లామ్‌ను అశ్విన్ పెవిలియన్ పంపాడు. మోమినుల్ హక్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 13 పరుగులు చేసేటప్పటికి ఈ ఇద్దర్నీ అశ్విన్ క్రీజులో కుదురుకోకముందే ఔట్ చేశాడు. మొత్తంగా స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు, పేసర్ జస్ప్రీత్ బుమ్రా 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో టీమిండియా ఓవర్‌నైట్‌స్కోర్ 3 వికెట్ల నష్టానికి 81 పరుగులుతో బ్యాటింగ్ కొనసాగించింది. యంగ్ బ్యాటర్లు తొలి సెషన్ నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడారు. ఫలితంగా స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ 119 పరుగులతో సెంచరీ సాధించగా, రిషబ్ పంత్ 109 పరులు చేసి శతకాలతో ఇరువురు అదరగొట్టారు. సెంచరీ తర్వాత పంత్ క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. అలాగే కేఎల్ రాహుల్ 22 పరుగులు చేశాడు. ఇక 4 వికెట్ల నష్టానికి 287 పరుగుల వద్ద టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్డ్ చేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మిరాజ్ 2 వికెట్లు, నహిద్ రానా, తస్కిన్ అహ్మద్ తలో వికెట్ దక్కించుకున్నారు.



## న్యూజిలాండ్, శ్రీలంక మధ్య..
# తొలి టెస్ట్ మ్యాచ్‌కు బ్రేక్

**న్యూఢిల్లీ:** శ్రీలంక, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌కు బ్రేక్ పడింది. తొలి మూడు రోజులు ఈ మ్యాచ్‌లు జరగ్గా, నాలుగో రోజు ఈ ఇరు జట్లకు విశ్రాంతినిచ్చారు. దేశంలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న కారణంగా శనివారం నాడు జరగాల్సిన నాల్గవ రోజు మ్యాచ్ జరగకుండా వాయిదా పడింది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్ట్ ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకూ జరుగుతుందని శ్రీలంక క్రికెట్ బోర్డు ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. ఇందులో బాగంగా తొలి మూడు రోజల పాటు న్యూజిలాండ్, శ్రీలంక జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. తదుపరి మ్యాచ్ 21వ తేదీన జరగాల్సి ఉండగా, దానికి బ్రేక్ వేసింది. ఆ తర్వాత 22, 23 తేదీల్లో యదావిధిగా మ్యాచ్‌లు కొనసాగనున్నాయి. ఇక రెండో టెస్టు ఐదు రోజుల్లోనే జరుగుతుంది. చివరిదైన రెండో టెస్టు ఈ నెల 26వ తేదీన ప్రారంభం కానుంది. ఈ టెస్టు మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 305 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 4 వికెట్ల నష్టానికి 237 పరుగల వద్ద ఈ నెల 22వ తేదీన బ్యాటింగ్ కొనసాగిస్తుంది. ప్రస్తుతం శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 202 పరుగుల ఆధిక్యంలో ఉంది. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్వహిస్తున్న వరల్డ్ ఛాంపియన్ షిప్-2024లో భాగంగా న్యూజిలాండ్, శ్రీలంక జట్లకు ప్రస్తుతం ఈ సిరీస్ కీలకంగా మారనుంది. టెస్టు మ్యాచ్ ఆరు రోజులు జరగడం ఇదేతొలిసారి కాదు. ఇంగ్లండ్‌లో అనేక మ్యాచ్‌లు ఆరు రోజుల పాటు జరిగాయి.

## చైనా వరల్డ్ టూర్ క్వార్టర్ ఫైనల్లో మాళవిక ఓటమి




**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ పోరాటం ముగిసింది. మహిళల విభాగంలో ముందంజ వేసిన ఏకైక భారత్ ఆశాకిరణం యవ షట్లర్ మాళవిక బన్సోద్‌కు క్వార్టర్ ఫైనల్స్‌ల్లో చుక్కెదురైంది. జపాన్ స్టార్, నాల్గో సీడ్ ఆకానె యామిగుచి ధాటికి మాళవిక నిలువలేకపోయింది. చాంగ్జౌలో జరిగిన మహిళ సింగిల్స్ క్వార్టర్స్ ఫైనల్లో మాళవిక 10-21, 16-21తో ప్రపంచ ఐదో ర్యాంకర్ యామగుచి జోరుకు వరుస గేమ్‌లలో పరాజయం పాలైంది. బన్సోద్‌పై యామగుచికి వరుసగా ఇది మూడో విజయం కావడం గమనార్హం. ఈ టోర్నీలో మిగిలిన భారత్ షట్లర్లు తొలి దశలోనే ఇంటిదారి పట్టారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్, మహిళల ఈవెంట్‌లో ఆకర్షి కశ్యప్, సామియా ఇమాద్‌లు తొలి రౌండ్ పోటీల్లోనే చైనా ఓపెన్ వరల్డ్ టూర్ టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు. అలాగే మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-సుమితన జోడీలు కూడా తొలి రౌండ్ అడ్డంకిని దాటలేకపోయారు. కేవలం మాళిక మాత్రమే పలు దశలను అధిక మించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరినా చివరకు ఓటమి పాలైంది.

## చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు అన్నీ డ్రాలే
### అజేయంగా పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ పురుషుల జట్టు అజేయంగా సాగుతోంది. ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన తొమ్మిదో రౌండ్ గేమ్‌ను భారత్ పురుషుల జట్టు 2-2తో టై చేసుకుంది. ఈ పోరులో బరిలోకి దిగిన నలుగురు ఆటగాళ్లకూడా తమ గేమ్‌లను డ్రా చేసుకున్నారు. ఈ టోర్నీమెంట్‌లో వరుసగా ఎదురు లేని విజయాలతో దూసుకువెళుతున్న భారత్‌ను నిలువరించిన జట్లుగా ఉజ్బెకిస్తాన్ నిలిచింది. దొమ్మరాజు గుకేశ్, నొదిర్బెక్ అబ్దుసత్తొరోవ్‌తోను, ప్రజ్ఞానంద జవొచిర్ సిందరొవ్‌తోను, విదిత్ గుజరాతి జకొంగిర్ వదోవ్‌తోను, ఇరిగేశి అర్జున్ షంసిద్దిన్‌తోను తమ గేమ్‌లను డ్రా చేసుకున్నారు. 9 రౌండ్లు ముగిసే సరికి భారత్ 17 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. కాగా మహిళల విభాగంలో తొమ్మిదో రౌండ్‌లో భారత్ బృందం 2-2తో అమెరికా జట్టుతో టై చేసుకుంది. మూడు మ్యాచ్‌లు ముగిసిన తర్వాత 2-1తో అమెరికా ఆధిక్యంలో నిలిచింది. ఈ దశలో వంతిక అగర్వాల్ వేసినఎత్తులు భారత్‌ను పై ఎత్తుకు చేర్చింది. తప్పక గెలవాల్సిన నాలుగో మ్యాచ్‌లో ఆమె ఇరినా క్రెశ్‌ను ఓడించి 2-2తో స్కోరును సమం చేసుకోవడంతో భారత్ మహిళల జట్టు ఊపిరి పీల్చుకుంది.

# తొలి వన్డే సిరీస్ అఫ్ఘాన్ కైవసం




## దక్షిణాఫ్రికాపై 2-0తో క్లీన్‌స్వీప్

**న్యూఢిల్లీ:** ఆఫ్గనిస్థాన్ జట్టు చరిత్ర సృష్టించింది. అద్భుతమైన ప్రదర్శనతో అగ్రశ్రేణి జట్టు దక్షిణాఫ్రికాకు అనూహ్య రీతిలో షాక్ ఇచ్చింది. దక్షిణాఫ్రికా జట్టుపై వరుసగా రెండో వన్డేలోనూ విజయం సాధించింది. షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంకో వన్డే మిగిలి ఉండగానే ప్రత్యర్థి జట్టుపై 2-0తో అఫ్ఘాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. దీంతో తొలిసారి ఆ జట్టు వన్డే సిరీస్‌ను దక్కించుకున్నట్లైంది. ఇక అఫ్ఘాన్ ప్లేయర్లు బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుత ప్రదర్శన చేశారు. దీంతో 177 పరుగుల తేడాతో సఫారీ జట్టు ఓటమిని చవిచూసింది. షార్జాలో జరిగిన రెండో వన్డేలో టాస్ గెలిచిన అఫ్ఘాన్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 311 పరుగులు చేసింది. ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 105 పరుగులు చేసి సెంచరీతో ఆకట్టుకున్నాడు. అజ్మతుల్లా ఓమర్ జాయ్ 86 పరుగులు, రహ్మత్ షా 50 పరుగులతో రాణించారు. దీంతో ఆఫ్గనిస్థాన్ భారీ స్కోర్ చేయగలిగింది. అనంతరం 312 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ప్రారంభంలోనే వరుసగా వికెట్లను కోల్పోయింది. నిర్ణీత 34.2 ఓవర్లలో కేవలం 134 పరుగులు మాత్రమే చేసి ఆటౌట్ అయింది. దక్షిణాఫ్రికా తరపున కెప్టెన్ టెంబ బావుమా ఒక్కడే 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు.

ఆఫ్గనిస్థాన్ బౌలర్లలో రషీద్ ఖాన్ 5 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు. ఖరోటే 4 వికెట్లతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన రషీద్ ఖాన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక దక్షిణాఫ్రికాతో మొదటి మ్యాచ్‌కు దూరమైన ఆఫ్గనిస్థాన్ స్టార్ ప్లేయర్ రషీద్ ఖాన్ రెండో మ్యాచ్ బరిలోకి దిగి 5 వికెట్లు తీశాడు. ఇక మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా చివరివన్డే షార్జావేదికగా ఆదివారం జరగనుంది.

# ఉల్లిపాయలు, బంగాళాదుంప ఉత్పత్తిలో క్షీణత

**ముంబై, సెప్టెంబరు 21:** భారతదేశంలో కీలక ప్రాంతాల్లో దిగుబడితగ్గడం వల్ల 2023-24లో ఉల్లిపాయల ఉత్పత్తి 19.76శాతం తగ్గి 24.24 మిలియన్ టన్నులకు, బంగాళాదుంప ఉత్పత్తి 5.13శాతం తగ్గి 57.05 మిలియన్ టన్నులకు చేరుకోనుందని ప్రభుత్వం శనివారం విడుదల చేసిన మూడవ ముందస్తు అంచనాల్లో వెల్లడైంది. అలాగే భారత ఉద్యానవన ఉత్పత్తి 2023-24లో స్వల్పంగా 0.65శాతం తగ్గి 353.19 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని డేటా తెలిపింది. అంతకుముందు జూన్ నెలలో విడుదల చేసిన 2023-24 రెండవ ముందస్తు అంచనా ప్రకారం మొత్తం ఉద్యాన పంటల ఉత్పత్తి 352.23 మిలియన్ టన్నులుగా అంచనా వేయగా, ఇప్పుడు స్వల్పంగా పెరిగింది. కూరగాయలైన వంకాయ, క్యాప్సికం ఉత్పత్తి కూడా తగ్గవచ్చు. వ్యక్తిగత పంట దిగుబడిలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, మొత్తం కూరగాయల ఉత్పత్తి 205.80 మిలియన్ టన్నుల వద్ద స్థిరంగా ఉంటుందని అంచనా. అయితే టమాటోలు, క్యాబేజీలు, క్యాలీ ఫ్లవర్, టాపియోకా, సీసా పొట్లకాయ, గుమ్మడి కాయ, క్యారెట్, దోసకాయ, చేదు పొట్లకాయ, పర్వాల్, ఓక్రా ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలను ప్రభుత్వ డేటా అంచనా వేసింది. పండ్ల ఉత్పత్తి కూడా 2.29శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. మామిడి, అరటి పండ్ల ఉత్పత్తి సానుకూలంగా ఉండగా, ఆపిల్స్, తీపి నారింజ, జామ,దానిమ్మ పండ్ల క్షీణించవచ్చునిఅంచనా. ఇంకా తేనె,పూలు, తోటల పంటలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కల ఉత్పత్తి గత సంవత్సరం తుది అంచనాల కంటే పెరుగుదలను నమోదు చేయవచ్చని ప్రభుత్వం అంచనా వేసింది.



# వాణిజ్యం

# 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** భారతదేశ జిడిపి 2032 నాటికి 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి సిద్ధపడుతుందని ఐడిబిఐ కేపిటల్ తన నివేదికలో తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశ జిడిపి ప్రతి 18 నెలలకు ఒక లక్ష కోట్ల డాలర్లు జోడించడానికి సిద్ధంగా ఉందని, ఇదే ఊపుతో 2023 నాటికి 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి అవకాశముంటుందని పేర్కొంది. మేక్ ఇన్ ఇండియా వంటి కీలక కార్యక్రమాలు దేశానికి సంబంధించిన తయారీ సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా భారత్‌ను 'గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్'గా ఉంచడంలో కీలకమైన పాత్ర పోషిస్తాయని నివేదిక పేర్కొంది. పారిశ్రామికోత్పత్తి సూచీలో అమెరికా, చైనా, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్ వంటి దేశాలను అధిగమించి తయారీ రంగలో అగ్రగామిగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమిస్తుందని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం 2030 నాటికి జిడిపిలో 25శాతం ఎగుమతులు రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేసింది.




# ఇన్వెస్టర్లకు ఎల్ఐసి గుడ్‌న్యూస్..




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రస్తుతం మార్కెట్లలో పెట్టుబడి ట్రెండ్‌లను పరిశీలిస్తే, గడచిన కొన్నిత్రైమాసికాలుగా దేశంలో ప్రజలుతమ డబ్బును బ్యాంకుల్లో డిపాజిట్లుగా ఉండడం కంటే స్టాక్‌మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయడం ఉత్తమంగా భావిస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది నేరుగా పెట్టుబడుల కంటే మ్యూచువల్ ఫండ్లను ఆశ్రయిస్తు న్న విషయం విదితమే. దీంతో చిన్న ఇన్వెస్టర్లను కూడా భాగస్వాములుగా చేసుకునేందుకు మ్యూచువల్ ఫండ్ సంస్థలు కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్నారు. ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులను ఆకర్షించడానికి కనీస రోజువారీ సిప్ పెట్టుబడి పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.300ను రూ.100కి తగ్గించడాన్ని పరిశీలిస్తోంది. ఇదే క్రమంలో నెలవారీ కనీస సిప్ పెట్టుబడి మొత్తాన్ని రూ.వెయ్యి నుంచి రూ.200 కి తగ్గించే ప్రణాళికలు ఉన్నాయి. వాస్తవానికి మైక్రో సిప్ ఇటీవల మార్కెట్లలో భారీగా గుర్తింపును పొందుతున్న విషయం విదితమే. దేశంలో ప్రతి చిన్న పెట్టుబడిదారుడికి కూడా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు ప్రాప్యతను మెరుగుపరచడం లక్ష్యంగా తాజా మార్పులు వస్తున్నాయి. రానున్న మూడేళ్లలో కనీస సిప్ మొత్తాన్ని తగ్గించడం వల్ల ఎక్కువ సంఖ్యలో భాగస్వాములుగా మారుతారని అంచనా వేయబడుతోంది. దీనిపై ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆర్‌కె ఝా మాట్లాడుతూ ఎఎంసి రిజిస్ట్రార్ కె ఫిన్‌టెక్ సర్వీస్‌తో కలిసి పనిచేస్తోందన్నారు. అలాగే కనీస రోజువారీ, నెలవారీ సిప్ పరిమితిని రూ.100, రూ.200కి తగ్గించడానికి వచ్చే నెల ప్రారంభంలో అనుబంధాన్ని దాఖలు చేయనున్నట్లు ఆయనతెలిపారు. ఈ దశ ఈక్విటీ మార్కెట్ బూమ్ నుంచి ప్రయోజనం పొందని సమాజంలోని వర్గాలను చేరుకోవడానికి ఫండ్ హౌస్‌కి సహాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఫండ్ హౌస్ నిర్వహణ లో ఉన్న ఆస్తులను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.35 వేల కోట్ల నుంచి రూ.65 వేల కోట్లకు, 2026 చివరినాటికి రూ.లక్ష కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకు న్నట్లు వెల్లడించారు. తాజా క్రెడిట్ డిఫాల్ట్ స్వాప్‌లు (సిడిఎస్) కొనుగోలు, అమ్మకం రెండింటికీ మ్యూచువల్ ఫండ్‌లను సెబి అనుమతించింది. కార్పొరేట్ బాండ్ మార్కెట్‌లో లిక్విడిటీని పెంచడం దీని లక్ష్యం. సిడిఎస్‌లో పాల్గొనేందుకు ఈ వెసులుబాటు మ్యూచువల్ ఫండ్స్‌కు అదనపు పెట్టుబడి ఉత్పత్తిగా ఉపయోగపడుతుందని సెబి సర్క్యులర్‌లో పేర్కొంది.

# రూ.3 వేల కోట్ల సమీకరణకు స్పైస్‌జెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ నిధుల సమీకరణకు చేస్తున్న ప్రయత్నాల్లో ముందడుగుపడింది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలు దారుల నుంచి రూ.3వేల కోట్ల నిధులను సేకరించడానికి ఒక్కో షేరుకు రూ.61.60 ఇష్యూ ధరతో 48.7 కోట్ల ఈక్విటీ షేర్లను జారీచేయడానికి స్పైస్‌జెట్ బోర్డు తాజాగా ఆమోదం తెలిపింది. ఈ సంస్థాగత పెట్టుబడిదారుల్లో సొసైటీ జెనరలే, మోర్గాన్ స్టాన్లీ ఆసియా, ఐటిఐ ఫండ్స్, గోల్డ్‌మన్ శాచ్, బిఎన్‌పి పారిబాస్, నోమురా సింగపూర్, జూపిటర్ గ్లోబల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, బంధన్ మ్యూచువల్ ఫండ్, 360 వన్, కాప్రి గ్లోబల్, వైట్ ఓక్, బోఫా సెక్యూరిటీస్ ఉన్నాయి. ఇలా సేకరించిన నిధులను కంపెనీ రుణాలు తీర్చడానికి, ఇతర అభివృద్ధి పనుల కోసం ఉపయోగించనుంది. సెప్టెంబర్ 15 నాటికి స్పైస్‌జెట్‌కు చట్టబద్ధమైన బకాయిలు రూ.601.5 కోట్లుగా ఉన్నాయి. ఈ మొత్తంలో రూ.297.5 కోట్లు మూలాధారం వద్ద పన్ను మినహాయించబడిన డిపాజిట్, రూ.156.4 కోట్లు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్‌కు సంబంధించినవి, రూ.145.1 కోట్లు వస్తు సేవల పన్నుకి సంబంధించినవి ఉన్నాయి. విమానయాన రంగంలో సవాళ్లతో కూడిన మార్కెట్ పరిస్థితుల మధ్య సజావుగా కార్యకలాపాలు సాగించేందుకు స్పైస్‌జెట్ ప్రయత్నాలు చేస్తుంది.





# అమెరికాలోనూ ఓయో సేవలు..

**ముంబై, సెప్టెంబర్ 21:** ప్రముఖ హాస్పిటాలిటీచైన్, దేశీయ యూనికార్న్ సంస్థ ఓయో అమెరికాలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన ప్రముఖ లాడ్జింగ్ ఫ్రాంచైజీ, మోటల్ 6, స్టూడియో 6 బ్రాండ్లను నడుపుతున్న జీ6 హాస్పిటాలిటీ సంస్థను కొనుగోలు చేయనుంది. బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ కంపెనీ నుంచి 525 మిలియన్ డాలర్లకు దీన్ని కొనుగోలు చేయనున్నట్లు ఓయో మాతృ సంస్థ శనివారం ప్రకటించింది. పూర్తి నగదు రూపంలో ఈ లావాదేవీ జరగనుంది. భారత్‌లోని ప్రధాన నగరాల్లో సేవలందిస్తున్న ఓయో, అమెరికాలో 2019లో అడుగుపెట్టింది. ప్రస్తుతం 35 రాష్ట్రాల్లో 320కిపైగా హోటళ్లను నిర్వహిస్తోంది. గతేడాది 100 హోటళ్లను చేర్చుకుంది. ఈ యేడాది మరో 250 హోటళ్లను తన పోర్ట్‌ఫోలియోలో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో మోటల్ 6, స్టూడియో 6 బ్రాండ్ల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఓయో ప్రకటించడం విశేషం. 2024 నాలుగో త్రైమాసికానికి కొనుగోలు పూర్తవుతుందని అంచనా వేస్తున్నట్లు ఓయో తెలిపింది. అంతర్జాతీయంగా ఓ స్టార్టప్ తన ఉనికి చాటుకోవడంలో ఈ కొనుగోలు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఓయో ఇంటర్నేషనల్ సిఇఒ గౌతమ్ స్వరూప్ ఈ సందర్భంగా తెలిపారు. మోటల్ 6కు అమెరికాలో మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఓయోకున్న ఈ అనుభవంతో మరింత వృద్ధి సాధిస్తామని, వేరే సంస్థగానే దీన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. మోటల్ 6 బ్రాండ్‌లో బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సంస్థ పెద్ద మొత్తంలో పెట్టుబటి పెట్టింది. అమెరికా, కెనడాలో మోటల్ 6కు సుమారు 1500కుపైగా హోటళ్లు ఉన్నాయి. మరోవైపు ఐపిఒ సన్నాహాల్లో ఉన్న వేళ ఓయో దీన్ని కొనుగోలు చేయడం విశేషం.




# బ్లింకిట్-బిగ్‌బాస్కెట్‌ల మధ్య పోరు..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన్ బ్లింకిట్-బిగ్ బాస్కెట్‌లు ఐఫోన్ 16 విక్రయాలు ప్రారంభించాయి. ఎంపిక చేసిన ప్రాంతాల్లో 10 నిమిషాల్లోనే డెలివరీ అందిస్తున్నట్లు తెలిపాయి. దీంతో ఈ ప్లాట్‌ఫామ్‌ల మధ్య పోరు మొదలైందని సామాజిక మాధ్యమాల్లో వార్తలు వైరల్‌గా మారాయి. ఈ విషయానికి ఇరు కంపెనీల సిఇఒలు సెల్ఫీతో సమాధానం చెప్పారు. ఐఫోన్ 16 డెలివరీలతో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన్ బిగ్ బాస్కెట్ వర్సెస్ బ్లింకిట్‌ల మధ్య పోరు మొదలైంది అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అంతే ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. దీనిపై బ్లింకిట్ సిఇఒ ఆల్బిందర్ ధిండా స్పందించారు. బిగ్ బాస్కెట్ సిఇఒ హరి మీనన్‌తో కలిసి దిగిన ఫోటోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఏ యుద్ధం? అంటూ క్యాప్షన్ జోడించారు. మరో ఫోటోను హరి మీనన్ రీ ట్వీట్ చేస్తూ యుద్ధం కాదు, మేమిద్దరం ఎప్పటికీ మంచి స్నేహితులం అని రాసుకొచ్చారు. అంతే ఈ పోస్ట్ నెటిజన్లను ఆకర్షించింది. ఇద్దరి సిఇఒలస్నేహాన్ని కొనియాడుతూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇరు సంస్థలు క్విక్ కామర్స్ విభాగంలో రాణిస్తున్నాయి. మరోవైపు జెప్టో కూడా 10 నిమిషాల్లో ఐఫోన్ 16ను డెలివరీ చేసే సేవల్ని ప్రారంభించినట్లు ప్రకటించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.